

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

వారాల ఆనంద్, మధురాంతకం నరేంద్రకు కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డులు 3లో

ప్రపంచ దేశాల్లో పెరుగుతున్న కరోనా 5లో

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

23-12-2022 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 323, పేజీలు : 10+4 వెల : 6.50


## రుషికొండ తవ్వకాలపై ఐదుగురు కేంద్ర అధికారులతో కమిటీ

### ఆదేశించిన హైకోర్టు

**విజయవాడ,డిసెంబరు 22,ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖలోని రుషికొండపై అనుమతులకు మించి తవ్వకాలు జరుగుతున్నాయనే అభియోగం దాఖలైన పిటిషన్‌లపై గురువారం వరుసగా రెండవ రోజు హైకోర్టు విచారణ జరిపింది. ఈ వ్యవహారంపై నిన్నటి విచారణ సందర్భంలో తామే కమిటీ వెస్తామనివెల్లడించిన హైకోర్టు నేడు ఆదిశలో కార్యాచరణ చేపట్టింది. కొండపై తవ్వకాలు, నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వ అధికారులతో కమిటీ వేయాలని కేంద్ర పర్యావరణ, అటవీశాఖను హైకోర్టు ఆదేశించింది. జనవరి 31 లోపు తవ్వకాలు, నిర్మాణాలపై పూర్తి స్థాయిలో పరిశీలించి నివేదికను తమకు సమర్పించాలని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. అయిదుగురు కమిటీ సభ్యులు కేంద్ర ప్రభుత్వ సంస్థలకు చెందిన వారినే నియమించా

≫2

## వైఎస్సార్సీది అవినీతి పాలన: చంద్రబాబు

**విజయనగరం (రాజాం) (ప్రభాత వార్త) :** వైఎస్సార్సీ పాలన అవినీతి పాలన అని, రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోందని టిడిపి అధినేత చంద్రబాబు ధ్వజమెత్తారు. ఉత్తారాంధ్రపై జగన్‌ది సవతి తల్లి ప్రేమని ఆరోపించారు. విజయనగరం జిల్లా రాజాంలో నిర్వహించిన 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రాన్ని జగన్ సర్వనాశనం చేశారని, రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన అవసరంఉందన్నారు. అధికారం శాశ్వతం కాదని గుర్తుంచుకోవాలని, ముందస్తు ఎన్నికలు వచ్చినా, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైఎస్సార్సీ ఇంటికేనని చంద్రబాబు స్పష్టం చేశారు. ఇంటికొకరు తెలుగుదేశం పార్టీ జెండా పట్టుకోవాలని చంద్రబాబు పిలుపుని

≫2

# పనిలో అలసత్వం వద్దు..



## 'స్పందన' కార్యక్రమంలో వచ్చే అర్జీలు కీలకం

### సచివాలయ ఉద్యోగులు బాధ్యతగా వ్యవహరించాలి: సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామ సచివాలయ ఉద్యోగులు అలసత్వానికి ఆస్కారం లేకుండా పనిచేయాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పాలనను ప్రజలకు దగ్గరకు చేర్చే వ్యవస్థ పనితీరు పూర్తి పారదర్శకతతో ఉండాలన్నారు. మొత్తం 10విభాగాలకు సంబంధించిన అధికారులు ఈ వ్యవస్థలో ఉన్నందున ఆయా రంగాల సమస్యలపై పూర్తి దృష్టిని పెట్టాలన్నారు. స్పందన కార్యక్రమంలో ప్రతి రోజు వచ్చే అర్జీలన్నింటిని కీలకమైనవిగా భావించాలన్నారు. సంబంధిత అంశాన్ని పరిష్కరించే దిశలో చర్యలుండాలన్నారు. ఒకే సమస్యపై పదే, పదే అర్జీలు వస్తున్న సందర్భంలో అందుకు కారణాలను అన్వేషించాలన్నారు. సమస్య తీవ్రతను తగ్గించాలన్నారు. మళ్లీ, మళ్లీ ఆ విషయంలో ఫిర్యాదులు రాకూడదన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలు మరింత మెరుగ్గా, సమర్ధవంతంగా పనిచేసేలా చూడండి.

సచివాలయాల సిబ్బంది పనితీరుపై కచ్చితమైన మానిటరింగ్ ఉండాలని సిఎం జగన్ అధికారులకు మార్గదర్శకాలు జారీ చేసారు. ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చిన ప్రతి సంక్షేమ పథకాన్ని సచివాలయ వ్యవస్థద్వారానే అమలు చేస్తున్నామన్నారు. ఆయా పథకాలను గురించి ప్రజలకు వివరించడం, లబ్దిదారులనుంచి దరఖాస్తులను ఆహ్వానించడం దగ్గరనుంచి అనేక కీలక బాధ్యతలు సచివాలయాల సిబ్బందిపై ఉంచామన్నారు. ఈ గురుతరబాధ్యతను వారు సక్రమంగా నిర్వహించాల్సి వుందన్నారు. ఈ బాధ్యతను ఏ మాత్రం విస్మరించినా వ్యవస్థ అమలులో ఇబ్బంది ఉంటుందన్నారు. అయితే గ్రామ సచివాలయ

≫2

## విజయవాడలో నేడు, రేపు ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు

### దేశ విదేశాలనుంచి 1500 మంది ప్రతినిధులు రాక

### సభల వివరాలు వెల్లడించిన మండలి

2లో



ప్రపంచ తెలుగు మహాసభల వివరాలు తెలుపుతున్న అధికార భాషా సంఘం పూర్వ అధ్యక్షుడు డాక్టర్ మండలి బుద్ధప్రసాద్



## బిఎఫ్-7 పంజా

## అన్ని రాష్ట్రాలను అప్రమత్తం చేసిన ప్రధాని

### మాస్క్, ఇతర కొవిడ్ నిబంధనలు పూర్తిగా పాటించాలని సూచన

### దేశంలో పది కొవిడ్ వేరియంట్లు

**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** ప్రపంచంలోని కొన్నిదేశాల్లో పెరుగుతున్న వైరస్ ప్రభావం భారత్‌పైనా చూపిస్తుండటం, కొత్తకొత్త ఉపవేరియంట్లను గుర్తించడంతో వైద్యఆరోగ్యశాఖ కార్యాచరణపై ప్రధాని నరేంద్రమోడీ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఒమిక్రాన్ ఉప వేరియంట్ బిఎఫ్7ను భారత్‌లో నాలుగు కేసులు గుర్తించడం, చైనాలో భారీ ఎత్తున కొవిడ్‌కేసులు పెరగడంతో భారత్‌లో మరింత అప్రమత్తం కావాలని ప్రధాని ఆదేశాలు జారీచేసారు. కొత్త ఉపవేరియంట్ వెలుగులోకి వచ్చిన రాష్ట్రాలతోపాటు పొరుగు రాష్ట్రాల్లోకూడా కట్టడి కార్యాచరణ అమలుచేయాలని సూచించారు. గురువారం ప్రధాని వైద్యఆరోగ్యశాఖ అదికారులతో వర్చువల్ సమీక్షనిర్వహించారు. ప్రతి ఒక్కరూ మాస్క్‌లు ధరించాలని, భౌతిక దూరం పాటించాలని, జనసమూహాలు తగ్గించాలని, క్రిస్మస్, కొత్త సంవత్సరం వేడుకల సందర్భంగా ఊరేగింపులు, ప్రదర్శనలకు అనుమతించకూడదని కొవిడ్‌ప్రమాణాలు పాటించేటట్లు రాష్ట్రాలకు ఆదేశాలు జారీచేయాలని ప్రధానికోరినట్లు సమాచారం. ప్రభుత్వం ఇప్పటికే విదేశాలనుంచి వస్తున్నవారికి పరీక్షలునిర్వహిస్తున్నట్లు వైద్యఆరోగ్యశాఖమంత్రి మన్సుక్ మాండవీయ చెప్పారు. సమావేశంలో హోం మంత్రి అమిత్‌షా, ఆరోగ్యమంత్రి మాండవీయతోపాటు రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌లు కూడా పాల్గొన్నారు. వచ్చే వారంరోజులపాటు క్వారంటైన్ విధానం, పరీక్షల ముమ్మరం చేయడం అనేవి కొనసాగించాలనిసూచించారు. గుజరాత్,

≫2





*Terms and conditions apply. Black Glass Shade on the vehicle is due to the lighting effect. Creative Visualization. Images used are for illustration purposes only. Car colors may vary due to printing on paper.

**Vijayawada:** Varun Motors: 9885701729 | Mithra Auto Agency: 8886063544 **Enikepadu:** Varun Motors: 9885104222 **Kanuru:** Santosh Auto: 7799787944, 7799787956 | 7799787967 **Eluru:** Novelty Reddy & Reddy Motors: 9533290285 **Bhimavaram:** Novelty Reddy & Reddy Motors: 9948828555 **Guntur:** Jayalakshmi Automotives: 9500164999 **Nellore:** Bhargavi Automobiles: 9248788999 | Vishnu Cars: 7995088876 **Ongole:** Jayalakshmi Automotives: 9949033433 **Andhra Prabha Colony:** Mithra Auto Agency: 7337540033.



గురువారం హర్యానాలో జోడో యాత్రలో పాల్గొన్న రాహుల్ గాంధీ తదితరులు

# ఐఎఎస్, ఐపిఎస్ అధికారులకు పదోన్నతులు

**విజయవాడ,డిసెంబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో పలువురు ఐఎఎస్,ఐపిఎస్ అధికారులకు పదోన్నతులు కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పలువురు ఐఏఎస్ అధికారులు ముఖ్యకార్యదర్శి,కార్యదర్శి తదితర హోదాల్లోకి పదోన్నతిని కల్పించింది.ఈ క్రమంలో ఐఏఎస్ అధికారులు నాగులపల్లి శ్రీకాంత్, ఎంకే మీనా, బి.శ్రీధర్‌లకు ముఖ్యకార్యదర్శులుగా పదోన్నతులను కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.రేవు ముత్యాల రాజు, బసంత్‌కుమార్‌లకు కార్యదర్శులుగా, సమిత్ కుమార్, వెట్రిసెల్వి, నిషాంత్‌కుమార్,మాధవీలత, క్రిస్ట్ కిశోర్‌కుమార్, గౌతమి, ప్రశాంతి, విజయ, సునీత, అరుణ్‌బాబు శ్రీనివాసులుకుసంయుక్త కార్యదర్శులుగా, నారాయణ్ భరత్ గుప్తా, జె.నివాస్, గంధం చంద్రుడు, నాగరాణిలకు అదనపు కార్యదర్శులుగా సూర్యసాయి ప్రవీణ్ చంద్, భావన, అబిషేక్,అపరాజిత సింగ్, విష్ణుచరణ్, నిధి మీనన్, సింహచలం,వికాష్ మర్మత్‌లకు సంయుక్త కలెక్టర్లుగా హోదా కల్పించింది. విజయరావు, రాహుల్ దేవ్ శర్మ,విశాల్ గున్నీలకు సీనియర్ ఏస్పీల హోదా కల్పించింది. ఏళ్లుగా పదోన్నతులకోసం ఎదురు చూస్తున్న ఐఎఎస్, ఐపిఎస్‌ల కోరిక నేరవేరింది.

# కమిటీ

>> లని స్పష్టం చేసింది. రాష్ట్రానికి చెందిన అధికారులను కమిటీ నుంచి తొలిగించాలని సూచించింది.తదుపరి విచారణను వాయిదా వేసింది. రుషికొండపై తవ్వకాలు,నిర్మాణ భవనాలపై ఫీల్డ్ లెవల్‌లో పరిశీలనకు కేంద్ర పర్యావరణ, అటవీశాఖ, సర్వే ఆఫ్ ఇండియా అధికారులతో కమిటీ వేయాలని హైకోర్టు గతంలో ఆదేశాలు జారీ చేసింది.ఆ కమిటీ క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. కమిటీలో ముగ్గురు రాష్ట్ర ప్రభుత్వ అధికారులను సభ్యులుగా చేర్చడంపై పిటిషనర్లు అభ్యంతరం వ్యక్తం చేసారు.దీంతో రాష్ట్ర ప్రభుత్వ అధికారులను కమిటీలో సభ్యులుగా ఎలా నియమిస్తారని కేంద్రాన్ని హైకోర్టు ప్రశ్నించింది,విచారణ కమిటీ పరిధిలో నుంచి వారిని తొలిగించాలని,అయిదు సభ్యులతో కమిటీని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో ఏర్పాటు చేయాలని స్పష్టం చేసింది.

# అవినీతి పాలన

>> చ్చారు. కేసులకు భయపడేదేలేదన్నారు. అచ్చెన్నాయుడిపై కేసులు పెట్టారు... ఏం చేశారని ప్రశ్నించారు. నేనుముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మేం తలుచుకుని ఉంటే నువ్వు బయటికి వచ్చేవాడివా అని వ్యాఖ్యానించారు. ఉత్తరాంధ్ర మీద జగన్‌ది సవతి తల్లి ప్రేమ అనివిమర్శించారు. మూడున్న రేళ్లలో ఒక్క అభివృద్ధి పని చేశాడా? ఉత్తరాంధ్ర ప్రజలపై ఏమైనా అభిమానం చూపించాడా? అని ప్రశ్నించారు. ఒక ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తిచేశాడా? ఒక ఇండస్ట్రీ తెచ్చాడా? ఒక కాలేజీ తెచ్చాడా? అని నిలదీశారు. విధ్వంస పాలన తప్ప సిఎం జగన్ రెడ్డికి ఏమీ తెలియదని ధ్వజమెత్తారు.

## విజయవాడలో నేడు, రేపు
# ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు

**విజయవాడ,డిసెంబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో 5వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు ఈ నెల 21నుంచి ప్రారంభమవుతున్నాయి.ఈ సభకు వచ్చే రాష్ట్రేయ,పొరుగురాష్ట్రాల.విదేశి ప్రతినిధుల కోసం విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నారు. సభలు సిద్ధార్థ ఆర్ట్స్ కళాశాల ఆడిటోరియం (రాజరాజ నరేంద్ర సభా ప్రాంగణం)లో ప్రారంభమవుతాయని ప్రపంచ తెలుగు రచయితల సంఘం గౌరవ అధ్యక్షుడు, అధికార భాషా సంఘం పూర్వపు అధ్యక్షుడు డాక్టర్‌మండలి బుద్ధ ప్రసాద్ తెలిపారు.సభల వివరాలను ఆయన కృష్ణాజిల్లా రచయితల సంఘం అధ్యక్ష,కార్యదర్శులు గుత్తికొండ సుబ్బారావు,డాక్టర్ జీవీ పూర్ణచంద్‌లతో, తెలుగు నుడి సామాల రమేష్ బాబు.విజయవాడ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు నిమ్మరాజు చలపతి రావులతోకలిసి మీడియాకు తెలిపారు.మాతృభాష,సంస్కృతులకు ప్రమాదం పొంచి ఉందన్నారు.ఇటువంటి పరిస్థితుల్లో తెలుగుభాషను కాపాడు కోవాల్సిన అవసరం ఉందన్నారు.భాషను రక్షించుకోవడం ఎలా అనే అంశంపై ప్రతి ఒక్కరు దృష్టి పెట్టాలని తెలిపారు.ఇతర భాషలను నేర్చుకోవడం తప్పుకాదని,అయితే తెలుగు అక్షరాలను నేర్చుకోవడం తప్పనే వాదన సరికాదన్నారు.స్వభాషను రక్షించుకుందాం,స్వాభిమానం పెంచుకుందాం అనే నినాదంతో 5వ ప్రపంచ తెలుగు మహాసభలను నిర్వహిస్తున్నామని తెలిపారు.మహా సభలను మూడు వేదికలపై నిర్వహిస్తారు.ఈవేదికల్లో పీవీ నరసింహారావు వేదికపై కవిసమ్మేళనాలను రెండు రోజుల పాటు నిర్దేశిత సమయంలో నిర్వహిస్తారు.సభల నిర్వహణా ప్రాంగణానికి రాజరాజ నరేంద్రుని పేరును పెట్టారు, ప్రపంచ తెలుగు మహాసభ ప్రారంభసభకు మాజీ రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా హాజరవుతారు. కృష్ణా జిల్లా తెలుగు రచయితల సంఘం, తానా, సిలికానంధ్ర సిద్ధార్థ అకాడమీల సంయుక్త సహకారంతో ప్రపంచ తెలుగు రచయితల సంఘం ఆధ్వర్యంలో ఈ సభలను ఈ నెల 23న ప్రారంభమవుతాయి.24వ తేదీ ముగుస్తాయి. ఈ సందర్భంగా ఆదివారం నన్నయ్య వేదికపై జరిగే సభకు పూర్వపు అధికార భాషా సంఘం అధ్యక్షుడు డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ అధ్యక్షత వహిస్తారు.తెలంగాణా ప్రభుత్వ గౌరవ సలహాదారు డాక్టర్ కెవి రమణాచారి సభలో ప్రసంగిస్తారు.స్వాగత ప్రసంగం గుత్తికొండ సుబ్బారావు,లక్ష్య ప్రస్తావన డాక్టర్ జీవీ పూర్ణచంద్ చేస్తారు.అనువరణా అంతర్జాలంలో తెలుగు శీర్షికా సదస్సు జరుగుతుంది.వాగ్గేయకారుల వైభవంపై మోదుమూడి సుధాకర్ ప్రసంగం చేస్తారు.ముఖ్య అతిథిగా బుర్రా సాయి మాధవ్ పాల్గొంటారు.వెంటనే కుదురాట- కొత్త వెలుగు అద్భుతావధానం జరుగుతుంది, మండలి బుద్ధ ప్రసాద్ అధ్యక్షతన తెలుగువెలుగుల సభలో జస్టిస్ నూతలపాటి వెంకటరమణ ముఖ్య అతిథిగా పాల్గొంటారు, గరికపాటి నరసింహారావు కీలక ప్రసంగం చేస్తారు.అరుగుంటలకు మహాసభలకు సహకరించిన వారిని అవార్డులతో సత్కరిస్తారు, తదుపరి గజల్స్,గానం,భరత నాట్య ప్రదర్శనలు జరుగుతాయి.24వ తేదిన ఉదయం 9గంటలకు మారుతున్న సామాజిక పరిస్థితుల్లో రచయితల పాత్ర సదస్సు జరుగుతుంది.అనంతరం విదేశీ ప్రతినిధుల సదస్సు జరుగుతుంది. అనువాదాలు మహిళా ప్రతినిధుల సదస్సు, వెనువెంటనే రాష్ట్రేతర ప్రతినిధుల సదస్సు,భాషోద్యమ ప్రతినిధుల సదస్సు జరుగుతుంది. 6.30గంటలకు జరిగే సమాపన సభలో జస్టిస్ ఆకుల వెంకటసాయి,నటుడు సాయికుమార్, కవి జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు,చంద్రబోస్, అందెశ్రీ,తరువాత తారకరామారావు వేదికపై సాంస్కృతిక రంగ ప్రతినిధుల సదస్సులో సినీ దర్శకులు సి.ఉమామహేశ్వరరావు, చరిత్రరంగ ప్రతినిధుల సదస్సు ఈమని నాగిరెడ్డి అధ్యక్షతన జరుగుతుంది.వైజ్ఞానిక రంగ ప్రతినిధుల సదస్సులో కొండా మోహన్ పాల్గొంటారు.అనంతరం విమర్శనారంగ ప్రతినిధుల సదస్సు జరుగుతుంది. శనివారం సాయంత్రం పత్రికా ప్రతినిధుల సదస్సు జరుగుతుంది. ఉపాధ్యాయులు- భాషాపరిరక్షణ సదస్సు,తెలుగుబోధన సదస్సు జరుగుతాయి.రెండు రోజుల పాటు నిర్దేశిత సమయాల్లో కవి సమ్మేళనాలు జరుగుతాయి. ఈ సభలకు వచ్చే వారికి ప్రాంగణంలో ఉచిత భోజన వసతి ఉంటుంది. కర్తవ్య,కార్యచరణలు లక్ష్యంగా జరుగుతున్న ఈ సభలకు ప్రపంచంలో ఎల్లెడలా విస్తరించి ప్రతిభా పాటవాలతో రాణిస్తున్న సాహితీ మూర్తులెందరో భాషాభిమానంతో పాల్గొంటున్నారని తెలిపారు, ఈ కార్యచరణ రూపకల్పనకు ప్రతినిధుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటామని మండలి వివరించారు.తెలుగు భాష కోసమే మన రాష్ట్రం ఏర్పడిందన్నారు.ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లోని కార్పోరేట్ సంస్థలు ఆంగ్లమే ప్రధానమనే దిశలో వ్యవహరిస్తూ అటుగా విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షిస్తున్నాయన్నారు.ఈ ప్రభావం పాలక వర్గాల మీద పడిందన్నారు. ఇంగ్లీషును ఇవి ప్రోత్సహిస్తున్నాయన్నారు.



రాజమహేంద్రవరంలో జరిగిన తెన్నేటి విశ్వనాథం విగ్రహావిష్కరణలో పాల్గొన్న మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

## రాజకీయాల్లో విలువలు
# అత్యంత ప్రధానమైనవి
## మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**రాజమహేంద్రవరం, డిసెంబరు 22, (ప్రభాతవార్త బ్యూరో):** రాజకీయాల్లో విలువలు అత్యంత ప్రధానమైనవని భారత మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. ఆంధ్ర కేసరి సెంట్రల్ జూనియర్ కళాశాల ఆవరణలో గురువారం జరిగిన కళాశాల అర్ధ శతాబ్ది ఉత్సవ వేడుకల్లో వెంకయ్యనాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొని ఆంధ్ర రాష్ట్ర తొలి రెవెన్యూ మంత్రి తెన్నేటి విశ్వనాథం విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వెంకయ్యనాయుడు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశంపంతులు ప్రియ శిష్యులుగా పేరుగాంచి,నైతిక విలువలు, సిద్ధాంతాలకు కట్టుబడిన మహనీయుడు తెన్నేటి విశ్వనాథమే న్నారు. ఆయనమార్గం అందరికీ ఆదర్శం కావాలన్నారు. న్యాయశాస్త్రం, ఆంగ్ల భాషలోనూ పట్టు బిగించి హైకోర్టు న్యాయవాద వృత్తి చేపట్టిన తెన్నేటి విశ్వనాథం మహాత్మాగాంధీ పిలుపుతో 1922లో న్యాయవాద వృత్తిని వదిలి స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారన్నారు. మాతృభాష అత్యంత ప్రధానమైనదని, ప్రముఖులెందరో ప్రాథమిక స్థాయిలో మాతృభాష లోనే విద్యాభ్యాసం చేసారని,ఆంగ్లం కూడా నేర్చుకోవాలన్నారు.ప్రభుత్వ ఉత్తర్వుల గెజిట్లు,కోర్టు తీర్పులు కూడా తెలుగులో ఉంటే మంచిదన్నారు.చాలాకాలం తర్వాత రాజమహేంద్రవరం రావడం ఆనందంగా ఉందని,ప్రకాశం పంతులు, తెన్నేటి విశ్వనాథం వంటి ఎంతోమంది ప్రముఖులు రాజమహేంద్ర వరం గడ్డపై నడయాడారని గుర్తు చేసారు. అనంతరం కళాశాల నిర్వాహకులు మెమెంటోను అందించి వెంకయ్యనాయుడుని ఘనంగా సత్కరించారు. జట్టి ప్రసాదరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి భవాని,గోరంట్ల బుచ్చయ్యచౌదరి, నిర్వాహకులు జిమ్మి రామారావు, ప్రముఖ పారిశ్రామికవేత్త కంటిపూడి సర్వారాయుడు, పారిశ్రామికవేత్త బొప్ప వీరాస్వామినాధం, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, రాజమహేంద్రవరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ జవ్వార్, వ్యాఖ్యాత భారత నాగిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

23-12-2022 శుక్రవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, మార్గశిర మాసం, కృష్ణ పక్షం, కార్తె మూల
అమావాస్య సా.04-10; మూల రా.02-48
వర్జ్యం రా.01-17 ల 02-48
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## పనిలో అలసత్వం వద్దు..

>> సిబ్బంది ఈ బాధ్యతను కచ్చితంగా నిర్వహిస్తున్నారన్నారు.అక్కడక్కడ సిబ్బందిలో అలసత్వం చోటుచేసుకుంటున్నట్లు సమాచారాన్ని,కొందరు సిబ్బందిపై వస్తున్న ఫిర్యాదులను తీవ్రంగా పరిగణించాలని అధికారులను సిఎం జగన్ ఆదేశించారు. పలు ప్రాంతాల్లో గ్రామ వార్డు సచివాలయ వాలంటీరుల పనితీరుపై వస్తున్న ఆరోపణల విషయంలోను అధికారులు స్పందించాలన్నారు. ప్రతి సంక్షేమ పథకానికి సంబంధించి క్షేత్రస్థాయిలో సామాజిక ఆడిట్ విషయంలోను శ్రద్ధ ఉండాలన్నారు.పథకాల ప్రయోజనం పారదర్శకంగా అందరికి అందాలన్నారు.లబ్దిదారుల్లో అర్హులకు ఏ కారణం చేతనైనా ఆ పథకాల ప్రయోజనం వర్తించకుంటే తిరిగి వారికి ఆ ప్రయోజనం కల్పించాలన్నారు.ప్రతి గ్రామ, వార్డు సచివాలయాల వద్ద 1902 నంబరును కచ్చితంగా డిస్‌ప్లే చేయాలన్నారు.అలా చేయడం వలన ప్రజలు నేరుగా ఆయా పథకాల లబ్ది,ఇతర అంశాల్లో తమకు ఏలా ప్రయోజనం కలుగుతున్నది తెలుసుకునే వీలుకలుగుతుందన్నారు,ఆయా అంశాల్లో ప్రజల ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరించడానికి వీలు కలుగుతుందన్నారు.అందుకే ఈ టోల్‌ఫ్రీ నెంబరుపై వచ్చే ప్రతికాల్‌కు స్పందించాలన్నారు. ప్రజలు దృష్టికి తీసుకుని వచ్చి అంశాలపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు.ప్రతి అంశంలోను జవాబుదారితనం అత్యంత కీలకమన్నారు. విలేజ్, వార్డు సెక్రటేరియట్‌లలో ప్రజల సమస్యలు, గ్రీవెన్స్ కోసం కూడా ఈ ఏర్పాటు. ఇది సచివాలయాల సిబ్బంది పనితీరుపై ఫీడ్‌బ్యాక్‌కు ఉపయోగపడుతుందన్నారు. గ్రామ సచివాలయంలోనే సబ్ రిజిస్ట్రార్ విధులు కూడా నిర్వహించాల్సి ఉన్నందున అందుకు తగిన విధంగా సన్నాహాలు చేయాలన్నారు. దీనివల్ల ఆ గ్రామపరిధిలో ప్రజలకు మెరుగైన సేవలందుతాయన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న ఇంజనీరింగ్ అసిస్టెంటులకు శిక్షణ ఇవ్వాలన్నారు.శిక్షణ పూర్తయిన తర్వాత శాఖాపరమైన పరీక్ష నిర్వహించాలన్నారు. ఇందులో క్వాలిఫై అయితేనే వారికి ప్రొబేషనరీ పిరియడ్ పూర్తవుతుంది. ఇందుకోసం ప్రతి 3 నెలలకొకమారు పరీక్ష నిర్వహించేలా చూడాలి విలేజ్ లెవెల్ అగ్రికల్చర్ కమిటీలు కూడా బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఇప్పటికే మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో అగ్రికల్చర్ కమిటీలు ఉన్నందున వాటితో సమన్వయం చేసుకునే వెసులుబాటు వుంటుంది. సిఎం వైఎస్ జగన్ స్పష్టీకరించారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది పనితీరు వారి బాధ్యతలపై అధికారులు సిఎంకు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 15,004 గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రస్తుతం 3.95 లక్షల మంది సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థ దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోందన్న అధికారులు, కేంద్ర ప్రభుత్వంతో పాటు పలు రాష్ట్రాలు కూడా గ్రామ వార్డు సచివాలయాల వ్యవస్థపై ఆరా తీశారని సిఎం జగన్ తెలిపారు. కీలకంగా జగనన్న కాలనీల్లో అన్ని మౌలిక వసతులుండాలన్నారు.కాలనీల్లో అంతర్గత వ్యవస్థ, డిజిటల్ లైబ్రరీలతో పాటుగా అందరికి అందుబాటులో మంచినీటి సదుపాయం,విలేజ్‌క్లినిక్‌లు ఉండాలన్నారు.కీలకంగా బస్‌బేలు ఉండాలన్నారు. దీనితో పాటుగా ప్రతి కాలనీలో మురుగునీటి వ్యవస్థ, వీధిలైట్లు ఉండాలన్నారు.ఇందుకు సంబంధించిన కార్యచరణ రూపకల్పనలో గ్రామ సచివాలయాలు, వార్డుసచివాలయాల సిబ్బంది వ్యవహరించాల న్నారు. సంక్షేమ పథకాలు అమలులో ఈ వ్యవస్థ కీలకంగా వ్యహరించాల్సిన బాధ్యతను విస్మరిస్తే లక్ష్యాల సాధనకు ఇబ్బందికరంగా పరిణమిస్తోందన్నారు,అటువంటి పరిస్థితుల్లో బాధ్యులపై ఉన్నతాధికారులు తీవ్రంగా స్పందించాలన్నారు.ప్రతి సంక్షేమపథకం గురించి ప్రతి ఒక్కరికి తెలియాల్సి వుందన్నారు. మనం ప్రతి సంక్షేమ కార్యక్రమాన్ని అందరికి అందాలనే లక్ష్యంతో నిర్వహిస్తోన్నందున ఆ దిశలో సచివాలయ సిబ్బంది పనిచేయాలన్నారు..సంక్షేమ పథకాల అమలు విషయంలో ప్రభుత్వం రాజీపడదన్నారు.అర్హత ఉంటే చాలు వారికి సంక్షేమ పథకం వర్తిస్తోందన్నారు.ఈ కార్యక్రమాలను నిరంతర ప్రక్రియగా ముందుకు తీసుకుని వెళ్ళాల్సిన అవసరం ఉందన్నారు.నివేశన స్థలాల కేటాయింపు,ఇళ్ళ నిర్మాణానికి అర్జీల స్వీకరణ స్పందన కార్యక్రమాల్లో జరగాలన్నారు. అర్జీలు అందించిన వారిలో అర్హుల జాబితాను సచివాలయాల్లో డిస్‌ప్లే చేయాలన్నారు.ఇది కీలక బాధ్యత కావాల్సి వుందన్నారు.అర్హుల ఎంపికకు సంబంధించి సామాజిక తనిఖీ కీలక ం కావాలన్నారు. లబ్దిదారులకు వారి,వారి ప్లాటుల్లోనే నివేశనస్థలాల పట్టాలు ఇవ్వాలన్నారు.అదే రోజు ప్రారంభమయ్యే ఇళ్ళనిర్మాణ కార్యక్రమం విషయంలో సిబ్బంది పూరి_గా బాధ్యతగా వ్యవహరించాలన్నారు.లబ్దిదారుల జాబితాలను గ్రామ,వార్డు సచివాలయాలతో పాటు,కీలక ప్రభుత్వ కార్యాలయాల వద్ద అర్హుల జాబితాలుండాలన్నారు.వాటి ఎవ్వరికైనా ప్రయోజనం కల్పించలేదని గుర్తిస్తే,వారికి వెంటనే లబ్ది లభించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పరిపాలనా వ్యవస్థను ప్రజల ముంగిటకు తీసుకుని వెళ్లాలన్న లక్ష్యంతోనే గ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థను ప్రభుత్వం అమలు చేస్తోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ఈ లక్ష్యానికి అనుగుణంగా కార్యనిర్వాహణ ఉండాలన్నారు,వ్యవస్థ లక్ష్యాలను ఇబ్బంది కలిగించే రీతిలో వ్యవహరించే సిబ్బంది పట్ల ఉపేక్ష ఉండదన్నారు.


## అప్రమత్తం చేసిన ప్రధాని

>>ఒడిశాల్లో నాలుగుకేసులు వెలుగులోకి వచ్చినసంగతి తెలిసిందే. గుజరాత్‌లోని ఇద్దరు రోగులను హోం ఐసొలేషన్‌తోనే చికిత్సలునిర్వహించారు. వారుపూర్తిగా కోలుకున్నట్లు ప్రధానికి వివరించారు. మొత్తం పది కొవిడ్ వేరియంట్లు ప్రస్తుతం దేశంలో ఉన్నాయి. తాజాగా బిఎఫ్7 వాటిలోచేరింది.జన్యువిశ్లేషణలతోపాటు విమానాశ్రయాల్లో పరీక్షలు కూడాప్రారంభించాలని ఆదేశాలు వెళ్లాయి. తాజాగా భారత్‌లో 185 కేసులు నమోదయ్యాయి. ఒక్కరోజులోనే 190 మంది కోలుకున్నట్లు ఆరోగ్యశాఖ వెల్లడించింది. గడచిన 24 గంటల్లో ఒక్కరుమాత్రమే మరణించినట్లు స్పష్టంచేసింది. చైనాలోకేసులు పెరుగుతున్నందున ఆదేశం నుంచి వచ్చే విమానసర్వీసులు నిలిపివేయాలని కూడా డిమాండ్ వచ్చింది. అయితే ఆప్రతిపాదన ఏదీ ప్రభుత్వపరిశీలనలో లేదని తర్వాత అదికారులు తెలిపారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాల్లో కొవిడ్‌పరిస్థితిపై ఆరోగ్యశాఖ ఉన్నతాదికారులు ప్రధానమంత్రికి నివేదిక ఇచ్చారు.

## వార్తాఫలం

**మేషం:** పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. క్రయ-విక్రయాలు లాభదాయకం.
**వృషభం:** ఎదురు చూస్తున్న శుభ సమాచారం అందుకుంటారు. గృహ యోగం.
**మిథునం:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. చిరు వ్యాపారులకు సామాన్యం.
**కర్కాటకం:** విదేశీ వస్తువులపై మక్కువ ఏర్పడుతుంది. ఆకస్మిక ధన లాభం.
**సింహం:** కుటుంబంలో కలతలకు ఆస్కారం. బ్యాంకులు రుణాలు తీరుస్తారు.
**కన్య:** వివాదాలకు దూరంగా వుంటే మంచిది. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు.
**తుల:** ప్రముఖులతో పరిచయం ఏర్పడుతుంది. ప్రయాణాల్లో జాగ్రత్త.
**వృశ్చికం:** కుటుంబ ఖర్చులు పెరుగుతాయి. కళాకారులకు సన్మాన యోగం.
**ధనుస్సు:** ముఖ్యమైన నిర్ణయాలు అమలు. ఆకస్మిక ప్రయాణ సూచన.
**మకరం:** చిరు వ్యాపారులకు లాభం. ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించండి.
**కుంభం:** విద్యార్థులకు శుభ యోగం. అకారణంగా ఆందోళన చెందుతారు.
**మీనం:** బ్యాంకు రుణాలు మంజూరు. కుటుంబ గౌరవం పెంపొందుతుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 65.98 కోట్లు
మరణాలు-66.78 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 185
మరణాలు - 1

**తెలంగాణలో**
తాజా కేసులు- 8
మృతులు -0

### SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:22/12/22

DAY - SINGAM SERIES Dr No:166
1st Prize Rs.100000/- 552564
2nd Prize Rs.7000/- 78328
3rd Prize Rs.3500/-
17400 19548 22391 28367 33131
41966 42925 69559 83997 86902
4th Prize Rs.200/-
0053 0336 2465 2803 3689 3963 4011
4426 9646 9771
5th Prize Rs.100/-
0353 0662 2665 3579 4763 5451 6940
8831 8931 9971
6th Prize Rs.50/-
0087 2033 3383 4121 5410 6870 8854
0311 2046 3387 4149 5450 6888 9132
0394 2162 3499 4152 5460 7189 9395
0468 2252 3503 4312 5544 7244 9399
0572 2311 3530 4464 5648 7517 9422
0913 2422 3566 4505 5707 7591 9436
1123 2428 3637 4607 5717 7729 9527
1206 2437 3656 4615 5951 7831 9635
1208 2535 3672 4959 5970 7918 9717
1223 2820 3714 5028 6048 8092 9735
1336 2839 3753 5064 6068 8514
1546 2913 3758 5081 6214 8654
1677 2963 3883 5150 6388 8694
1716 3113 3891 5255 6640 8725
1920 3355 4103 5348 6813 8777

DAY - KUIL SERIES Dr No:166
1st Prize Rs.100000/- 687492
2nd Prize Rs.7000/- 65882
3rd Prize Rs.3500/-
02574 11642 13599 23564 35642
59190 81103 90812 97312 98731
4th Prize Rs.200/-
0448 0695 1838 2752 3105 4674 7125
7991 8018 8606
5th Prize Rs.100/-
0052 3467 3590 5746 7109 7217 7267
8045 8250 8496
6th Prize Rs.50/-
0036 1655 3560 5070 6423 8055 9425
0053 1771 3616 5159 6564 8168 9432
0253 1936 3662 5326 6658 8322 9591
0355 2154 3845 5460 6804 8498 9610
0456 2232 3884 5496 6884 8577 9679
0464 2271 4251 5532 6892 8747 9694
0493 2278 4567 5626 7082 8819 9775
0528 2532 4598 5698 7159 8846 9854
0678 2594 4686 5791 7455 8911 9892
0830 2614 4691 5799 7571 9000 9893
1337 2755 4750 5957 7811 9046
1466 3003 4864 6050 7824 9076
1541 3024 4873 6330 7846 9113
1611 3165 4914 6336 8013 9218
1630 3343 4963 6379 8053 9356

### ROSA DEER PLATINUM THURSDAY
DrawDate on:22/12/22

DAY - ROSA SERIES Dr No:166
1st Prize Rs.100000/- 216536
2nd Prize Rs.7000/- 63075
3rd Prize Rs.3500/-
35353 37982 46695 57086 61655
62671 72359 77092 79793 94628
4th Prize Rs.200/-
0258 1709 2798 5653 5813 6076 6419
7305 8003 8215
5th Prize Rs.100/-
0036 1405 2704 2752 3808 4453 7225
8028 9660 9696
6th Prize Rs.50/-
0043 1882 3307 5071 6457 7519 8558
0129 2024 3324 5090 6496 7714 8927
0173 2287 3429 5200 6599 7753 8954
0204 2302 3594 5235 6625 7804 9046
0477 2357 3677 5274 6645 7915 9313
0484 2537 3907 5290 6688 7948 9430
0526 2698 4003 5455 6763 8014 9445
0548 2769 4014 5469 6844 8086 9540
0631 2801 4239 5745 6867 8239 9581
0680 2874 4330 5868 6994 8323 9638
0978 2902 4360 5955 7005 8336
1084 2948 4425 6108 7010 8364
1348 3155 4485 6186 7025 8392
1424 3175 5017 6216 7126 8497
1649 3229 5031 6241 7349 8527

DAY - DEER SERIES Dr No:166
1st Prize Rs.100000/- 856145
2nd Prize Rs.7000/- 64560
3rd Prize Rs.3500/-
30746 50005 54764 60181 61362
80257 82999 92473 96543 99815
4th Prize Rs.200/-
1575 5148 5187 5837 6116 6961 7852
8034 8835 8848
5th Prize Rs.100/-
1029 1476 3733 4305 4534 4686 5719
6043 6620 6959
6th Prize Rs.50/-
0133 1437 3120 3950 5095 6911 7761
0170 1599 3163 4056 5136 7017 7839
0350 1838 3172 4153 5154 7053 7865
0385 1942 3240 4154 5206 7110 7932
0452 1975 3420 4277 5489 7276 8440
0480 2066 3464 4278 5887 7291 8509
0533 2080 3475 4285 6036 7296 8598
0550 2193 3485 4410 6170 7395 9733
0655 2357 3588 4443 6238 7407 9907
0791 2455 3638 4497 6309 7430 9928
1153 2562 3754 4521 6356 7453
1260 2657 3836 4562 6384 7454
1320 2730 3863 4805 6666 7472
1353 2891 3871 4868 6696 7518
1431 3005 3937 5044 6749 7743

### THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:22/12/22

DAY - THANGAM SERIES Dr No:166
1st Prize Rs.100000/- 297629
2nd Prize Rs.7000/- 81615
3rd Prize Rs.3500/-
12022 12355 17435 33085 47645
53891 57231 63016 78595 93421
4th Prize Rs.200/-
0437 0631 1311 2850 2942 4360 6049
6806 6878 9313
5th Prize Rs.100/-
1452 1505 1506 1751 4778 5219 5623
8627 8859 9419
6th Prize Rs.50/-
0038 0979 2856 4040 5767 7188 8793
0076 1001 2966 4406 5793 7196 8849
0097 1107 3005 4425 5964 7243 8887
0292 1402 3049 4588 6136 7345 9030
0528 1516 3229 4711 6181 7535 9064
0591 1637 3361 4720 6367 7942 9092
0608 1683 3436 4751 6464 8026 9366
0626 1690 3490 5066 6490 8104 9449
0701 2093 3583 5071 6525 8128 9800
0715 2278 3595 5116 6646 8189 9973
0736 2393 3611 5171 6773 8324
0817 2658 3855 5236 6857 8393
0861 2696 3885 5264 6911 8508
0904 2727 3892 5521 6944 8591
0934 2854 3935 5689 7041 8755

DAY - VAIRAM SERIES Dr No:25
1st Prize Rs.50000/- 164386
2nd Prize Rs.7000/- 14453
3rd Prize Rs.3500/-
04344 21829 26122 29260 42425
43431 50544 70538 83948 84305
4th Prize Rs.200/-
0327 0734 2209 3390 4107 7592 8086
8386 8590 9500
5th Prize Rs.100/-
0458 0920 1471 6105 7537 7845 8368
8888 9296 9924
6th Prize Rs.50/-
0046 1305 2784 4445 6486 8110 9218
0075 1464 3295 5011 6500 8196 9305
0083 1650 3319 5029 6620 8311 9374
0380 1765 3423 5355 6686 8349 9447
0719 1835 3601 5357 6789 8417 9477
0826 1904 3810 5395 6854 8538 9521
0876 1935 3883 5465 6910 8556 9681
0877 1961 3893 5722 7031 8578 9810
1012 2258 3989 5793 7151 8664 9814
1038 2380 4100 5859 7195 8716 9900
1118 2385 4119 5864 7217 8883
1173 2518 4174 5945 7237 8983
1186 2571 4350 6345 7307 9048
1258 2641 4381 6396 7478 9083
1261 2741 4429 6433 7666 9151

### NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:22/12/22

DAY - NALLANERAM SERIES Dr No:166
1st Prize Rs.50000/- 388125
2nd Prize Rs.7000/- 99611
3rd Prize Rs.3500/-
03375 09355 13428 26325 46876
53999 58213 67926 77379 78094
4th Prize Rs.200/-
0113 1029 1888 2294 2353 3900 6394
7262 8350 8555
5th Prize Rs.100/-
0667 0869 2499 3081 5507 6097 8267
9117 9369 9571
6th Prize Rs.50/-
0091 1432 2511 4196 5796 7621 8941
0209 1507 2670 4218 5823 7668 9120
0224 1509 2736 4280 5891 7687 9153
0274 1543 2747 4417 6165 7928 9237
0319 1560 2773 4626 6346 8047 9442
0376 1783 2796 4724 6423 8088 9700
0386 1834 2808 4828 6537 8146 9706
0516 1873 3300 4860 6936 8163 9760
0575 1878 3534 4899 7020 8233 9967
0639 1994 3618 4906 7070 8300 9984
0808 2035 3642 4915 7288 8306
0828 2049 3735 5139 7316 8319
0994 2092 3747 5435 7322 8324
1234 2141 4177 5567 7462 8461
1384 2274 4191 5583 7469 8802

DAY - MANI SERIES Dr No:25
1st Prize Rs.50000/- 839926
2nd Prize Rs.7000/- 84926
3rd Prize Rs.3500/-
11011 18539 25220 26525 31410
65183 71473 84137 95621 97172
4th Prize Rs.200/-
0281 0400 0438 0516 0845 1985 3236
3518 5835 8278
5th Prize Rs.100/-
0074 0878 1939 3042 4093 5087 5756
5883 7593 9862
6th Prize Rs.50/-
0004 2294 4152 5174 6583 7955 9069
0223 2645 4172 5564 6715 8027 9103
0385 2732 4193 5609 6768 8095 9340
0598 2843 4232 5709 6779 8166 9384
0699 2889 4289 5712 6946 8227 9470
0844 2898 4381 5855 7053 8246 9499
0936 2993 4466 5866 7291 8344 9776
1000 3035 4496 5902 7312 8356 9784
1327 3167 4566 6137 7359 8364 9830
1412 3184 4633 6218 7470 8387 9868
1452 3227 4678 6223 7540 8450
1657 3332 4770 6268 7550 8505
1886 3428 4872 6275 7675 8783
2091 3631 4975 6373 7716 8843
2292 3782 5093 6420 7719 8957

### KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:22/12/22

DAY - KUMARAN SERIES Dr No:166
1st Prize Rs.50000/- 453221
2nd Prize Rs.7000/- 26435
3rd Prize Rs.3500/-
03381 06701 08279 27290 28784
58569 76609 84447 84584 99062
4th Prize Rs.200/-
0631 1055 3337 4684 5719 5798 7238
7307 7785 9074
5th Prize Rs.100/-
0061 1309 2689 4019 6198 7250 7268
8638 8957 9849
6th Prize Rs.50/-
0002 1773 3797 4927 6200 7808 9357
0110 2224 3829 4946 6407 7837 9386
0112 2395 3843 5134 6556 7856 9505
0289 2399 3893 5147 6612 7863 9574
0315 2436 3999 5172 6696 7941 9667
0661 2454 4067 5264 6751 7947 9747
0728 2992 4313 5447 6861 7977 9792
0813 3028 4427 5534 7165 8204 9834
0816 3042 4494 5620 7179 8261 9907
1364 3088 4497 5682 7253 8642 9931
1369 3200 4630 5710 7339 8657
1398 3260 4729 5863 7420 8840
1644 3513 4766 5902 7516 9089
1699 3546 4782 6026 7599 9147
1746 3700 4836 6147 7684 9252

DAY - VISHNU SERIES Dr No:166
1st Prize Rs.50000/- 736305
2nd Prize Rs.7000/- 62846
3rd Prize Rs.3500/-
01284 07382 13698 15401 17375
21367 25129 58729 59521 62402
4th Prize Rs.200/-
0095 1072 1098 2150 2201 2410 5942
7436 7602 8902
5th Prize Rs.100/-
2380 3159 3938 5229 5259 5851 6599
7233 8997 9169
6th Prize Rs.50/-
0101 1177 2534 4530 6168 7359 8848
0235 1259 2544 4577 6230 7422 9091
0331 1339 2705 4612 6280 7495 9130
0377 1530 2848 4721 6567 7634 9150
0475 1557 2923 4871 6672 7682 9249
0478 1849 2985 4986 6754 7730 9440
0481 1862 3085 5042 6777 7746 9525
0547 1867 3206 5380 6794 7990 9855
0662 2025 3221 5635 6820 8035 9875
0926 2042 3340 5747 6844 8049 9895
0946 2061 3777 5894 6908 8120
0965 2157 4038 5935 6940 8160
0994 2200 4168 6040 6962 8309
1037 2239 4334 6084 7158 8407
1173 2292 4508 6089 7261 8434

### SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:22/12/22

SWARNALAXMI SERIES Dr No:166
1st Prize Rs.50000/- 187722
2nd Prize Rs.7000/- 76804
3rd Prize Rs.3500/-
19630 21929 32503 43443 54530
65732 76221 87519 98100 98801
4th Prize Rs.200/-
1873 2747 5144 6063 6205 6229 6400
7381 7711 9964
5th Prize Rs.100/-
1940 2815 3274 3990 4099 4190 5079
7239 8987 9961
6th Prize Rs.50/-
0042 1390 3280 4404 5899 7721 9209
0084 1625 3428 4480 6340 7858 9292
0154 1815 3554 4955 6379 7863 9421
0191 1889 3564 4957 6425 7961 9432
0237 1896 3582 5034 6495 7982 9554
0346 1975 3720 5103 6688 8457 9667
0535 2294 3781 5242 6731 8466 9748
0580 2345 3857 5320 6778 8533 9833
0930 2464 3867 5335 6862 8588 9846
0960 2504 3918 5341 6970 8703 9894
1068 2699 4164 5399 7097 8875
1077 2700 4242 5458 7124 8878
1155 2821 4279 5697 7153 9066
1253 3123 4335 5780 7486 9101
1378 3170 4391 5839 7687 9114

DAY - LION SERIES Dr No:25
1st Prize Rs.50000/- 218395
2nd Prize Rs.7000/- 53969
3rd Prize Rs.3500/-
18113 29683 31366 42980 53592
64597 75380 75844 86930 97977
4th Prize Rs.200/-
1497 1851 3471 5744 6412 6530 7442
7861 8447 9692
5th Prize Rs.100/-
0921 1923 2375 2514 3220 4074 5042
6697 6994 7265
6th Prize Rs.50/-
0030 1514 3336 4606 5454 7571 8912
0112 1585 3526 4622 5477 7712 9055
0196 1998 3554 4636 5584 7771 9134
0292 2199 3635 4672 5827 7839 9213
0306 2200 3758 4681 6073 7884 9352
0673 2270 3979 4685 6289 8048 9393
0712 2376 3990 4848 6569 8347 9483
0811 2763 4197 4886 6618 8404 9522
0918 2867 4270 5052 6648 8483 9579
0966 2937 4344 5069 6910 8487 9967
1014 3017 4415 5115 6928 8531
1057 3129 4428 5262 6962 8579
1163 3164 4530 5305 7337 8581
1233 3243 4535 5350 7431 8622
1291 3257 4548 5386 7535 8788



## వైకుంఠద్వార దర్శనం, రూ.300 టిక్కెట్లు ఆన్‌లైన్‌లో రేపు విడుదల

**తిరుమల, డిసెంబరు22 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో అత్యంత పవిత్రమైన వైకుంఠద్వార దర్శనానికి సంబంధించి సామాన్యభక్తులకు 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లను శనివారం ఉదయం టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. ఈ టిక్కెట్లు పొందిన భక్తులకు తిరుమల ఆలయంలోనికి అనుమతించి మహాలఘులోనే దర్శనం కల్పిస్తారు. జనవరి 2వతేదీ నుంచి 11 వరకు పదిరోజుల పాటు రోజుకు 25వేలు టిక్కెట్లు 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాలు జారీచేస్తారు. ఆన్‌లైన్‌లో 300 రూపాయలు కోటా లోనే వైకుంఠద్వార దర్శన పదిరోజులు టిక్కెట్లు జారీచేయనున్నారు.

## 27న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుమల, డిసెంబర్ 22 ప్రభాతవార్తప్రతినిధి:** ధనుర్మాసంలో 2023 జనవరి 2,3తేదీల్లో వైకుంఠ ఏకాదశి, ద్వాదశి పర్వదినం పురస్కరించుకుని ఈనెల 27వతేదీ మంగళవారం తిరుమల ఆలయంలో కోయిల్‌ఆళ్వార్ తిరుమంజనం జరగనుంది. ఆ రోజు ఉదయం 6గంటల నుంచి 10 గంటల వరకు ఆలయ శుద్ధిని మహాయజ్ఞంలా నిర్వహిస్తారు.



వారాల ఆనంద్



ఎం. నరేంద్ర

## వారాల ఆనంద్, మధురాంతకం నరేంద్రలకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డులు

**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** ఇద్దరు తెలుగు కవులను కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డులు వరించాయి. 2022 ఏడాదికి 23 భాషల్లో రచయితలు, కవులకు కేంద్ర ప్రభుత్వం అవార్డులు ప్రకటించింది. సుప్రసిద్ధ ఉర్దూకవి గుల్జార్‌రాసిన గ్రీన్ పోయెమ్స్‌ని 'ఆకుపచ్చ కవితలు' పేరుతో తెలుగులోకి అనువాదం చేసినందుకు వారాల ఆనంద్‌కు సాహిత్య అకాడమీ అవార్డును ప్రకటించారు. ఇందులోని 58 కవితలు ప్రకృతికి సంబంధించినవే. మనిషి, ప్రకృతి మధ్య అనుబంధాన్ని ఈ కవితల్లో ఎంతో సూటిగా వ్యక్తం చేశారు. అలాగే మధురాంతకం నరేంద్ర రాసిన మనోధర్మపరాగం నవలకు ఈ అవార్డు లభించింది. 2023, మార్చి 11న ఈ అవార్డును కేంద్రం అందజేస్తుంది. ఈ అవార్డు కింద తామ్ర ఫలకం, రూ.50 వేల నగదును అందజేస్తారు.

## సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షునిగా మళ్లీ వెంకట్రామిరెడ్డి



**విజయవాడ, డిసెంబరు22, ప్రభాతవార్త ప్రతినిధి:** సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షునిగా కాకర్ల వెంకట్రామిరెడ్డి మరో పర్యాయం ఎన్నికయ్యారు. ఆయన తన సమీప ప్రత్యర్ధి రామకృష్ణపై 288 ఓట్లు మేజార్టీతో గెలిచారు.ప్రధాన కార్యదర్శిగా ఏఎస్ కృష్ణ గెలిచారు. రెండవ పర్యాయం సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షునిగా గెలుపొందిన వెంకట్రామిరెడ్డి గురువారం సిఎం జగన్‌ను ఆయన కార్యాలయంలో కలుసుకున్నారు. ఉద్యోగుల సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన వెంకట్రామిరెడ్డిని సిఎం జగన్ అభినందించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నిర్మించిన రైతుభరోసా కేంద్రాలను విద్యాశాఖకు అప్పగించండి

**విజయవాడ,డిసెంబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాలల్లో నిర్మించిన రైతుభరోసా కేంద్రాలను,పంచాయతీ భవనాలను విద్యాశాఖకు అప్పగించాలని హైకోర్టు ఆదేశాలను జారీ చేసింది. ప్రభుత్వ పాఠశాలల్లో రైతుభరోసా కేంద్రాలను, పంచాయతీ భవనాలను నిర్మించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు విచారణ నిర్వహించింది.ఈ విచారణకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి,పంచాయతీరాజ్ విద్యాశాఖ ముఖ్య కార్యదర్శులు హాజరయ్యారు.ఈ సందర్భంలో ప్రభుత్వ వ్యవహార సరళిపై హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. విద్యాలయాల ప్రాంగణాల్లో సచివాలయాలు,ఇతర ప్రభుత్వ పరమైన భవనాలు నిర్మించవద్దని ఆదేశించినప్పటికి ఎందుకు ఈ ఉత్తర్వులు పట్టించుకోరని ప్రశ్నించింది.పాఠశాలల స్థలాలుతప్ప మరేస్థలాలు లేవా అని మండిపడింది. విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో ప్రభుత్వ భవనాలు ఉంటే ఇబ్బంది ఉంటుందని వ్యాఖ్యానించింది.పాఠశాలలకు కేటాయించిన స్థలాలను విద్యాపరంగా మౌలిక వసతుల కల్పనకు వినియోగించాలి కదా అని ప్రశ్నించింది.ఇప్పటికే పాఠశాలల ఆవరణలో కట్టిన భవనాలను వెంటనే విద్యాశాఖకు అప్పగించాలని హైకోర్టు ఆదేశించింది. ఈ కేసులో జనవరి 20లోపున కౌంటరు దాఖలు చేయాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది.

# విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు పంపిణి



విద్యార్థులకు ల్యాప్ ట్యాప్‌లను అందిస్తున్న ఎంఎల్ఎ

**శ్రీకాళహస్తి, డిసెంబరు 22 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం పంపిన ల్యాబ్ ట్యాప్‌లను గురువారం శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అందజేసారు.పట్టణంలోని ఆర్‌పిబియస్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పండగ వాతావరణం కల్పించారు. ఆకాశమే హద్దుగా నిరుపేద విద్యార్థుల ప్రగతి సాధించాలన్నదే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని వివరించారు.8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణి సందర్భంగా 'థ్యాంక్యూ జగన్ మామయ్య' అంటూ విద్యార్థులు బిగ్గరగా అరిచారు.

**నిరుపేద విద్యార్థుల గురించి ఆలోచించే ఒకే ఒక ముఖ్యమంత్రి:**
ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభకు శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అధ్యక్షత వహించారు.శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి విద్యార్థులను నవ్విస్తూ మాట్లాడుతూ భారత దేశంలో నిరుపేద విద్యార్థుల గురించి వారికి బంగారు భవిష్యత్తు కల్పించుటకు ఆలోచిస్తూ కృషి చేస్తున్న ఒకే ఒక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ఆకాశమే హద్దుగా విద్యార్తుల ప్రగతి సాధించాలన్నది జగనన్న ధ్యేయంగా వివరించారు. పాఠశాల విద్యలో మరో విప్లవం 8వ తరగతి విద్యార్థులకు లాబ్‌ట్యాప్‌లు అందించటం అని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో ఈ నిర్ణయంతో కొత్త శకం ప్రారంభం అయ్యిందన్నారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రపంచ పౌరులుగా తీర్చి దిద్దటానికి విద్యాశాఖ ముందడుగు వేసిందని వివరించారు.అత్యున్నత ప్రమాణాలతో కూడిన డిజిటల్ పాంఠ్యాంశాలను అందించటానికి వీలుగా ట్యాబ్‌లను అందించటం బైజూస్‌ద్వారా పాఠ్యాంశాలతో కూడిన లాబ్‌ట్యాప్‌లను ప్రభుత్వం ఎయిడెడ్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అందించటం గమనిస్తే పేద విద్యార్థులకు బంగారు భవిష్యత్తును కల్పించుటకు ముఖ్యమంత్రి తాపత్రయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు గుర్తించుకొని జగనన్నకు అండగా నిలవాలని శాసనసభ్యుడు బియ్యపుమధుసూధనరెడ్డి పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమాల్లో దేవస్థానం చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పట్టణ అధ్యక్షుడు పగడాల రాజు, లోకేష్‌యాదవ్, తిరుకాల మల్లికార్జున్ గౌడ్, ఫజల్,సునీత సింగ్,సుమతి, వక్ఫ్‌బోర్డు జిల్లా చైర్మెన్ సిరాజ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

# కొండపై రాజకీయాలు మాట్లాడను

## తెలంగాణా మంత్రి జగదీశ్



**తిరుమల,డిసెంబరు 22ప్రభాతవార్తప్రతినిధి:** రెండు తెలుగురాష్ట్రాలు అభివృద్ధిలో పోటీ పడాలని, ప్రజలకు మెరుగైన సంక్షేమపథకాలు అమలుచేసి సేవలందించాలని తెలంగాణా మంత్రి జగదీష్‌రెడ్డి అన్నారు. అంతేతప్ప రాజకీయంగా ప్రజలకు ఇబ్బంది పెట్టబోమన్నారు. తిరుమలలో భక్తులకు గదుల డిపాజిట్‌లకు సంబంధించి చాలావరకు భక్తులు గదులు ఖాళీచేసినా డిపాజిట్ రావడం లేదని ఫిర్యాదులు ఉన్నాయని, ఈ సమస్యను టిటిడి పరిష్కరించాలన్నారు. కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వెంకన్న దర్శనార్థం కుటుంబంతో కలసి వచ్చామని, స్వామివారి దర్శనం ఆనందంగా జరిగిందని, స్వామివారి ఆశీస్సులందుకున్నామన్నారు. ఇక్కడ రాజకీయాలు గురించి మాట్లాడటం మంచిదికాదని, మాట్లాడబోమని తెలంగాణా మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యేలు మైనంపల్లి హన్మంతరావు, ప్రకాశ్‌గౌడ్, వివేకానందరెడ్డి, సుభాష్‌రెడ్డి తెలిపారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఏడుకొండల వెంకన్నను దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# జనవరి 2వరకు ధర్మారెడ్డి సెలవు!

**● ఇన్‌ఛార్జి ఇఒగా ఎకెసింఘాల్‌కు బాధ్యతలు ● ఇన్‌ఛార్జి అదనపు ఇఒగా వీరబ్రహ్మాం**

**తిరుమల,డిసెంబరు 22 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానం ఇఒ ఏవి ధర్మారెడ్డి కుమారుడు ఏవి చంద్రమౌళిరెడ్డి దివంగతులు కావడంతో 12రోజులపాటు అధికారిక విధులకు ధర్మారెడ్డి సెలవు పెట్టారు. బుధవారం ఉదయం తమిళనాడు చెన్నై ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచిన చంద్రమౌళి భౌతిక కాయానికి గురువారం ఉదయం నంద్యాల జిల్లా నందికొట్కూరు పారుమంచాల గ్రామంలో సాంప్రదాయంగా అంత్యక్రియలు నిర్వహించారు. దీంతో కుమారుడి మృతితో తీవ్రమనోవేదనకు గురైన ధర్మారెడ్డి జనవరి 02వతేదీ వరకు 12రోజులపాటు సెలవు తీసుకున్నారు. 2023 జనవరి 3వతేదీ తిరిగి ధర్మారెడ్డి విధులకు హాజరుకానున్నారు. ప్రభుత్వం ఆ మేరకు సెలవు మంజూరుచేసింది. టిటిడి ఇఒ స్థానంలో ప్రస్తుతం దేవదాయశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శిగా ఉన్న అనిల్‌కుమార్‌సింఘాల్‌కు అదనపు బాధ్యతలు అప్పగించింది.
అదనపు ఇఒ బాధ్యతలను తిరుపతి జెఇఒ వీరబ్రహ్మాంకు అదనపు బాధ్యతలు అప్పగిసూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. టిటిడి ధార్మికసంస్థ కావడం, అందునా 2023 ఆంగ్ల నూతన సంవత్సరం, జనవరి 2వతేదీ నుంచి 11వరకు వైకుంఠద్వార దర్శనాలు ఉండటంతో ఇన్‌ఛార్జి ఇఒ నియామకం తప్పనిసరైంది. గతంలో టిటిడి ఇఒగా అనిల్‌కుమార్‌సింఘాల్ మూడుసంవత్సరాలపైగా సమర్థవంతంగా విధులు నిర్వహించారు.

## రాయలసీమ అభివృద్ధిపై త్వరలో చైతన్య సదస్సులు

**అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి సర్వసభ్య సమావేశంలో తీర్మానం**

**అనంతపురం, డిసెంబరు 22 ప్రభాతవార్త బ్యూరో :** అనాధిగా వెనుకబాటుతనాన్ని అనుభవిస్తున్న రాయలసీమ అభివృద్ధి-పాలకుల పాత్ర- ప్రజల భాగస్వామ్యం అంశంపై త్వరలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రజా, విద్యార్థి చైతన్య సదస్సులు నిర్వహించేందుకు అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి (ఏవిఎస్ఎస్-జేఏసి) నిర్ణయించింది. గురువారం సాయంత్రం అనంతపురంలోని రోడ్లు భవనాలు అతిథి గృహంలో సమితి సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు. ముఖ్యంగా తరతరాలుగా రాయలసీమకు జరుగుతున్న అన్యాయాన్ని, అభివృద్ధి వికేంద్రీకరణద్వారా కలిగే ప్రయోజనాలను చైతన్య సదస్సుల ద్వారా ప్రజలలోకి తీసుకుపోవాలని తీర్మానించారు. తొలి విడత అనంతపురం జిల్లాలో అన్ని విద్యాలయాలు, అన్ని నియోజకవర్గాల్లో అభివృద్ధి వికేంద్రీకరణ చైతన్య సదస్సులు నిర్వహించాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఇందుకు అన్ని వర్గాల ప్రజలు కలిసిరా వాలని నాయకులు కోరారు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం

**వచ్చే మూడు రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు**

**అల్లిపురం (విశాఖపట్నం), డిసెంబరు 22, ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడిందని, దీని ప్రభావంతో రాబోయే మూడు రోజుల్లో తమిళనాడులో విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు. అల్పపీడన ప్రభావంతో ఆంధ్రప్రదేశ లో పలుచోట్ల ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని చెప్పారు. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరిత ద్రోణి వాయవ్య దిశగా పయనిస్తూ గురువారం నాటికి వాయిగుండంగా మారిందని తెలిపారు. ఈ వాయుగుండం పశ్చిమ నైరుతి దిశగా కదులుతూ శ్రీలంక మీదుగా కొమిరిన్ ప్రాంతం వైపు పయనించే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. రాబోయే మూడు రోజుల్లో తమళనాడులోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది.
ఆంధ్రప్రదేశ్ ఈ ద్రోణి ప్రభావం నామమాత్రంగా ఉంటుందని వెల్లడించింది. ఈనెల 24 నుంచి దక్షిణ కోస్తాంధ్ర రాయలసీమలలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ అధికారులు చెప్పారు. ఈశాన్య గాలుల కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో చలి ప్రభావం పెరుగుతుందని రాష్ట్ర మంతటా దట్టమైన పొగమంచు అలుముకుంటుందని వివరించారు.

# అవినీతి కేసులో సూళ్లూరుపేట ఆర్డీవో అరెస్టు

**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని సివిల్ సప్లయిస్ కార్పొరేషన్‌లో జరిగిన భారీ అవినీతి కేసులో ప్రమేయం ఉన్నట్లు విచారణలో తేలడంతో సూళ్లూరుపేట ఆర్డీవోగా పని చేస్తున్న రోజ్‌మాండ్‌ను ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. కోట్ల రూపాయల సివిల్ సప్లయిస్ కుంభకోణం కేసులో రోజ్‌మాండ్ కోట్ల రూపాయలు వెనకేసున్నట్లు అధికారులు గుర్తించారు. ప్రధాన నిందితుడు శివకుమార్ ప్రియురాలికి రెండు కేజీల బంగారం ఇచ్చినట్లు, రోజ్‌మాండ్ కుటుంబానికి సంబంధించి ఆమె కుటుంబంలో జరిగిన ఒక వివాహానికి రెండు కోట్ల రూపాయల వరకు ఇచ్చినట్లు కూడా ఏసీబీ అధికారులు గుర్తించినట్లు సమాచారం. ఉమ్మడి నెల్లూరు జిల్లా సివిల్ సప్లయిస్ కార్పొరేషన్‌లో గతంలో ఎండీగా పని చేసి ప్రస్తుతం సూళ్లూరుపేట ఆర్డీవోగా పని చేస్తున్న రోజ్‌మాండ్ కూడా అవినీతికి పాల్పడినట్లు పూర్తి ఆధారాలు దొరకడంతో ఆర్డీవోగా పని చేస్తున్న ఆమె అరెస్టుకు రాష్ట్ర సీఎస్ పర్మిషన్ కోరి, అనుమతులు రాగానే అదుపులోకి తీసుకుని కోర్టుకు హాజరుపరచడంతో రోజ్‌మాండ్‌కు జనవరి 4వ తేదీ వరకు రిమాండ్ విధించినట్లు సమాచారం.
ఇప్పటికే ఈ కేసుతో సంబంధం ఉన్న అనేక మందిని అదుపులోకి తీసుకుని విచారించిన ఏసీబీ అధికారులు పలు చోట్ల వారికి సంబంధించిన ఆస్తులను గుర్తించి వాటిని సీజ్ చేస్తున్న క్రమంలో గురువారం ఆర్డీవో రోజ్‌మాండ్ అరెస్టుతో కేసు కీలక దశకు చేరుకుంది. ఆమెకు సంబం ధించిన ఆస్తులు కూడా త్వరలోనే గుర్తించి ప్రభుత్వం స్వాధీనం చేసుకునే దిశగా చర్యలు చేపడుతున్నట్లు సమాచారం. నెల్లూరు జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖ లలో రోజ్‌మాండ్ పని చేశారు. ఈమెపై అనేక ఆరోపణలు ఉన్నా తాను పనిచేసే దగ్గర సుప్రీంలాగా వ్యవహరిస్తుంటారని అభిప్రాయపడుతుంటారు. రోజ్‌మాండ్ అరెస్టు ఒక సంచలనం అయింది.

# నేటి నుంచి రెండు రోజులు కడపలో సిఎం పర్యటన

**కడప, డిసెంబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి నేటి నుంచి 25 వరకు కడపలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా పోలీసుల భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సుమారు మూడు వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ అన్బురాజన్ తెలిపారు. పోలీసులందరికీ గురువారం విధులను కేటాయించారు. మూడు రోజుల పాటు సిఎం జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చేసుకోకుండా ప్రత్యేక నిఘా పెట్టడం జరిగింది. బాంబు స్క్వాడ్, పోలీసు జాగిలాలు, మెటల్ డిటెక్టర్ తదితర వాటితో ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో తనిఖీ చేస్తున్నామని ఎస్పీ తెలిపారు. నేడు ఉదయం 10 గంటలకు సి.ఎం. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తాడేపల్లెలోని తన నివాసం నుంచి బయలుదేరి 10.30 గంటలకు గన్నవరం ఏయిర్‌పోర్టుకు చేరుకుంటారు.
అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో కడప ఏయిర్‌పోర్టుకు 11 గంటలకు చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గాన కడపలోని అమీన్ పీర్ (పెద్దదర్గా) చేరుకుంటారు. దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు అనంతరం రాష్ట్ర పరిశ్రమల సలహాదారు రాజోలి వీరారెడ్డి ఇంటికి చేరుకుంటారు. అక్కడి నుంచి రాష్ట్ర

### 3వేల మందితో భారీ పోలీసు బందోబస్తు

ఎపిఎస్‌ఆర్టీసి చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జున రెడ్డి నివాసాం చేరుకొని నూతన వధూవరులను ఆశ్వీరదిస్తారు. అనంతం వైఎస్సార్సీ సీనియర్ నాయకులు అబ్జల్ ఖాన్ కుమారుని వివాహానికి హాజరవుతారు. తిరిగి అక్కడి నుంచి కడప ఏయిర్‌పోర్టుకు బయలుదేరి ప్రత్యేక హెలికాప్టర్‌లో కమలాపురంలో జరిగే బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. అనంతరం ఇడుపులకు చేరుకొని రాత్రికి అక్కడే బసచేస్తారు. 24న వైఎస్సా ఆర్ గెస్ట్‌హౌస్ నుంచి బయలు దేరి వైఎస్‌ఆర్ ఘాట్‌కు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. తిరిగి ఇడుపుల పాయలోనే చర్చిలో ప్రార్థనల్లో పాల్గొంటారు. అనంతరం పులివెందులకు చేరుకొని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు. తిరిగి ఇడుపలకు చేరుకొని బస చేస్తారు. 25న 8 గంటలకు ఇడుపుల పాయ నుంచి బయలుదేరి పులివెందులలోని సీఎస్ఐ చర్చిలో జరిగే క్రిస్మస్ వేడుకల్లో పాల్గొంటారు. అనంతరం ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి కడప ఎయిర్‌పోర్టుకు చేరుకొని విజయవాడకు బయలుదేరి 12.20 గంటలకు తాడేపల్లిలోని ముఖ్యమంత్రి నివాసానికి చేరుకుంటారు.



చంద్రమౌళిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సిఎం జగన్

# చంద్రమౌళిరెడ్డికి సిఎం ఘన నివాళి

**జూపాడుబంగ్లా, డిసెంబరు 22. ప్రభాతవార్త:** తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో ధర్మారెడ్డి కుమారుడు చంద్రమౌళిరెడ్డి(28)కి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఘన నివాళులర్పించారు. గురువారం ఆయన విజయవాడ నుండి ప్రత్యేక విమానంలో ఓర్వకల్లు ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. అక్కడి నుండి హెలికాప్టర్‌లో సిఎంతోపాటు మంత్రి గుమ్మనూరు జయరాం, ఎమ్మెల్యే కాటసాని రాంబూపాల్ రెడ్డిలు పారుమంచాలకు 3.15 నిమిషాలకు చేరుకున్నారు. హెలిప్యాడ్ వద్ద తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మెన్ వైవి సుబ్బారెడ్డి, నంద్యాల ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డి, శాప్ చైర్మెన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, ఎమ్మెల్యేలు కాటసాని రామిరెడ్డి, తొగూరు ఆర్థర్, జిల్లా పరిషత్ చైర్మెన్ పాపిరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ భాష, ఏపిడిసిఎల్ మెంబర్ శశికళరెడ్డి, కర్రి గిరిజారెడ్డిలు ముఖ్యమంత్రికి బోకేలు అందజేసి ఘనస్వాగతం పలికారు. అదే విధంగా జిల్లా నంద్యాల జిల్లా కలెక్టర్ మనిజీర్ జిలాని, జాయింట్ కలెక్టర్ నిశాంతి, ఎస్పీ రఘువీరారెడ్డిలు కూడా స్వాగతం పలికారు. జిల్లా పరిషత్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ నుండి సిఎం రోడ్డు మార్గంలో ధర్మారెడ్డి ఇంటికి చేరుకున్నారు. గుండెపోటుతో మృతి చెందిన చంద్రమౌళి రెడ్డి భారీ చిత్రపటానికి ఆయన పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అదే విధంగా పుత్రశోకంలో వున్న ధర్మారెడ్డిని ఓదార్చుతూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ పరామర్శించారు. అనంతరం సిఎం 3.42 నిమిషాలకు ధర్మారెడ్డి ఇంటి నుండి బయలుదేరి హెలిప్యాడ్ వద్దకు చేరుకుని ఓర్వకల్లు విమానాశ్రయానికి వెళ్లిపోయారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను ఆర్‌డిఓ దాసు,తహశీల్దార్ పుల్లయ్యయాదవ్, ఎంపిడిఓ మంజులావాణి, ఈఓపిఆర్‌డి,మణిమంజరి తదితరులు పాల్గొన్నారు.

## బిట్రగుంటలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ తనిఖీలు



**బిట్రగుంట(నెల్లూరు), డిసెంబరు 22 ప్రభాతవార్త:** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని బిట్రగుంట రైల్వే స్టేషన్‌లో గురువారం సాలుసరి తనిఖీలలో భాగంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అజయ్‌కుమార్ జైన్ పర్యటించారు. విజయవాడ నుండి గూడూరు వరకు జరిపిన ఈ తనిఖీలలో శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని బిట్రగుంట రైల్వే స్టేషన్‌లో సుమారు గంటకు పైగా ఆయన పర్యటన కొనసాగింది. రైల్వే రన్నింగ్ రూమ్, క్రూకంటోల్ కార్యాలయం, రైల్వే స్టేషన్ వంటివి పరిశీలించారు. పలు కార్యాలయాలలో సిబ్బంది పనితీరుపై ఆరా తీయడంతో పాటు 3వ రైల్వే లైన్ పూర్తయిన సందర్భంగా నూతనంగానిర్మించిన రైల్వే భవనాలను ఆయన పరిశీలించారు. విజయవాడ నుంచి ప్రత్యేక రైలులో వచ్చిన ఆయనకు పలువురు అధికారులు ఘనస్వాగతం పలికారు. గత రెండు నెలలుగా జియం పర్యటనలో పలు శాఖల అధికారులు నిమగ్నమై రేయింబవళ్లు కార్యాలయాలను సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు ఆయా కార్యాలయాలలో సిబ్బంది అప్రమత్తంగా వుండి జియం పర్యటన పూర్తి కావడంతో వారంతా ఊపిరిపీల్చుకున్నారు. జియంవెంట దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారులు, డివిజనల్ రైల్వే మేనేజర్ సువేంద్ర మోహన్, ఎడిఆర్‌యం శ్రీనివాసరావు వున్నారు.

## ఎమ్మెల్యే చెవిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన సిఎం జగన్

**తిరుపతిరూరల్, డిసెంబర్ 22 ప్రభాతవార్త:** చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుటుంబాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్‌రెడ్డి పరామర్శించారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తండ్రి చెవిరెడ్డి సుబ్రమణ్యంరెడ్డి (మణిరెడ్డి) ఈనెల 19 రాత్రి మృతి చెందిన విషయం తెల్సిందే. గురువారం సాయంత్రం తుమ్మలగుంటకు చేరుకున్న ముఖ్యమంత్రి ఎమ్మెల్యే చెవిరెడ్డి తండ్రి సుబ్రమణ్యంరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులుఅర్పించారు. అనంతరం చెవిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, తల్లి నాగరత్నమ్మను ఓదార్చారు.

## దేశంలో గవర్నర్ల వ్యవస్థ దుర్వినియోగమవుతోంది: సిపిఐ రామకృష్ణ



**విజయవాడ,డిసెంబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో ఫెడరల్ వ్యవస్థను భారతీయ జనతాపార్టీ నాశనం చేస్తోందని,గవర్నర్ వ్యవస్థ దుర్వినియోగమవుతోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎంఎల్‌ఏ కె.రామకృష్ణఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వానికి ఎంత అప్పుఉందో శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు.గురువారం ఆయన ఇక్కడి మీడియాతో మాట్లాడుతూ గవర్నర్ వ్యవస్థ రద్దు కోసం ఈ నెల 29న దేశ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఇందులో భాగంగా విజయవాడలోని రాజ్‌భవన్ దగ్గర పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామన్నారు.సిబిఐ, ఇడి బ్లాక్ మెయిలింగ్ సంస్థలుగా మారాయన్నారు. ఎన్ని తప్పులు చేసినా భారతీయ జనతాపార్టీలో ఉంటే ఎటువంటి ఈడీ దాడులు ఉండవన్నారు.రాష్ట్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఆర్బీకు సెంటర్లలో రైతులకు సంచులు ఇచ్చే గతి లేదని ఏద్దేవా చేసారు. సిఎం జగన్ వచ్చే ఎన్నికల్లో 175 సీట్ల కోసమే ఆలోచన చేస్తున్నారన్నారు.సీఎం జగన్ గడప,గడపకు కాదు పొలాలకు వెళ్లాలని రామకృష్ణ సూచించారు.27,28 తేదిల్లో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో రాష్ట్ర రైతుల కోసం పలు తీర్మానాలు చేస్తామన్నారు.రైతు ఆత్మహత్యలపై ప్రభుత్వం ఏ మాత్రం స్పందించలేదన్నారు సీఎం జగన్ తాడేపల్లిలోని తన గృహం నుంచి బయటకు రావాలనా న్నారు. ఆక్వా రైతులు క్రాప్ హాలిడే ప్రకటించే స్థితికి వచ్చారన్నారు.కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు జీతాలు ఇవ్వలేక పోతున్నాయని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ వ్యాఖ్యానించారన్నారు.ఈ మాటలు ఏపీ ప్రభుత్వాన్ని ఉద్దేశించేనని అర్థం చేసుకోవాలన్నారు.ఏపీ ప్రభుత్వం ఇష్టం వచ్చినట్లు అప్పులు చేస్తోందన్నారు.ఎందుకు ఈ అప్పులు చేస్తోంది వివరించాల్సి ఉందన్నారు.

## రాష్ట్రం మీదుగా నర్సాపూర్-యశ్వంతపూర్-నర్సాపూర్‌ల మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, డిసెంబరు 22 ప్రభాతవార్త:** క్రిస్టమస్ పండుగను పురస్కరించుకుని ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వేప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నరసాపూర్ 3:10 గంటలకు నర్సాపూర్ నుంచి బయల్దేరి, పాలకొల్లు 3:40/42, భీమవరం టౌన్ సాయంత్రం 4:00/02, ఆకివీడు 4:25/27, కైకలూరు 4:45/47, గుడివాడ 05:38/40, విజయవాడ 6:55/7:05, గుంటూరు 07:50/55, నరసరావు పేట రాత్రి 8:40/41, దొనకొండ 9:37/38, గిద్దలూరు 10:59/11:00 , నంద్యాల 1:15/20, ద్రోణాచలం (డోన్) తెల్లవారు జామున 4:45/50, అనంతపురం 6:33/35, ధర్మవరం 7:18/20, పెనుకొండ 8:10/11, హిందూపురం 8:40/42, యలహంక 10:04/06, యశ్వంతపూర్‌కు సోమవారం ఉదయం 10:50 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 07688 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 26న సోమవారం మధ్యాహ్నం 3:50 గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి, యలహంక 4:06/08, హిందూపురం 05:20/22, పెనుకొండ 05:40/41, ధర్మవరం 06:33/35, అనంతపురం 7:00/02, ద్రోణాచలం (డోన్) రాత్రి 8:55/9:00, నంద్యాల 10:25/30, గిద్దలూరు 11:29/30, మార్కాపురం అర్థరాత్రి 12:20/21, దొనకొండ 12:45/46, నరసరావుపేట 1:39/40, గుంటూరు 3:35/40, విజయవాడ తెల్లవారు జామున 4:50/5:00, గుడివాడ 05:48/50, కైకలూరు 6:20/22, ఆకివీడు 06:43/45, భీమవరం టౌన్ 07:05/07, పాలకొల్లు 07:37/39, నర్సాపూర్‌కు మంగళవారం ఉదయం 8:30 గంటలకు చేరుకుంటుంది.

వార్త

నిజమైన స్నేహితుడు చక్కటి ఆరోగ్యం వంటివాడు. ఆరోగ్యాన్ని కోల్పోతే కాని, దాని విలువ మనకు తెలిసిరాదు.

–చార్లెస్ కాలెబ్ కాల్టన్

# పంపిణీ వ్యవస్థను కాపాడండి!

రోజామొక్కకు ముళ్లు, మొగ్గలు రెండూ ఉంటాయి. ముల్లు గుచ్చుకున్నప్పుడు నొప్పి కలుగుతుంది. మొగ్గలు లభ్యమైనప్పుడు ముఖం వికసిస్తుంది.ఈ వికార వికాసాలు ఆయా వ్యక్తుల మనోభావాలపై ఆధారపడి ఉంటాయి. అలాగే ప్రతి పనికి ఎన్నో కోణాలు ఉంటాయి. ప్రతిమాటకు ఎన్నో అర్థాలుఉంటాయి. పాలకులు చేసే చట్టాలకు, పెట్టే నిబంధనలవల్ల లాభపడేవారు ఎందరో ఉంటారు. నష్టపోయేవారు ఉంటారు. విశాల హృదయంతో చూడగలిగితే కొంతవరకైనా వాస్తవాలకు దగ్గరగా పోగలుగుతాం.ప్రజాసంక్షేమం కోసం ఎన్నోచట్టాలు చేసినా,మరెన్నో కార్యక్రమాలు చేపట్టినా ఇంకెన్ని ప్రాజెక్టుల నిర్మాణానికి శ్రీకారంచుట్టినా అందులో మంచి,చెడు రెండూఉంటాయి. తెలుగు రాష్ట్రాల్లో పెద్దఎత్తున నిర్మించిన, నిర్మితమవుతున్న నీటి ప్రాజెక్టుల విషయం పరిశీలించినా ఈ వాస్తవాలు వెలుగుచూస్తాయి. లక్షలాది ఎకరాల బీడుభూములకు నీరు అందించి సస్యశ్యామలం చేసే బృహత్తర పథకాలు ఇవి. అందులో మరోవాదనకు తావు లేదు. ఇదే సమయంలో వేలాది కుటుంబాలు ముంపునకు గురై ఉన్నఊరిని వదిలిపోవాల్సి రావచ్చు. మరోకపక్క వందలాది కోట్ల రూపాయల ప్రజాధనం దళారుల జేబుల్లోకి పోవచ్చు. ఎక్కడ అభివృద్ధి ఉంటుందో అక్కడ ఏదో ఒక రూపంలో అవినీతి కూడా చేరుకుంటుంది. అయితే అభివృద్ధి ముందుకు గుంజుతుంటే అవినీతి వెనక్కి లాగుతుంటుంది. ప్రతి పథకంలోనూ ఇవన్నీ చోటు చేసుకుంటూనే ఉంటాయి. సంక్షేమ పథకాల్లో అత్యంత ప్రధానమైంది, కీలకమైంది బియ్యంపథకాన్ని పేర్కొనవచ్చు. ఈ పథకం లో యేటాకోట్లాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అవుతున్నమాట వాస్తవమే. కొన్ని ప్రాంతాల్లో దళారులకు మరికొందరి రైస్‌మిల్లర్లకు డీలర్లకు కల్పతరువుగా మారిన సంగతి కూడా నిజమే. కానీ అదే సమయంలో అర్థాకలితో అల్లాడుతున్న కోట్లాది మంది నిరుపేదల ఆకలి తీర్చుతున్న విషయం కూడా కాదనలేని వాస్తవం.అందుకే ఏ ప్రాజెక్టు నిర్మాణమైనా, ఏ సంక్షేమ పథకాలు అయినా ఏమేరకు ఉపయోగపడతాయి? ఎందరు లాభపడతారు? మరెందరు నష్టపోతారు? తదితర అంశాలను బేరీజు వేసుకొని పాలకులు అడుగులు వేయాలి. అంతేకాని పథకంలో లొసుగులు ఉన్నాయని, వాటిని సరిదిద్దే శక్తి తమకు లేదని, తమ చేతకాని తనాన్ని చాటిచెప్పుతూ నిర్ణయాలు తీసుకుంటే ప్రజాసంక్షేమానికే ముప్పు వస్తుంది. ప్రజాపంపిణీ వ్యవస్థకు సుదీర్ఘ చరిత్రఉంది. దారిద్ర్యరేఖకు దిగువ ఉండి ఆకలితో అలమటిస్తున్న పేదలకు కొంతలో కొంత సహకారం అందించి ఆదుకునే పవిత్ర ఆశయంతో ఈ వ్యవస్థను ప్రవేశపెట్టారు. కానీ మితిమీరిన రాజకీయ జోక్యం, అవినీతి, ఆశ్రితపక్షపాతం, దళారుల ఆధిపత్యంతో పేదలతోపాటు ఎంతో మంది పెద్దలకు ఈ వ్యవస్థ కల్పతరువుగా మారిందనే ఆరోపణల్లో వాస్తవాలు లేవని చెప్పలేం. ఈ వ్యవస్థను రాజకీయ ప్రయోజనాలకు ముఖ్యంగా ఓటర్లను ఆకర్షించేందుకు అడుగులు వేయడం ఆరంభమైనప్పటి నుంచి ఈ పరిస్థితులు దాపురించాయి. యేడాదియేడాదికి పెరుగుతున్న కార్డుల సంఖ్య చూస్తే దేశం పేదరికంలో కూరుకుపోతుందనే అనుమానాలు కలగకతప్పవు.కానీ మరోకపక్క గ్రామీణాభివృద్ధి సంస్థతోపాటు మరికొన్ని ప్రభుత్వరంగ సంస్థలు వెచ్చిస్తున్న నిధులు, చేపడుతున్న కార్యక్రమాలు దేశం నుంచి దారిద్ర్యాన్ని పారద్రోలుతున్నట్లు స్పష్టం అవుతున్నది. ఈ మేరకు ఆయా శాఖలు కూడా అధికారికంగానే ప్రకటిస్తున్నాయి. కానీ ప్రజాపంపిణీ వ్యవస్థలో పెరుగుతున్న నిరుపేదల తెల్లరేషన్ కార్డుల సంఖ్య చూస్తే విస్తుపోవాల్సి వస్తుంది. రెండూ ప్రభుత్వరంగ సంస్థలే. ఇందులో ఏదినిజమనేది అందరికి తెలిసిందే. సామాన్య ప్రజలకు నిత్యం అవసరం అయ్యే సరుకుల కొరత ఏర్పడినప్పుడు ఒక పద్ధతి ప్రకారం కొంతమేరకైనా సరుకులు అందించేందుకు ప్రభుత్వం ఒక వ్యవస్థను ఏర్పాటు చేసింది. కాలక్రమేణా అదే ప్రజాపంపిణీ వ్యవస్థగా రేషనింగ్ పద్ధతిగా మారింది.స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నిత్యావసర వస్తువుల కొరత ఏర్పడినప్పుడు రేషనింగ్ విధానం అమలు పరుస్తూనే ఉన్నారు. దేశంలో టీ,కాఫీ, స్వీట్లు వాడకం పెరగడంతో చక్కెరకు డిమాండ్ రావడంతో దాన్ని కూడా రేషనింగ్‌లో చేర్చారు. అలాగే ధరలను అదుపులోఉంచేందుకు మరోకపక్క ఉత్పత్తి దారునికి గిట్టుబాటు ధర ఉండేలా చూసేందుకు 1965లో భారత ఆహార సంస్థ (ఎఫ్‌సిఐ)ను స్థాపించారు.అటు ఉత్పత్తిదారుడు నష్టపోకుండా, ఇటు వినియోగదారుడిపై భారం పడకుండా కీలకబాధ్యతను ఎఫ్‌సిఐపై ఉంచారు. కానీ ఆ వ్యవస్థలు కూడా రానురాను నిర్వీర్యమైపోతున్నాయి. పేదలకు అందాల్సిన బియ్యం పక్కదారి పడుతున్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచి పొరుగునున్న మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక, తదితర రాష్ట్రాలకు సబ్సిడీ బియ్యం తరలిపోతున్నది. అప్పుడప్పుడు పట్టుబడుతున్నా, కేసులు నమోదును చేస్తున్నా ఈ తరలింపు ఏమాత్రం ఆగడంలేదు. అసలు సన్నబియ్యం అనేది నిరుపేదలకు అందని ద్రాక్ష పండుగా తయారైంది. సన్నబియ్యం సరఫరా చేయాలనే ప్రభుత్వ ఆదేశాలు అమలు కావడం లేదు. దీంతో ప్రజాపంపిణీ వ్యవస్థద్వారా సరఫరా అవుతున్న దొడ్డుబియ్యం ఐదు, పదిరూపాయలకు కిలో లెక్కన తిరిగి అమ్ముకుంటున్నారు. అవే బియ్యం మళ్లీ రీసైక్లింగ్ అవుతున్నాయనే ఆరోపణలను కూడా కొట్టివేయలేం. ఇప్పటికైనా పాలకులు ఈ ప్రజాపంపిణీ వ్యవస్థపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ముఖ్యంగా సన్నబియ్యం పేదలకు అందించగలిగితే ఈ పథకానికి అర్థంపరమార్థం ఉంటుంది.

పాశ్చాత్య మేధావులు అన్నీ కాగలిగారు, మానవులు మాత్రం కాలేకపోయారు.




దాశరథి రంగాచార్య

ఇది లేదని బాధలేనివాడు యోగి, ఎంతున్నా తృప్తి పడనివాడు భోగి.



అమ్మ

## ప్రజావాక్కు



### మాతృభాషకు పట్టాభిషేకం

మన పక్క రాష్ట్రాలు తమ మాతృభాషకు విలువనిస్తూ అమ్మ భాషను రక్షించుకుంటుంటే, మన తెలుగు రాష్ట్రాలు మాత్రం ఆంగ్లభాషవైపు పరుగులుతీస్తూ తెలుగుభాషను నిర్లక్ష్యం చేస్తున్నాయి.ఆంగ్ల భాష అవసరమే కాని, మాతృభాషను వెనక్కి నెట్టేయడంఅన్యాయం.ఆంగ్లభాషను నేర్చుకోవడంఅంటే మాతృ భాషనునిర్లక్ష్యం చేయడంకాదు. ఆంగ్లభాష అవసరం అన్నంత మాత్రాన మాతృభాషను విస్మరించడం కాదు. మాతృభాషకు దూరమైతే మన మూలాలను మర్చిపోయినవాళ్లమవుతాం. మాతృభాషను వదిలేయడం అంటే వేలసంవత్సరాల విజ్ఞానాన్ని వదిలేసినట్లే.అందుకే మన తెలుగుభాషను చెక్కు చెదరకుండాసుభిక్షంగా ఉండేటట్లు చూసుకోవాల్సిన బాధ్యతమనదే. ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వసంస్థలలోనూ మాతృ భాషలోచదువుకున్న విద్యార్థులకు ఉపాధిఅవకాశాలుకల్పిస్తే, విద్యార్థులకు మాతృభాష పట్ల మక్కువ ఏర్పడుతుంది. ఇలా జరగాలంటే రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు రావాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### ఎంప్లాయి ఫ్రెండ్లీ

రెండువేల పంతొమ్మిదిలో అధికారం చేపట్టాక ముఖ్యమంత్రితొలిసారి సచివాలయ సందర్శన సందర్భాన తమది'ఎంప్లాయి ఫ్రెండ్లీ' ప్రభుత్వమని ప్రకటించారు. అయితే పోనుపోను ఉద్యోగుల ఎడల సర్కారు ధోరణి 'స్నేహపూర్వకం'నుంచిదూరం జరిగిందనడానికి మూడున్నరేళ్లలో ఎన్నో ఉదంతాలు కనిపిస్తున్నాయి. నెలలో మూడవ వారంలో కూడా అందరికీ జీతాలు, పింఛన్లు పడే పరిస్థితి లేదు. కాంట్రాక్టు, ఔట్‌సోర్స్ సిబ్బందికి చాలా విభాగాల్లో నెలల తరబడి వేతనాలు పెండింగ్ ఉంటున్నాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### కాలదోషం పట్టిన దిశ చట్టం?

రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, అఘాయిత్యాలు సమర్థవంతంగా అరికట్టడానికి 2019లో దిశ చట్టాన్ని రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపించారు. ఆ చట్టంలో అనేక లోపాలు కేంద్ర న్యాయశాఖ గుర్తించి లోపాలు సరిచేసి బిల్లును మరోసారి పంపించమన్నారు. ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలు గడిచినా ఆ బిల్లు చట్టంగా తీసుకురావడానికి ఎటువంటి ప్రయత్నం చేయలేదన్నట్లు అవగతం అవుతుంది. పాలకుల మాటలు, ప్రగల్భాలు తప్పితే ఆచరణలో, మహిళలకు రక్షణ కల్పించడంలో పూర్తిగా వైఫల్యం చెందారు అని చెప్పడానికి దిశ చట్టం ఓ ఉదాహరణ.

-జి.భారతీదేవి, ఏలూరు

### కౌలు రైతుకు రైతుబంధు ఇవ్వాలి

అన్నదాతలకు రైతుబంధు,బీమా అందిస్తూ తెలంగాణ సర్కారు దేశంలోఆదర్శంగా నిలుస్తోంది.బంధుబీమాతో రైతాంగ సంక్షేమానికి,వ్యవసాయ ప్రగతికి సిఎంకెసిఆర్ బాటలు వేస్తున్నారు. ఈరైతుబంధును కౌలురైతులకు వర్తింపచేయకపోవడం మాత్రం బాధాకరం.వీళ్లందరికి బంధు, బీమా సైతం అందించేలా ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలి. అసలు రైతుల మాదిరిగానే వీరూ పెట్టుబడి పెట్టి, కౌలు చెల్లిస్తూ సాగు చేస్తున్నారు. దిగుబడిలో లాభనష్టాలు భరిస్తున్నారు. రెండు విధాల వ్యయం వెచ్చిస్తున్నాపెట్టుబడి సాయానికి నోచుకోవడంలేదు. సామాన్య, పెద్ద రైతులు మాత్రం కేవలం పెట్టుబడితో మాత్రమే వ్యవసాయం చేస్తూ వేలల్లో బంధుసొమ్ము పొందుతున్నారు. ఎనిమిది ఎకరాలకుపైగా భూమి ఉన్న వారిని రైతుబంధు నుంచి పూర్తిగా తొలగించాలి. వాళ్లస్థానంలో కౌలు రైతులను నూతనంగా చేర్చి పథకం వర్తింపచేయాలి.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### పాల ధరలు తగ్గేదెలా?

అమూల్ రాకతో రాష్ట్రానికి మేలు జరిగినట్లు మంత్రి విశ్లేషణ హాస్యాస్పదంగా ఉంది. రాష్ట్రాల్లో సహకార డైరీలకు ప్రభుత్వం తోడ్పాటు అందించవల్సిందిపోయి పరాయి రాష్ట్రానికి చెందిన అమూల్‌కు రాష్ట్రసహకార డైరీలఆస్తులు అప్పచెప్పడం దుర్మార్గం.పాడి రైతులకు చేసిన వాగ్దానం విస్మరించి అమూల్ రాకతో రైతులకు లాభం చేకూరినట్లు తప్పుడు వాదన చేయడం సిగ్గుచేటు.అటు వినియోగదారులకు కూడా ఒనగూరిన ప్రయోజనం శూన్యం. గత మూడు సంవత్సరాల్లో రాష్ట్రంలో పాల ధరలు ముప్పైశాతంపెరిగాయి.ప్రభుత్వ యాంత్రాంగంఅంతా అమూల్ సేవలో తరించడం, పాలకులు సమర్థించుకోవడం సిగ్గుచేటు. ఇంతవరకు రాష్ట్రంలో అమూల్ పెట్టుబడి చిల్లిగవ్వలేదు. అయిదు వందల కోట్లు పెట్టుబడి పెట్టడానికి ముందుకు వచ్చిందని మంత్రి అబద్దాలు చెప్పడం తగదు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### వీరిలో మార్పు రాదా!

కాంగ్రెస్‌పార్టీలో సీనియర్లుగా చెలామణి అవుతున్న నాయకులు చాలా మంది ఉన్నారు. వీరి నాయకత్వంలోనే 2014,2018 ఎన్నికలను ఎదుర్కొంది కాంగ్రెస్‌పార్టీ. రెండు సార్లూ పార్టీతో పాటుపోటీ చేసిన సీనియర్లూ ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత జరిగిన కొన్ని ఎన్నికల్లోను పార్టీఓడిపోయింది. ఏ ఎన్నికల్లోనూ పార్టీని గెలిపించలేకపోయిన సీనియర్ నాయకులు 2023 ఎన్నికల్లోనూ పార్టీ ఓడిపోయే పరిస్థితులను సృష్టిస్తున్నారు.

-మిథునం, హైదరాబాద్

# రైతన్నలకు గిట్టుబాటు ధర లభించేనా?

ఇతర రంగాలు పుంజుకున్నంతగా వ్యవసాయ రంగం పుంజుకోకపోవడం ఆందోళన కలిగించే అంశం. అధిక మొత్తంలో పండిన పంటను రైతులు నిలువ చేయడానికి అనుకూలంగా గిడ్డంగులు లేనందున, ఒకవేళ ఉన్నా వాటి రోజువారీ నిర్వహణ ఖర్చులు వ్యయ ప్రయాసలతో కూడుకున్నవి కాబట్టి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలే ధాన్యం కొనుగోలు చేయాలి. రైతులు పండించిన తమ పంటలను అమ్మడానికి ముందు కనీస మద్దతు ధర హామీ లభించినట్లయితే నష్టానికి అమ్ముకోవలసిన అవసరం ఉండదు. వ్యవసాయం అనేది రైతు కష్టంగా భావించకుండా ఇష్టంతో చేసే పరిస్థితులు ప్రభుత్వాలు కల్పించినప్పుడు మాత్రమే ప్రకృతి వైపరీత్యాలు ఎదురైనా కూడా అప్పు చేసైనా సరే వ్యవసాయం కొనసాగిస్తూ, ఆర్థికంగా లాభ సాటిగా లేకున్నా ప్రజలందరికీ ఆహారాన్నందిస్తూ తాను కూడా తిండికి లోటు లేకుండా జీవించగలుగుతాడు.

నరేందర్ రాచమల్ల

వ్యవసాయం చరిత్ర మానవ చరిత్రలోనే అతిపెద్ద అంశం. ప్రపంచవ్యాప్తంగా సామాజిక, ఆర్థిక ప్రగతిలో వ్యవసాయ అభివృద్ధి ఒక కీలకమైన అంశం కూడా. మన భారతదేశం వ్యవసాయాధారిత దేశం. భారత ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ రంగం కీలక పాత్ర పోషిస్తోంది. ఒక విధంగా చెప్పాలంటే వ్యవసాయం లేకపోతే మానవ మనుగడ లేనేలేదు. అయితే గత చరిత్రను ఆధారంగా చేసుకొని, మన పూర్వీకుల అనుభవాలను నెమరవేసుకుంటూ ఆనందంగా జీవితం గడపడానికి ఉత్సవాలను చేసుకోవడం పరంపరగా కొనసాగుతూవస్తోంది. మన సంప్రదాయాలను, సంస్కృతిని కాపాడుకునేందుకే ఈ పండగలు జరుపుకుంటాం. సాధారణంగా ఏదైన ఒక దినోత్సవాన్ని జరుపుకునేటప్పుడు ప్రత్యేకంగా వాళ్ల కోసం ఆలోచించి మన బాధ్యతను గుర్తుచేసుకోవడం పరిపాటి. నేల తల్లిని నమ్ముకొని పలు రకాల ప్రతికూల పరిస్థితులను తట్టుకుంటూ ఆరుగాలం శ్రమించి పంటలు పడించి దేశ ఆర్థిక వ్యవస్థలో కీలకపాత్ర పోషించే రైతులందరికి ప్రతి ఒక్కరు రుణపడి ఉండాల్సిన సందర్భం. ఎందుకంటే రైతులే దేశ సంపదకు వెన్నెముక కాబట్టి. మనదేశ జనాభాలో 50 శాతం పైగా వ్యవసాయ రంగం మీద ఆధారపడి జీవిస్తున్నారు. ఒకానొక సమయంలో ఇంతటి కీలకమైన వ్యవసాయరంగం సంక్షోభంలో ఉండి వ్యవసాయం రైతన్నకు గిట్టుబాటు కాకపోవడం, రుతుపవన ఆధారిత దేశమైన మన భారతదేశంలో తొలిదశలో నిర్మించిన ప్రాజెక్టులు రైతులకు మేలు చేసినా నదులపై పెరిగిన ఆనకట్టలు, తగ్గిన నదీజలాల ప్రభావంతో రైతాంగం నీటి చుక్కలకోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొనడం, ఒకటి,రెండు సంవత్సరాలు వరుసగా ప్రతికూల పరిస్థితులు ఎదురైతే రైతు కోలుకోని సందర్భం. ఆరుగాలం శ్రమించి పండించిన పంట సరిగా చేతికందక, అందిన పంటకు గిట్టుబాటు ధర లభించక, విద్యార్హతలు అంతగా లేని అమాయకత్వంతో నిండిన రైతులకు తమ డిమాండ్లను తెలియచెప్పే మార్గం కూడా తెలియని రైతన్నలను సంఘటిత పరిచి వారి తరపున నిలబడి జీవితకాలమంతా రైతు సమస్యలు, వ్యవసాయరంగ ఇబ్బందుల గురించి ఆలోచించి, రైతుల కోసం ప్రత్యేక ఉద్యమాలు నిర్మించి రైతుల మద్దతుతో సొంతంగా రాజకీయ పార్టీని ప్రారంభించి ఉత్తరప్రదేశ్‌లో శక్తివంతమైన నాయకుడిగా ఎదిగిన వ్యక్తి చౌదరి చరణ్‌సింగ్. 1977లో జనతాపార్టీ విజయంలో చరణ్‌సింగ్ పాత్ర చాలాకీలకం. దేశానికి ఉప ప్రధానిగా, ఆ తరువాత ఆరు నెలలపాటు ప్రధానిగా పనిచేసిన వీరు వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ఒకే ఒక బడ్జెట్. కాగా అది రైతుల కలల బడ్జెట్‌గా నిలిచిపోయింది. వ్యవసాయరంగానికి పెద్దపీట వేసిన బడ్జెట్ అది. మన దేశంలో రైతులకు కూడా ఒక ప్రత్యేక దినోత్సవం కావాలనుకున్నప్పుడు చౌదరి చరణ్‌సింగ్ అందుకు తగిన వ్యక్తి అని అప్పుడున్న కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ప్రతి సంవత్సరం డిసెంబరు 23 కిసాన్ దివస్‌గా జరుపుకుంటున్నాం. చరణ్‌సింగ్ 1987 మే 29న మరణించగా ఆయన సమాధికి 'కిసాన్ ఘాట్' అని నామకరణం గావించారు.దేశ సామాజిక, ఆర్థిక, అభివృద్ధిలో రైతులు పోషిస్తున్న పాత్ర గురించి ప్రజలందరికి తెలియచేయడమే రైతు దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం. రైతులకు వ్యవసాయంపై అవగాహన పెంచడం వ్యవసాయరంగంలో వస్తున్న నూతన విధానాలను



జాతీయ రైతు దినోత్సవం

తెలియచేయడం, తక్కువ పెట్టుబడులతో అధిక ఉత్పత్తిని సాధించేందుకు రూపొందించిన వైజ్ఞానిక వ్యవసాయం గురించి ప్రచారం చేయడం ముఖ్యమైన లక్ష్యంగా రైతులకు విస్తృత సేవలను అందించాల్సిన అవసరం మన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. రైతులకు అందించే రుణాలు, వ్యవసాయ ఉత్పత్తులు నిల్వ చేసే విధానం, వాటిని మార్కెటింగ్ చేసుకునే మెరుగైన మార్గాల మీద రైతులకు అవగాహన పెంపొందించడంతోపాటుగా సహకార వ్యవసాయ రంగం అవశ్యకతను కూడా తెలియచేయాల్సిన అవసరం ఉంది. హరిత విప్లవం వలన వ్యవసాయ ఉత్పత్తి పెరిగినప్పటికీ ఉత్పత్తుల్లో నాణ్యత తగ్గిపోయి వ్యవసాయానికి పెట్టుబడులు భారమైపోవడం, రుతుపవనాలు గతి తప్పడం,ప్రకృతిలో తరుచుగా సంభవిస్తుండే తుఫానులు, వర్షాభావ పరిస్థితులు, సాంప్రదాయ వ్యవసాయ విధానం, సహజ ఎరువులను వదిలి రసాయన ఎరువుల వినియోగానికి ప్రాముఖ్యతను ఇవ్వడంతో వ్యవసాయం గాడి తప్పినట్లయింది. మళ్లీ గాడిలో పడాలంటే వ్యవసాయరంగంలో ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులను గమనించి వాటిని మన రైతులకు అవసరమయ్యే విధంగా అమలు చేసే పథకాలకు రూపకల్పన చేయాల్సి ఉంది. ఇటువంటి అవసరాలను ప్రభుత్వానికి, ప్రభుత్వరంగ సంస్థలు, అధికార యంత్రాంగానికి గుర్తుచేసేందుకు రైతన్నల సేవలకు పునరంకితం అయ్యేందుకు ఈ రైతుల దినోత్సవం ఉపయోగపడుతుంది. రైతులకు అందించే రుణాలు, వ్యవసాయ ఉత్పత్తులు, నిలువ చేసే విధానం, పంటను మార్కెటింగ్ చేసే విధానంపై రైతులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలపై ఉంది. సహకార వ్యవసాయ రంగం అవశ్యకతను తెలియచేస్తూ రైతులందరూ ఒక వేదిక మీదికివచ్చి తన సమస్యలను చర్చించుకొని తమ డిమాండ్లను తెలియచేయడానికి ఇది ఒక అవకాశం. ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయఉత్పత్తిలో మన భారతదేశం తొలి ఐదుస్థానాల్లో ఉంటుంది. వ్యవసాయం దానితోపాటు ముడిపడి ఉన్న చేపలపెంపకం, అడవుల పెంపకంవంటివి కలిపి భారతదేశ జిడిపి 16.6శాతం అందిస్తున్నాయి. పనిచేసే వయసులో ఉన్నవారిలో 60శాతం వ్యవసాయం మీదే ఆధారపడుతున్నారు. అయినా క్రమంగా దేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం పాత్ర తగ్గుతూ ఉంది. ఇతర రంగాలు పుంజుకున్నంతగా వ్యవసాయ రంగం పుంజుకోకపోవడం ఆందోళన కలిగించే అంశం. అధిక మొత్తంలో పండిన పంటను రైతులు నిలువ చేయడానికి అనుకూలంగా గిడ్డంగులు లేనందున, ఒకవేళ ఉన్నా వాటి రోజువారీ నిర్వహణ ఖర్చులు వ్యయ ప్రయాసలతో కూడుకున్నవి కాబట్టి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలే ధాన్యం కొనుగోలు చేయాలి. రైతులు పండించిన తమ పంటలను అమ్మడానికి ముందు కనీస మద్దతు ధర హామీ లభించినట్లయితే నష్టానికి అమ్ముకోవలసిన అవసరం ఉండదు. వ్యవసాయం అనేది రైతు కష్టంగా భావించకుండా ఇష్టంతో చేసే పరిస్థితులు ప్రభుత్వాలు కల్పించినప్పుడు మాత్రమే ప్రకృతి వైపరీత్యాలు ఎదురైనా కూడా అప్పు చేసైనా సరే వ్యవసాయం కొనసాగిస్తూ, ఆర్థికంగా లాభసాటిగా లేకున్నా ప్రజలందరికీ ఆహారాన్నందిస్తూ తాను కూడా తిండికి లోటు లేకుండా జీవించగలుగుతాడు. చైనా అమెరికాలో కంటే మనదేశంలోనే ఎక్కువ విస్తీర్ణంలో పంటలు పండే భూమి ఉంది. రైతుల సంక్షేమం విషయంలో మాత్రం ప్రపంచ దేశాలతో పోల్చినప్పుడు మనదేశం వెనుకబడి ఉండకుండా స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను చట్టబద్ధతతో అమలు చేసి రైతులకు మేలు జరిగేలా చూడాలి. ఇప్పటికి మనదేశంలో 23రకాల పంటలకే కనీసమద్దతు ధర లభిస్తోంది. అలా కాకుండా దేశంలో పండించే ప్రతి పంటకు స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం కనీస మద్దతు ధర ప్రకటించి మన ప్రభుత్వాలు రైతన్నకు భరోసాను ఇవ్వాల్సిన అవసరం ఉంది. ●

# ఇంకా జ్ఞానోదయం కాని పాకిస్థాన్!

కనుమ ఎల్లారెడ్డి

పాకిస్థాన్‌కు భారత్‌తో పోరు సల్పాలని చాలా ఉబలాటంగా ఉన్నట్లు ఉంది. ఇప్పటికే భారత్‌తో పలుమార్లు చావు దెబ్బతిన్నా పాక్‌కు జ్ఞానోదయం కాలేదు. ఉగ్రదేశమని పలు దేశాలు నిందిస్తున్నా అవేమీ పట్టించుకోకుండా ఇష్టం వచ్చినట్లు భారత్‌పై ఆవాకు చెవాకులు పెడుతోంది. ఇటీవలే భారత ప్రధాని పై పాక్ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో జర్దారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దానికి తగ్గట్టుగా ఆ దేశ మంత్రి హాజియా మారి భారత్‌తో అణు యుద్ధానికి సిద్ధమని భారత్ అందుకు సిద్ధంగా ఉండాలని ఓపనికి మాలిన హెచ్చరికచేసింది. అసలు పాక్‌కు బుద్ధి,జ్ఞానం ఉందా! అనిపిస్తోంది.అణు యుద్ధం అంటే పాక్ ఏమనుకుంటుందో అర్థం కావడం లేదు. యుద్ధం అంటే అది పసిపిల్లలు ఆడుకునే ఆట అనుకుంటున్నారు కాబోలు. భారత్‌తో యుద్ధానికి అంత ఉబలాటమే ఉంటే రండి తేల్చుకుందాం అనే ధోరణిలో భారత్ కూడా స్పష్టమైన సమాధానం ఇవ్వాలి.అణుయుద్ధం సంభవిస్తే భూమి మీద ఏ జీవరాశి మనుగడ సాధించలేదు. ప్రస్తుత యుగం యుద్ధాలది కాదు. శాంతికి బాటలు వేయాలి.శాంతితో దేశాలు ముందుకు నడవాలి. శాంతితో లక్ష్యం సాధించాలి అనే మిషతో భారత్ ఉంది. భారత్ ఎప్పుడూ పాక్ మాదిరి రెచ్చగొట్టే ధోరణిలో మాట్లాడదు.భారత్ చేతిలో చావుదెబ్బలు తిన్నా పాక్‌కు బుద్ధివచ్చినట్లు లేదు. వారు చేసిన వ్యాఖ్యలు మతి భ్రమించేవిగా ఉన్నాయి. భారత ప్రధానిని కసాయి అని సంబోధించడం సహించరానిది. ఒక దేశ ప్రధానిని అలా అనటం పాక్‌కు తగదు. దీనిపై వారిరువురు క్షమాపణలు చెప్పాల్సిందే. ఇప్పటికే రష్యా, ఉక్రెయిన్ యుద్ధం వల్ల ప్రపంచం ప్రమాదంలో పడింది.ఒకవైపు కొవిడ్‌తో యుద్ధం చేసి, ప్రపంచ దేశాలు ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న తరుణం పాక్ అహంకార పూరిత వ్యాఖ్యలు చేయడం సబబుగా లేదు. భారత్ ప్రధానిని ఒసామా బిన్‌లాడెన్‌తో పోల్చి వ్యాఖ్యలు చేయడం భారతీయులకు ఆగ్రహం తెప్పించింది. లాడెన్‌కు పాక్




ఆశ్రయం ఇచ్చింది నిజం కాదా! దానికి పాక్ భారీ మూల్యమే చెల్లించుకుందని జైశంకర్ వ్యాఖ్యానిస్తే, భారత్‌తో యుద్ధానికి మేము ఎల్లవేళలా సిద్ధమేనని భుట్టో, హాజియా వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. భారత్ దాడి చేస్తే ప్రతి దాడి తప్పదని ధీటుగా పాక్ ఎదుర్కొంటుందని హాజియా పేర్కొనడం చూస్తే భారత్ అందించే శాంతి పాక్‌కు చేదుగా అనిపించిదేమో! ఇప్పటికిప్పుడు పాక్, భారత్ యుద్ధం వస్తే విశ్వం చిత్రమే మారిపోతుంది. ఎందుకంటే రెండు దేశాలకు భయంకరమైన అణుబాంబులు ఉన్నాయి.ఇకవేళ అణుయుద్ధమే జరిగితే ఇరుదేశాలకు నష్టమే.మాకు చైనా, ఉత్తరకొరియా అండ ఉంటుంది అని పాక్ నమ్ముతోంది. ఆ దేశాల నుంచి భారీ ఆయుధాలు,మందుగుండు సామాగ్రి పాక్‌కు చేరవచ్చు. ఇక్కడ ఏ మాత్రం భయం, ఆందోళన చెందనవసరం లేదు. పాక్‌కు తగిన శాస్తి జరుగుతుంది. ఎన్నో అంతర్జాతీయ వేదికలపై పాక్ తెస్తున్న కశ్మీరు అంశం భారత్ తీవ్రంగా నిరసించింది. కశ్మీర్ విషయం చర్చల ద్వారానే సాధ్యం. అణు యుద్ధాలతో కాదు. అసలు అణు యుద్ధమే ఓ భయంకరమైన రూపం. మరి ఏమి ఆశించి భుట్టో, హాజియా ఈ ప్రకటన చేశారో అర్థం కావడం లేదు. ప్రపంచం ఇప్పుడు రష్యా, ఉక్రెయిన్ యుద్ధంతో ఎంతో నష్టపోయింది.ఇదిలా ఉంటే దక్షిణ ఆసియాలో ఉన్న రెండు పొరుగుదేశాలు.యుద్ధానికి కాలు దువ్వుతున్న సమయం.పాక్ రెచ్చగొట్టే సమయం మంచిదికాదు. ఈసారి యుద్ధమే వస్తే భారత్, పాక్‌ను నామరూపాలు లేకుండా చేస్తుంది. పాక్ చేసే వితండవాదం అలా ఉంది మరి, రెచ్చగొట్టే ధోరణులతో పాక్ మాట్లాడుతోంది. భారత్ ఎంత సంయమనం పాటిస్తున్నా పాక్ అది అలుసుగా చేసుకుని రెచ్చిపోతోంది. అనవసరమైన సొల్లు మాటలు మాట్లాడక, దేశాల మధ్య ఐక్యతా, సహకారం, అభివృద్ధి గురించి మాట్లాడితే మేలు. దానికి భారత్ సహాయ సహకారాలు అందిస్తుంది.విశ్వయవనికలో 'శాంతి దేశమని ఏ దేశానికి లేని పేరు భారత్ సొంతం' ఇప్పటికైనా కళ్లు తెరచి మాట్లాడండి. యుద్ధం అంటే ఆట కాదు. అది దేశాలను తొక్కేస్తుంది. పౌరుల చీదరింపులకు గురిస్తుంది. ●

# బహుముఖ ప్రజ్ఞాశాలి మన పివి



రమాప్రసాద్ ఆదిభట్ల

రాజకీయ వ్యవస్థల కంటే దేశం పెద్దదని నమ్మే దేశభక్తి గల రాజ నీతిజ్ఞుడు పి.వి నరసింహారావు అని కొనియాడేరు మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కాలం. భారత అణు కార్యక్రమానికి నిజమైన పితామహుడు పి.వి. 'ఢిల్లీకి ప్రభువైనా తల్లికి బిడ్డే' ఈ వాక్యం వినగానే టక్కున మాజీ ప్రధాని పివి గుర్తొస్తారు. ఈ వాక్యంలో పివి ముద్ర కనిపిస్తుంది. నిండైన వ్యక్తిత్వం, ఔచిత్యం, వృత్తిధర్మం పట్ల ఆయనకున్న నిబద్ధత, భాష మీద పట్టు, విలువల పట్ల ఉండే అభినివేశం, నమ్రత, మాటకారితనం, స్వచ్ఛమైన నిజాయితీ వగైరా గొప్ప లక్షణాలన్నీ పివిలో నిబిడీకృతమై ఉన్నాయి. పాములపర్తి వెంకట నరసింహారావు బహుభాషా కోవిదులు. రాజకీయ దురంధరుడు. స్వామిభక్తి పరాయణులు. తొణకని బెణకని లోతు మనిషి, స్థితప్రజ్ఞతకు మరో పేరు. నిరాడంబరుడు. నిగర్వి. తన బలాలు బలహీనతలు తెలిసిన మేధావి. తనకంటూ ఓ వర్గం లేకపోయినా, ఆ బలహీనతనే బలంగా చేసుకున్న నేత. వివాదరహితుడు. అధిష్టానం ఏ బాధ్యతను అప్పగిస్తే ఆ బాధ్యతను సమర్థవంతంగా చేసి చూపిన ప్రతిభాశీలి. అందుకే ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ ఇద్దరూ ఆయనకు అంతటి విలువను, గౌరవాన్ని ప్రాముఖ్యతను ఇచ్చేరు. 1991లో రాజీవ్ గాంధీ ఎన్నికల ప్రచారానికి హైదరాబాద్ వచ్చినప్పుడు పివి సాబ్‌ని రాష్ట్రపతిగా అత్యున్నత స్థానంలో చూడాలనేది నా కోరిక అని, పివి గారి పెద్ద అబ్బాయి రంగారావుతో, రాజీవ్ ఏకాంతంగా అన్నారని, అప్పటిలో పత్రికలలో వార్తలొచ్చాయి.పివి గారికి అధిష్టానం దగ్గర ఉన్న స్థాయికి, గౌరవానికి నిదర్శనంగా దీనిని చెప్పుకోవచ్చు. ఇందిరా రాజీవుల మరణాంతరం ఇటు కాంగ్రెస్ పార్టీ, అటుప్రభుత్వ బాధ్యతలను రెండింటినీ, సమర్థవంతంగా నిర్వహించడంలో, నిర్ణయాలు తీసుకోవడంలోనూ ఆయన నాయకత్వ పటిమ కనిపిస్తుంది. ఆయన సమర్థతకు ఉన్న మరో కోణం ద్యోతకమవుతుంది. వ్యూహాలు ఎత్తుగడలు వేయడంలో బహు నేర్పరి పివి. అందుకే అపర చాణక్యుడు అని అనేవారు పివిని. మైనార్టీ ప్రభుత్వాన్ని కూడా ఐదేళ్ల సమర్థవంతంగా నడిపిన ప్రతిభావంతుడు. దివాలా తీసిన ఆర్థిక వ్యవస్థను సంస్కరణల పథంతో గాడినపెట్టి, భారత్‌ను అభివృద్ధిపథంలో నిలపడంలో పివిని చారిత్రక విజయుడుగా చెప్పవచ్చు. ఈవిషయంలో దేశ ప్రజలందరం పివి గారికి ఎంతో రుణపడి ఉన్నాం. కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ ఓ సభలో తన 'వేయి పడగలు'ను హిందీలో అనువాదం చేసేందుకు చాలామంది అడుగుతున్నారని, అనువాదం చేసేందుకు అవసరమైన అన్ని సామర్థ్యాలు ఒక్క పివి మహాశయునికే ఉన్నాయని,అందుకే నేను నిరీక్షిస్తూ ఉన్నాననీ చెప్పేరు.విశ్వనాథవారు పివిని అంత గొప్పగా ప్రశంసించేరంటే



నేడు పివి నరసింహారావు వర్ధంతి

పివి సమర్థతను వేరే చెప్ప క్కర్లేదు.తర్వాతి కాలంలో'సహస్ర ఫణ్' పేరిట 'వేయి పడగలు'ని హిందీలో ధీటుగా పివి అనువదించేరు. విశ్వనాథ పివి మీద పెట్టుకున్న నమ్మకం వమ్ము కాలేదని ఆ అనువాదం చదివిన అందరికీతెలిసే విషయమే.అంతటి రచనా ప్రావీణ్యం, హిందీ భాషమీద పివి కున్న పట్టు అర్థంఅవుతుంది. దటీజ్ పివి.ప్రముఖ కవయిత్రి'జయప్రభ' కవిత్వాన్ని ఏ మాత్రం బిగి,వాడి తగ్గకుండా, ఆంగ్లంలోకి అనువదించేరు పివి. ఓసారి తెలుగుభాష చచ్చిపోకుండా ఉండాలంటే మనం ఏం చేయాలి?అనే ఓ భాషాభిమాని ఆవేదనకు 'మనం ఏదో చేయాల్సి నంతటి బలహీనమైనది కాదు తెలుగుభాష. దానంతట అదే బతికి బట్టకట్టగలిగే ఛావ తెలుగు భాషకు ఉంది అన్నారు పివి. మరో సందర్భంలో హైదరాబాద్‌లో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులతో ఓ ఆరడుగుల అందమైన ఆకారం బేగంపేటలో విమానం దిగు తూనే చిరునవ్వుతో చేయి ఊపగానే ఓట్లు జలజలా రాలే రోజులు పోయేయి' అంటూ రాజీవ్ లాంటి ప్రజాకర్షక చరిష్మా గలవారు లేరని పరోక్షంగా చెప్పేరు పివి. ఇప్పుడు మనం పనులు చేసి సత్తా చూపాల్సిందే అనే చేదు నిజాన్ని, చాలా అందంగా చెప్పిన ఘనత పివిది. ప్రజలను మాటలతో ఊపి, ఉగ్రాతలూగించే ఉపన్యాసకులు కారు పివి. విషయాన్ని అందరికీ అర్థమయ్యేలా సూటిగా చెప్పుతారు. ఓసారి రాయలసీమలో ఎన్నికల బహిరంగ సభలో మాట్లాడుతూ శీతాకాలంలో చలి దంచి కొడుతుంటుంది. రాత్రి పడుకుని దుప్పటి కప్పుకుంటారు.తలమీద కప్పుకుంటే కాళ్లు చలిలో ఉండిపోతాయి. కాళ్లకు బాగా కప్పుకుంటే చలిలో తల ఉండిపోతుంది. అప్పుడు నువ్వు ఏం చేస్తావు?దుప్పటి చాలని భాగాన్ని, పక్కనున్న తుండుగుడ్డతో కప్పుకుంటావు అవునా?మనం తెస్తున్న,మనం చేస్తున్న అప్పులు కూడా అలాం టివే. మన అవసరం తీర్చుకోవడానికి నువ్వు వాడే తుండు గుడ్డ లాంటివే.సరళంగా అతి క్లిష్టమైన ఆర్థిక విషయాలను కూడా వారిజీవితాలలో వాళ్లఅనుభవించే ఉదాహరణలతో గ్రామీణ ప్రజలకు కూడా అర్థమయ్యే రీతిన చెప్పేరు పివి. అంతేకాకుండా నువ్వు వెళ్లబోయే తోవ,బలమైన బండలతో వెళ్లేందుకు కష్టంగాఉందనుకో. ఏం చేస్తావు? కొన్ని సులువైన పద్ధతులను ఆచరించి తోవను సరి చేసుకుంటావు అవునా? ఇప్పుడు మనం చేసిన ఆర్థిక సరళీకరణ సంస్కరణలు కూడా అంతే. అని చెప్పడం ఒక్క పివికే సాధ్య మేమో!ఆధునిక టెక్నాలజీని స్వాగతించే హృదయం పివిది. 17 భాషలలో ప్రావీణ్యంతోపాటు, ఆ రోజులలోనే కోబాల్, బేసిక్, యునీక్స్ లాంటి కంప్యూటర్ మెషీన్ లాంగ్వేజ్‌లలో ప్రావీణ్యం ఉండే పాతతరం నేత బహుషా పివి ఒక్కరేఏమో! కంప్యూటర్ వాడకంలో ముందంజలోఉంటూనే, తనని తాను కంప్యూటర్ ఓల్డుమెన్‌గా చెప్పుకుని సంబరపడేవారు పివి. చరమాంకంలో కోర్టు కేసులనే కారు మేఘాలలో చిక్కుకున్నా అన్ని కేసుల్లోను నిష్కళంకితులుగా పివి బయటపడ్డారు. అపురూపమైన సేవలెన్నిటినో కాంగ్రెసు పార్టీకి చేసిన పివిని కాంగ్రెస్ ఆయన కష్టకాలంలో నిర్లక్ష్యం చేయడం నిజంగా శోచనీయం. అలాగే అధికార పార్టీ సభ్యులకే సాధారణంగా కేటాయించే కేబినెట్ హోదా కలిగిన 'లేబర్ స్టాండర్స్ అండ్ ఇంటర్నేషనల్ ట్రేడ్ కమిషన్' ఛైర్మన్‌గా ప్రతిపక్ష పార్టీ సభ్యుడు సుబ్రహ్మణ్య స్వామిని నియమించేరు పివి. నిజానికి ప్రతిపక్ష పార్టీ సభ్యుడికి కేబినెట్ హోదా పదవిని కట్టబెట్టిన ఏకైక ఉదాహరణ ఇదొక్కటే. దటీజ్ పివి నరసింహారావు. అంతేకాకుండా భారతదేశ ఉత్తమ ప్రధానులలో పివి కూడా ఒకరని ఢంకాపథంగా చెప్పొచ్చు. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

## ప్రపంచదేశాల్లో పెరుగుతున్న మహమ్మారి వైరస్

# 65.98 కోట్లకు పెరిగిన బాధితులు

# 66.78 లక్షలకు చేరిన మృతులు

**జెనీవా, డిసెంబరు 22:** ప్రపంచదేశాల్లో కరోనా విజృంభిస్తున్నట్లు ఆధారాలు ఎక్కువకనిపిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా గురువారం నాటికి 65.98 కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.78 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 63.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.04 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.19 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.75 లక్షలమందిచనిపోయారు. మరో 7814 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.57 కోట్లకుపైగా నమోదుకాగా మరో 42.85 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.08 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.75 లక్షలమంది చనిపోయారు. మరో 9342 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. రికవరీలు 11.56 కోట్లకుపైగా నమోదుకాగా మరో 35.73 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20.45 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 15.07 లక్షలమందిచనిపోయారు. మరో 10,017 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.26 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.04కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతూ ఆసుపత్రుల్లో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.63 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.39 లక్షలమంది చనిపోయారు. మరో 10,195 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.39 కోట్లకుపైగా నమోదుకాగా మరో 11.03లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు.

ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,321 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,43,689 మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఇక 19 ద్వీపకల్ప దేశా ల్లో మొత్తం 1.34 కోట్లమందికి పైగా బాధితులుంటే వారిలో 23,012 మంది చనిపోయారు. రికవరీలు 1.28 కోట్లవరకూ ఉన్నాయి. మరో 5,62,753 మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తూ ఆసుపత్రుల్లో చికిత్సలు పొందుతున్నారు.

# చైనాతో వాణిజ్య యుద్ధం మనకే నష్టం

## పనగారియా





వల్ల మనకే నష్టమని నీతి ఆయోగ్ మాజీ వైస్ ఛైర్మన్ అరవింద్ పనగారియా తెలిపారు. ఈ తరుణంలో అలాంటి నిర్ణయం తీసుకుంటే భారత ఆర్థిక వృద్ధి పణంగా పెట్టినట్లే అవుతుందని హెచ్చరించారు. దానికి బదులుగా భారత్ ఐరోపా సమాఖ్య, యుకేతో స్వేచ్ఛావాణిజ్య యుద్ధం అంటే మనం మన ఆర్థిక వృద్ధిని త్యాగ చేసినట్లే. ఆర్థికపరంగా చూస్తే అలాంటి నిర్ణయం పూర్తిగా అవివేకమైన చర్య. సరిహద్దుల్లో చొరబాట్లకు ప్రతీకారంగా చైనాను వాణిజ్యపరమైన ఆంక్షలతో శిక్షించాలని చాలా మంది అభిప్రాయపడుతున్నారు. అలా చేస్తే ఆ దేశం ఊరికే కూర్చోదు. అమెరికా వంటి అగ్రదేశాలు ఆంక్షలు విధించినప్పుడు దాని స్పందన ఎలా ఉంటుందో ప్రపంచానికి చాటిచెప్పింది. రష్యాపై ఆంక్షలు విధించినందుకు ఐరోపా సమాఖ్య భారీ మూల్యమే చెల్లించు కుంటోంది అని పనగరియా అన్నారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్ సెక్టార్‌లో వాస్తవాధీన రేఖ వెంట డిసెంబరు 9న భారత్-చైనా సైనికుల మధ్య ఘర్షణ తలెత్తిన విషయం విదితమే. ఈ ఘటనలో భారత సైనికులకు స్వల్ప గాయాలయ్యాయి. గతంలో గల్వాన్ లోయలోనూ ఈ తరహా ఘటన జరిగిన విషయం విదితమే. అప్పుడు భారత జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. ఈ పరిణామాల నేపథ్యంలో చైనాతో వాణిజ్య సంబంధాల్ని వదులుకోవాలని, ఆ దేశ ఉత్పత్తుల్ని నిషేధించాలన్న డిమాండ్ పలు వర్గాల నుంచి వినిపిస్తోంది. ఈ నేపథ్యంలోనే దాని పర్యవసానాలు ఎలా ఉంటాయో పనగరియా వివరించారు. ఇరు దేశాలు వాణిజ్య యుద్ధానికి దిగితే నష్టం భారత్‌కే అధికంగా ఉంటుందని పనగరియా అన్నారు. చైనా ఆర్థిక వ్యవస్థ 17 లక్షల కోట్ల డాలర్లనీ, అదే భారత ఆర్థిక వ్యవస్థ మూడు లక్షల కోట్ల డాలర్లని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో చైనాపై భారత్ విధించే ఆంక్షల కంటే భారత్‌పై చైనా విధించే ఆంక్షల ప్రభావమే తీవ్రంగా ఉంటుందని తెలిపారు. పైగా అమెరికా వంటి పెద్ద దేశమే, చైనా, రష్యాపై విధించిన ఆంక్షల నుంచి పెద్దగా ఫలితం పొందలేదని పేర్కొన్నారు. ఈ యేడాది ఏప్రిల్-అక్టోబర్ మధ్య చైనాతో భారత వాణిజ్య లోటు 51.5 బిలియన్ డాలర్లు. ఎగుమతులు 60.27 బిలియన్ డాలర్లు. దీనిపై వివరణ ఇస్తూ, భారత్ దిగుమతి చేసుకునే చాలా వస్తువుల్ని చైనాయే అత్యంత తక్కువ ధరకు ఇస్తోందని పనగరియా అన్నారు. అదే భారత్ ఎగుమతులకు మాత్రం చైనా సరైన ధరను ఇవ్వడం లేదని పేర్కొన్నారు. దీంతో ఆయా వస్తువులను అమెరికా వంటి ఇతర వాణిజ్య భాగస్వామ్య దేశాలకు సరఫరా చేస్తున్నామన్నారు. అయితే చైనాతో వాణిజ్య లోటు, అమెరికాతో మిగులు వల్ల ఆందోళన చెందాల్సిన అవసరం ఏమీ లేదన్నారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 185, ఒకరు మృతి

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,76,515

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్22:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 185 కేసులు నమోదయ్యాయి. ఒకరు మృతి. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,76,515కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,42,432 మంది కోలుకోగా 3402మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,681కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,398కి చేరగా, 79,87,851 మంది వరకు కోలుకున్నారు. 1,48,412 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,27,819కి చేరింది. అందులో 67,54,841మంది కోలుకున్నారు. 71,540 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,727కి చేరింది. అందులో 40,30,157మంది కోలుకున్నారు. 40,307మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితులు 35,94,328చేరువైనారు.

# భారత్ టెక్కీలు, నర్సులకు ఫిన్‌ల్యాండ్ రెడ్‌కార్పెట్

హెల్సింకి, డిసెంబరు 22: అభివృద్ధిచెందిన దేశం అయినా ఫిన్‌ల్యాండ్‌కు ఇపుడు కార్మికశక్తి కొరత ఎక్కువ ఎదురవుతోంది. దీనికోసం భారత్‌లోని సాంకేతిక పరిజ్ఞానం ఉన్న కార్మికులు, నర్సులను అత్యధికంగా నియమించుకునేందుకు సిద్ధం అవుతోంది. ఇందుకోసం ఫిన్‌లాండ్ ఉపాధి కల్పనశాఖ మంత్రి తూలా హాతైనెన్ భారత విదేశాంగశాఖతో వలస విధానంపై ఒప్పందంచేసుకుంది. 2030నాటికి విదేశీ విద్యార్థుల సంఖ్యను కూడా మూడురెట్లుపెంచుకునేందుకు యోచిస్తోంది. ఫిన్‌ల్యాండ్ ఆర్థిక వ్యవహారాల మంత్రి సమాచారం మేరకు కార్యికులు, సాంకేతిక వర్కర్లు, నర్సులను అత్యధికంగా తీసుకునేందుకు సిద్ధం అవుతోంది. టెక్నాలజి, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ(ఐసిటి)రంగంలోని వారికోసమే ఎక్కువ ఎదురుచూస్తోంది. వీరితోపాటు నర్సులను కూడా ఎక్కువశాతం తీసుకునేందుకు నిర్ణయించింది. భారత్‌లో ఇలాంటి మేధోసంపతి ఉన్న వర్కర్లు, కార్మికులు అత్యధికంగా ఉన్నారని అలాంటివారే ఫిన్‌లాండ్‌కు అవసరమని, వృత్తినిపుణులు, నైపుణ్యం ఉన్న సిబ్బంది మాకు ఎంతో అవసరం అని భారత్‌లో ఎక్కువశాతం ఉపాధి కోసం ఎదురుచూస్తున్న యువతకు ఫిన్‌ల్యాండ్ స్వర్గధామంగా మారుతున్నదని ఆమంత్రి హాతైనెన్ పేర్కొన్నారు. ఈమేరకు భారత విదేశాంగశాఖ సహాయ మంత్రి వి మురళీదరన్‌తో కలిసి జాయింట్ డిక్లరేషన్ ఇచ్చారు. అయితే వారికి పౌరసత్వంపై ఎలాంటి హామీ ఇవ్వలేదు. భారత్‌నుంచి వచ్చే మేధావులు, వృత్తినిపుణులు ఫిన్‌ల్యాండ్‌కు వస్తే ఇరువక్షాలకుమేలు జరుగుతుందని, వారికి నేర్చుకోవడం, చదువుకోవడం సంపాదించుకోవడం కూడా వీలవుతుందని అన్నారు. కార్మిక కొరతతో ఫిన్‌ల్యాండ్ ప్రభుత్వం ఇమ్మిగ్రెంట్ వర్క్ వీసాలను



రెట్టింపుచేసింది. ప్రస్తుతం 5.5 మిలియన్ల జనాభా ఉన్న ఫిన్‌ల్యాండ్‌లో 2.5 మిలియన్లమ ంది మాత్రమే ఉపాధిరంగంలో ఉన్నారు. అంతేకాకుండా రిటైర్‌మెంట్ వయసు కూడాపెరుగుతోంది. ఫిన్‌ల్యాండ్‌లోని 70శాతం కంపెనీలు ఇపుడు నిపుణులైన కార్మికుల కొరతతో ఉన్నాయి. ప్రభుత్వం ఆర్‌అండ్‌డివిభాగంలో దేశ జిడిపిలో నాలుగుశాతం వ్యయం చేయాలని నిర్ణయించింది. దీనివల్ల డేకేర్; విద్యా, హెల్త్‌కేర్ రంగాల్లోను ఎక్కువ ఉపాధి లభిస్తుంది. అంతేకాకుండా వారికి స్థానిక భాషల్లో బోధన కూడా ఉంటుంది. అలాగే పర్యాటకం, హాస్టళ్లు, రెస్టారెంట్ల రంగంలోకూడా నిపుణులైన సిబ్బంది అవసరమని ఆర్థిక వ్యవహారాలు ఉపాధి కల్పనమంత్రి హాతైనెన్ వెల్లడించారు.

ప్రస్తుతం ఫిన్‌ల్యాండ్‌లో 1500 మంది విద్యార్థులు, 15వేలమందికిపైగా భారతీయులు నివసిస్తున్నారు. ప్రభుత్వం ఈ వలస సిబ్బందిని 2030 నాటికి మూడురెట్లు పెంచుకోవాలని లక్ష్యంగా విధించినట్లు ఫిన్‌లాండ్‌మంత్రి తెలిపారు.



# రాజస్థాన్‌లో బిజెపి 'జన్ ఆక్రోశ్‌యాత్ర' తాత్కాలిక నిలిపివేత

## కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ

**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** ప్రపంచవ్యాప్తంగా కరోనా కేసులు రోజురోజుకు పెరుగుతున్న దృష్ట్యా రాజస్థాన్‌లో 'జన్ ఆక్రోశ్ యాత్ర'ను బిజెపి నిలిపేసిందని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్ గురువారం చెప్పారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రమైన రాజస్థాన్‌లో వచ్చే యేడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఈ నెల 1న రైతులు, ప్రభుత్వ సంబంధ సమస్యలపై అశోక్ గెహ్లాట్ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేందుకుగాను 'జన్ ఆక్రోశ్ యాత్ర'ను బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా ప్రారంభించారు. కొవిడ్ కేసులు పెరుగుతున్న కారణంగా రాజస్థాన్‌లో నిర్వహిస్తున్న 'జన్ ఆక్రోశ్ యాత్ర'ను బిజెపి తాత్కాలికంగా ఆపేసిందని అరుణ్‌సింగ్ అన్నారు. తమ పార్టీకి రాజకీయాల కన్నా ప్రజల బాగోగులే ముఖ్యమని, తమకు కూడా ప్రజల భద్రత, వారి ఆరోగ ్యమే ముఖ్యమని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా.. కాంగ్రెస్ చేస్తున్న భారత్ జోడో యాత్ర ఉదయం, సాయంత్రం వేళల్లో సాగించే నడక వంటిదని, అంతేకాకుండా ఆ పార్టీ రాజకీయాల కోసం ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నదని అరుణ్‌సింగ్ విమర్శించారు. రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర విషయానికి వస్తే అది ఓ ఫ్లాప్ షో అని ఆయన అన్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో చేసే నడక వంటిదే తప్ప మరేమి కాదని, కాంగ్రెస్ పార్టీ తమ చిల్లర మల్లర రాజకీయాల కోసం ప్రజానీకం జీవితాల్లో ఆడుకోవద్దని ఆయన అన్నారు. ప్రపంచవ్యాప్తంగా కొవిడ్ కేసులు పెరుగుతుండటంపై కేంద్ర వైద్య, ఆరోగ్య మంత్రి మన్‌సుఖ్ మాండవీయ కూడా గురువారం తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా అప్రమత్తంగా ఉండటంతోపాటు ప్రజలు మాస్కులు ధరించేలా వారి చైతన్యవంతం చేయాలి ్రందిగా కేంద్ర ఆరోగ్యమంత్రి మన్‌సుఖ్‌మాండవీయ రాష్ట్రాలను కోరారు. ముఖ్యమంత్రి త్వరలో రానున్న కొత్త సంవత్సర వేడుకలు, పర్వదినాల్లో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండటంతోపాటు మాస్కులు ధరించడం, చేతులను శానిటైర్లతో శుభ్రపరుచుకుంటూ ఉండాలని ఆయన అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతూ నిరంతరం కొవిడ్ కేసులు పెరుగుతున్న దృష్ట్యా దాని ప్రభావం వాస్తవంగా ప్రతి దేశంపైనా ఉంటుంని కేంద్రమంత్రి లోక్‌సభలో ఓ ప్రకటన చేశారు.

ఇదిలా ఉండగా ప్రపంచవ్యాప్తగా రోజుకు 5.87 లక్షల మంది కరోనా బారిన పడుతుండగా దేశంలో సరాసరి రోజుకు 153 కొత్త కేసులు నమోదు అవుతున్నాయని కేంద్ర ఆర్యోమంత్రి మన్‌సుఖ్ మాండవీయ అన్నారు.

# ఫిజీ దీవుల్లో రాజకీయ అస్థిరత

## తిరుగుబాటు సమాచారంతో మిలిటరీ ప్రవేశం

**సువా(ఫిజీ),డిసెంబరు 22:** ఫిజీ దీవుల్లో రాజకీయ అశాంతిపెరుగుతోంది. మరో తిరుగు బాటుకు యత్నాలు జరుగు తున్నాయన్న సమాచారంతో దేశంలో శాంతి భద్రతలను మరింత కట్టుదిట్టం చేసేందుకు మిలిటరీని పిలిపించారు. 16 ఏళ్లపాటు ఏకఛ్ఛత్రాధిపత్యంగా ఏలిన నాయకుడిని తొలగించేందుకు జరిగిన ఎన్నికల్లో సంకీర్ణ కూటమి ప్రభుత్వం ఏర్పాటవుతున్న నేపథ్యంలో మరోసారి రాజకీయ అశాంతి పెరిగింది. ప్రధాని ఫ్రాంక్ బైనిమరామాకు విధేయులుగా ఉన్న ఆర్మీ కమాండర్లు కొందరు అతివాదులు తిరుగుబాటు చేయవచ్చున్న నిఘా సమా చారం అదిందని, దీనివల్ల ప్రజల్లో అశాంతి, శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని చెప్పారు. పోలీస్ కమిషనర్ సితివేణి ్ౖవలిహో మాట్లాడుతూ ఏకాభిప్రాయంతో నిర్ణయం జరిగిందని, ప్రధానిమైనిమరామా మిలిటరీ కమాండర్లతో జరిగిన సమావేశం అనంతరం భద్రతకోసం మిలిటరీని మొహరిస్తున్నట్లు తెలిపారు. 2006లో జరిగిన తిరుగుబాటుతో బైనిమరామా అధికారంలోకి వచ్చారు. రెండుసార్లు జరిగిన ఎన్నికల్లో గెలిచి ఇప్పటివరకూ అధికారంలోకొనసాగారు. అయితే ఈనెల 14వ తేదీ ఎన్నికల్లో ప్రతిపక్షం కూటమి దీర్ఘకాలిక ప్రత్యర్థి సితివేణి రబూకా పార్లమెంటులో మెజార్టీ స్థానాలు గెలుచు కున్నారు. దీనితో ఫిజీ ప్రజలు దీర్ఘకాలంగా కొనసాగిన నియంతపాలన అంతం అవుతున్నదన్న ఆనందోత్సాహాలు వ్యక్తం చేసారు. అయితే ప్రస్తుత ప్రధాని ఓటమిని అంగీకరించడానికి తిర స్కరించారు. తనకు అనుకూలం అయిన అధ్యక్షుడు విలియమ్ కోటోనివేరే ఇంకా కొత్తప్రధానిని నామినేట్‌చేసేందుకు ప్రస్తుత ప్రధాని రాజీనామా అవసరం అయితే అందుకు బేనిమరామా తిరస్కరించడంతో ఇపుడు బాల్ అధ్యక్షుని కోర్టులో ఉంది. గడచిన 35 ఏళ్లుగా ఫిజీలో నాలుగుసార్లు తిరుగుబాటుజరిగింది. ఈ ఏడాది ఓటుతో



ఇక మిలిటరీ ప్రమేయం ఉంటుందని అందరూ భావించారు. ఎన్నికల అనంతరం కొన్ని హింసాత్మక సంఘటనలు కూడా జరిగాయి. ఎక్కువగా ఇండోఫిజీ మైనార్టీ ప్రజలపైనే దాడులు జరుగుతున్నాయి. ఇందుకుకారణం వీరంతా కూడా బైనిమరామాకు మద్దతివ్వడమేనని తెలుస్తోంది. ఫిజీలోని మైనార్టీ గ్రూపులపై దాడులు పెరిగే అవకాశం ఉందన్న సమాచారం వచ్చిందని ఫిజీ కమిషనర్ క్విలిహో అంగీకరించారు. అదేపనిగా ఇండోఫిజీ మైనార్టీ జాతులపై దాడులుచేస్తుండటంతో మిలిటరీ ప్రవేశం అనివార్యం అయింది.



## చైనాలో భారీగా పెరుగుతున్న కేసులు

## ఉచితంగా ఔషధాలందిస్తున్న స్థానిక ప్రభుత్వాలు

**బీజింగ్, డిసెంబర్ 22:** చైనాలో కొవిడ్ 19 కేసులు భారీ సంఖ్యలో నమోదవుతున్నాయి. మంగళవారం ఒక్కరోజే 3,89,306 కేసులు నమోదయ్యాయి. కొవిడ్ పరీక్షలు తక్కువగా ఉన్న సమయంలోనే ఈ కేసులు నమోదు కావడం గమనార్హం. ఈ నేపథ్యంలో అక్కడి పలు నగరాల్లో స్థానిక ప్రభుత్వాలు ఉచితంగా జ్వరం మందులు పంపిణీ చేస్తున్నాయి. ఆ దేశంలోని కొన్ని నగరాల్లో కొవిడ్ వల్ల మరణించినవారి అంత్యక్రియల నిర్వహణకు సమయం పడుతోందని మీడియా సంస్థల్లో కథనాలు వస్తున్నాయి. అక్కడి పరిస్థితి చేజారిపోతోందని ఆ కథనాలు పేర్కొన్నాయి. ఆర్థిక రాజధాని షాంఘై నగరంలోని డేజి హాస్పిటల్ విచాట్ ఖాతాలో చేసిన ఓ పోస్టు వైరల్ అయింది. ఆ నగరంలోని 54 లక్షల 30 వేలమందికి కొవిడ్ సోకిందని, ఈ ఏడాది చివరినాటికి ఆ సంఖ్య కోటీ 25 లక్షలు దాటుతుందని అంచనా వేసింది. ఈ భయానక యుద్ధంలో షాంఘై మొత్తం కుప్పకూలుతుందని పేర్కొంది. వచ్చే ఏడాది చైనాలో కొవిడ్ వల్ల 10 లక్షలకుపైగా మరణిస్తారని నిపుణులు అంచనా వేశారు. కరోనా వ్యాప్తి అధికం కావడంతో చైనాలో ఇప్పటికే ఔషధాల కొరత ఏర్పడింది. దాంతో, స్థానిక ప్రభుత్వాలే ఔషధాల పంపిణీ ప్రారంభించాయి. దక్షిణ చైనాలోని డాంగ్గ్యాన్ నగరంలో దాదాపు లక్ష ఇబూప్రోఫెన్ మాత్రలను పంచిపెట్టారు. ఈ వారం అక్కడ ఉన్న 41 ప్రభుత్వరంగ ఔషధ దుకాణాల్లో కూడా వీటిని అందుబాటులోకి తెస్తామని తెలిపారు. డిసెంబర్ 17 నుంచే వుహాన్ నగరంలో రోజుకు 30 లక్షల మాత్రలను ఆసుపత్రులు, ఔషధ దుకాణాలకు సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు. సనయా, దక్షిణ హైనాన్ ద్వీపం, ఝౌకో, షెంజన్, తదితర ప్రాంతాల్లో పలు రకాల ఔషధాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. మరోవైపు చైనాలో ఉన్న తమ పౌరుల కోసం బయో ఎన్‌టెక్ ఎంఆర్‌ఎన్‌ఎ టీకాలను పంపిస్తున్నామని జర్మనీ తెలిపింది. ఇతర దేశాలకు చెందినవారు కూడా వీటిని తీసుకోవచ్చని పేర్కొంది.

# చైనా పరిస్థితి ఒక హెచ్చరిక

## కరోనాపై లోక్‌సభలో ఆరోగ్య మంత్రి కీలక ప్రకటన

**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** కరోనా పరిస్థితిపై లోక్‌సభలో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి మాన్షుక్ మాండవియా కీలక ప్రటకన చేశారు. పొరుగుదేశం చైనాలో శరవేగంగా వ్యాప్తి చెందుతున్న వేరియంట్, మరణాలపైనా ఆందోళన నెలకొంది. ఈ నేపథ్యంలో ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని గురువారం ఆయన లోక్‌సభలో ప్రసంగించారు. పొరుగు దేశం చైనాలో కేసుల పెరుగుదల, ప్రపంచానికి ఒక హెచ్చరికలాంటిది. అక్కడి కేసుల పెరుగుదల, మరణాలను చూస్తున్నాం. పరిస్థితి ముందు ముందు మరింత ఘోరంగా అక్కడ మారే అవకాశాలు ఉన్నాయని ప్రపంచ ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అందుకే మన దగ్గర రద్దీ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరూ మాస్క్ కచ్చితంగా వాడేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్రాలను ఆయన కోరారు. ముఖ్యంగా కొత్త కరోనా వేరియంట్లపై అప్రమత్తంగా ఉండాలన్నారు. అన్ని రాష్ట్రాలు జీనోమ్ సీక్వెన్సింగ్ చేయాలని, కరోనా ముప్పు ఇంకా తొలగిపోలేదని ఆయన పేర్కొన్నారు. గత కొన్ని రోజులుగా ప్రపంచంలో చాలా దేశాల్లో కేసులు పెరిగిపోతున్నాయి. కానీ భారత్‌లో మాత్రం ఆ ప్రభావం కనిపించడం లేదు. కాబట్టి ఈ సమయంలోనే తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా చైనాలో కరోనా కేసులు, పెరుగుతుండడం చూస్తున్నట్లు తెలిపారు. మహమ్మారి పరిస్థితిని అదుపు చేసేందుకు ఆరోగ్య శాఖ అన్ని రకాలుగా సన్నద్ధంగా ఉందని, గతంలో రాష్ట్రాలకు ఆర్థికంగానూ సహకరించిందని ఆయన గుర్తుచేశారు. దేశంలో 220 కోట్ల వ్యాక్సిన్ షాట్స్ అందించినట్లు ఆయన ప్రకటించారు. పండుగలు, న్యూఇయర్ వేడుకల నేపథ్యంలో కొవిడ్ జాగ్రత్తలు పాటించేలా చూడాలని, ప్రికాషనరీ డోసులు విషయంలో తగిన సూచనలు పాటించాలని కోరారు. దేశంలోని అంతర్జాతీయ విమానాశ్రయాలకు వచ్చే ప్రయాణీకులలో ఆర్‌టి-పిసిఆర్ టెస్టులు ప్రారంభించినట్లు చెప్పారు.

## కావాలనే కరోనా అంటించుకున్న చైనా లేడీ సింగర్

**బీజింగ్, డిసెంబర్ 22 :** కరోనా మరోసారి విజృంభిస్తుండటంతో ప్రపంచమంతా ఆందోళన చెందుతుండగా..జేన్ ఝాంగ్ అనే చైనా సింగర్ మాత్రం ఉద్దేశపూర్వకంగానే కరోనా వైరస్‌ను అంటించుకున్నారు. త్వరలో జరిగే నూతన సంవత్సర వేడుకల్లో తాను పాల్గొనాల్సి ఉన్నదని, ఆ సమయంలో కరోనా వస్తే ఇబ్బంది అవుతుందని, అందుకే ముందస్తుగా వైరస్‌ను అంటించుకున్నానని ఆమె చెబుతున్నారు. ఈ విషయాన్ని జేన్ స్వయంగా వెల్లడించడం గమనార్హం. నూతన సంవత్సర



వేడుకల్లో ప్రదర్శన ఇచ్చే సమయానికి కరోనా బారిన పడ్తానేమోనని ఆందోళన చెందా..నాతోపాటు సహచరులకూ ఇబ్బంది కలుగుతుందని భావించా..అందుకే పాజిటివ్ వచ్చిన కొందరు వ్యక్తుల ఇళ్లకు వెళ్లా..దాంతో నాకూ వైరస్ సోకింది. నూతన సంవత్సర వేడుకలనాటికి వైరస్ నుంచి కోలుకునేందుకు సమయం దొరికింద్ని అంటూ జేన్‌ఝాంగ్ పేర్కొన్నారు. బాధితులను కలిసి వచ్చిన తర్వాత జ్వరం, గొంతునొప్పి, ఒళ్లు నొప్పులులాంటి కొవిడ్ లక్షణాలు కనిపించాయని జేన్ తెలిపారు. అయితే, ఆ లక్షణాలు ఒక్కరోజు మాత్రమే ఉన్నాయన్నారు. ఓ రోజంతా విశ్రాంతి తీసుకున్న తర్వాత లక్షణాలు తగ్గిపోయాయని తెలిపారు. ఈ కథనాన్ని సౌత్‌చైనా మార్నింగ్ పోస్ట్ ప్రచురించింది. చైనాలో బిఫ్ 7 వేరియంట్ ఆందోళన కలిగిస్తున్నవేళ సింగర్ ఈ ప్రకటన చేయడం సోషల్ మీడియాలో వైరల్ అయింది.



## జనాభాలో చైనాను దాటుతున్న భారత్

**చైనా, డిసెంబరు 22:** ప్రపంచ దేశాల్లో జనాభా ఎక్కువగా ఉన్న దేశం ఏదంటూ చైనా అని వెంటనే జవాబు చెబుతుంటారు. కానీ త్వరలోనే చైనా స్థానంలో భారత్ అని జవాబు చెప్పాల్సి వస్తుందని తాజా అధ్యయనాలు చెబుతున్నాయి. మరో నాలుగు నెలల్లో అంటే 2023 ఏప్రిల్ నాటికి జనాభాలో మన దేశం ప్రపంచంలోనే నంబర్ వన్‌గా మారనుందని పేర్కొంటున్నాయి. చైనా జనాభా ప్రస్తుతం సుమారు 145 కోట్లు కాగా మన దేశ జనాభా 141 కోట్లుగా ఉంది. ఇటీవలి కాలంలో చైనాలో జననాల సంఖ్య పడిపోయింది. గతేడాది కేవలం 1.6 కోట్ల జననాలు మాత్రమే నమోదయ్యాయి. చైనాలో మరణాల సంఖ్యతో పోలిస్తే ఇది పెద్ద సంఖ్య కాదని నిపుణులు చెబుతున్నారు. 1983లో చైనా జనాభా వృద్ధి రేటు 2శాతంగా ఉండగా, ప్రస్తుతం 1.1 శాతం ఉంది. అంటే జననాల రేటు దాదాపు సగానికి పడిపోయింది. జననాల సంఖ్య పడిపోవడంతో చైనా ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. దీనివల్ల యువత జనాభా తగ్గి వృద్ధుల సంఖ్య ఎక్కువవుతోందని కలవరపడుతోంది. ఇటు భారత్‌లోనూ అదే పరిస్థితి. 1950లో భారత సంతానోత్పత్తి రేటు సగటున 5.7 శాతంగా ఉండగా, అది ఇప్పుడు రెండుకు తగ్గింది. అయితే సగటు ఆయుర్దాయం పెరగడంతో మరణాల సంఖ్య జననాలతో పోలిస్తే తక్కువగా ఉందని నిపుణులు చెబుతున్నారు. మరణాల రేటు తగ్గిపోవడం ఉంటుందన్నారు.

# పంజాబ్ పాక్ సరిహద్దుల్లో డ్రోన్ల కదలికలు

**అమృత్‌సర్, డిసెంబరు 22:** పంజాబ్ సరిహద్దులను దాటుకుని తరచుగా పాకిస్థాన్‌కు చెందిన డ్రోన్లు గగనతలంలో విహరిస్తుండటంపై సరిహద్దుల్లోని బిఎస్‌ఎఫ్‌దళాలు మరింత గస్తీని తీవ్రతరంచేసాయి. పాకిస్థాన్ సరిహద్దునుంచి తరచూ ఇటీవలికాలంలో ఉధృతంగా కురుస్తున్న మంచును అడ్డంపెట్టుకుని పాక్‌డ్రోనులు భారత్‌లో ప్రవేశిస్తున్నట్లు బిఎస్‌ఎఫ్ గుర్తించింది. ఈ డ్రోన్లద్వారా ఆయుధాలను జారవిడుస్తున్నాయి. అంతేకాకుండా గంజాయి వంటి మత్తు పదార్థాలను కూడా భారత ప్రాదేశికప్రాంతంలోకి విడిచిపెడుతున్నట్లు తెలుస్తోంది. ఈప్రాంతంలో దట్టంగా కురుస్తున్న మంచును ఆసరాగాచేసుకుని భద్రతా దళాలకు కనిపించకుండా డ్రోన్లు చక్కర్లు కొడుతున్నట్లు కూడా బిఎస్‌ఎఫ్ గుర్తించి ఈప్రాంతంలో పెట్రోలింగ్‌ను పెంచింది. అలాగే చెక్‌పాయింట్లుకూడా పెంచింది. స్మగ్లర్ల కార్యకలాపాలను కఠినంగా అణిచివేయాలని సరిహద్దులోని సిబ్బందికి ఆదేశాలిచ్చినట్లు బిఎస్‌ఎఫ్ సీనియర్ అధికారులు చెపుతున్నారు. అంతర్జాతీయ సరిహద్దు వెంబడి ఈ ఏడాది ఇప్పటివరకూ 200కిపైగా పాకిస్థాన్‌డ్రోన్లు చక్కర్లు కొట్టినట్లు తెలుస్తోంది. దట్టమైన మంచు దుప్పటితో ఈప్రాంతం మొత్తంకప్పుకోవడంతో స్మగ్లర్లకు ఈ అంతర్జాతీయ సరిహద్దు హబ్‌గా మారుతోంది. ఈ మంచుకారణంగానే ఎవ్వరికీ ఏం జరుగుతుందో కూడా కనిపించే పరిస్థితి ఉండదు. బిఎస్‌ఎఫ్ దలాలు కేవలం శబ్దాలుచేయడంద్వారా వీటిని గుర్తించి కట్టడిచేస్తున్నారు. ఒక్కనెలరోజుల్లోనే ఎనిమిది డ్రోన్లను బిఎస్‌ఫ్ జవాన్లు కూల్చివేసారు. వాటిలో ఆరు రోటార్లతో ఉన్న హెక్సాకాప్టర్లు కూడా ఉన్నాయి. అమృత్‌సర్, తరన్‌తరన్, ఫజిల్లాక జిల్లాల్లోనే తరచూ డ్రోన్ల విహారం కనిపిస్తోందని తెలుస్తోంది. రాత్రిసమయాల్లోను, తెల్లవారుఝాము సమయాల్లోను ఈ రాకపోకలు ఎక్కువ ఉన్నాయి. సమ్మగ్లర్లు డ్రోన్లకు ఉన్న లైట్లు కనిపించకుండా వాటికి స్టిక్కర్లు వేయడంతో వాటినుంచి వెలుతురు కూడా కనిపించడంలేదు. ఇదే నెలలోనే బిఎస్‌ఎఫ్ దళాలు 25 కిలోల గంజాయి ఒక పిస్తోలు, 50 రౌండ్ల సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. పాకిస్తానీ డ్రోన్‌నుంచివీటిని ఫాజిల్కా ప్రాంతంలో జారవిడిచారు. ఈజిల్లాలోని వ్యవసాయ క్షేత్రంలో రాత్రి రెండుగంటలప్రాంతంలో బిఎస్‌ఎఫ్ 25 కిలోల గంజాయినా స్వాధీనంచేసుకుంది.

గట్టిఅజైబ్‌సింగ్‌గ్రామం పరిధిలో పాక్, భారత్ సరిహద్దులకు ఇరువైపులా కూడా చట్టవ్యతిరేక కార్యకలాపాలు కొనసాగుతున్నట్లు బిఎస్‌ఎఫ్ గుర్తించింది. బిఎస్‌ఎఫ్‌దళాలు తరచూ సరిహద్దు వెంబడి కంచె ఉన్నప్పటికీ వాటికి సమీపంలో స్మగ్లర్లు తమ అక్రమ కార్యకలాపాలను ముమ్మరంచేస్తున్నారు. ఇందుకోసం దట్టంగా కురుస్తున్న మంచు వారికి వరంగా లభిస్తోంది. తనిఖీల్లో ఇటీవలే పివిసి పైప్, 25 ప్యాకెట్ల గంజాయి లభించినట్లు బిఎస్‌ఎఫ్ అధికారులు తెలిపారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయంలో గురుదక్షిణామూర్తికి షోడశాభిషేకాలు

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 22 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు,హోమాలు, అభిషేకాలు ఆలయ ఉప ప్రదానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్ల ప్రధాన ఆలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. ఇక్కడి క్షేత్రపాలకుడు గురుదక్షిణా మూర్తియే అంటారు. ఈ నేపధ్యంలో ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. అలాగే ప్రతి గురువారం స్వామి వారికి షోడషాభిషేకాలు నిర్వహించటం నిత్య పూజలుగా ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యం ధార్మిక కార్యక్రమాలతో పునీతమౌతుంది. ఏ రోజు కా రోజు నిత్యసేవలతో స్వామి అమ్మవార్లు భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు వేలాది మంది భక్తులు తరలి వస్తుండగా పలు సేవలు భక్తులను ఆధ్మాత్మిక చింతనలో విలీనం చేస్తున్నాయి. ఈ నేపధ్యంలో గురువారం ఆలయంలో స్వామి అమ్మవార్లకు నిర్వహించే నిత్యకళ్యాణోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



గురుదక్షిణామూర్తికి విశేష పూజలు: శ్రీకాళహస్తీశ్వరాలయంలో కంచుగడప నుంచి ప్రవేశిస్తూనే మొట్టమొదట దర్శనమిచ్చేది. గురుదక్షిణామూర్తి. ఇక్కడ దక్షిణామూర్తి క్షేత్రపాలకుడుగా విరాలజిల్లుతున్నారు. ఈ ఆలయం వద్ద ప్రతి గురువారం విశేష పూజలు అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా నిర్వహించే పూజలకు ఎంతో ఆదరణ ఉంది. తమిళనాడునుంచి భక్తులు విశేష సంఖ్యలో వస్తారు. ఉభయదారులుగా కకూడా ఉన్నారు. ఇక్కడి ఆలయాన్ని భక్తుల భాగస్వామ్యంతో బంగారుతాపటం జరిపించారు. అంతేకాక గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు. ఉదయం ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు, పెరుగు, పంచామృతం, చందనం, పసుపు, తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో, స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి, కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు. ఈ కార్యక్రమాల్లో టెంపుల్ ఎసి మల్లికార్జున్ ప్రసాద్, ఇన్స్ పెక్టర్ హరియాదవ్, శ్రీనివాసరాజు, సురేష్ స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజరైనారు. పూజలు, అభిషేకాలను ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

# భారతీయత - ధర్మాచరణ చాటిచెప్పే శివానందుని గ్రంథాలు



బుక్‌ఫెస్టివల్‌లో శివానంద సుపథఫౌండేషన్ బుక్‌కౌంటర్‌ను ప్రారంభిస్తున్న ప్రముఖ తాత్వికులు గెంటేల వెంకటరమణ

**జగ్గయ్యపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** భారతీయతను, కులమతప్రాంత దేశకాల మానాలతో నిమిత్తంలేని పారమార్థిక సత్యాన్ని నిత్యజీవితంలో ఏవిధంగా అనుభవంలోకి తెచ్చుకోవచ్చు అనే విశిష్టమైన అంశాలతోపాటు సనాతన ధర్మ విశిష్టతను చాటిచెపుతూ మహా మహోపాధ్యాయ, శ్రీశైవపీఠాధిపతులు, సద్గురు శ్రీకందుకూరి శివానందమూర్తి భగవాన్ రచించిన గ్రంథాలు ఆధ్యాత్మిక, పారమార్థిక జిజ్ఞాసకులకు, గృహస్థాశ్రమంలోని సంసారులకు శిరోధార్యంగా నిలిచే ఆణిముత్యాలని ప్రముఖ తాత్వికులు, బలుసుపాడు గురుధామ్ వ్యవస్థాపకులు, ధర్మప్రచారకులు గెంటేల వెంకటరమణ అన్నారు. హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు రోడ్ ఎన్‌టిఆర్ స్టేడియ ప్రాంగణంలో గురువారం ఏర్పాటుచేసిన పుస్తక మహోత్సవంలోపాల్గొని 295 స్టాల్‌లో శివానంద సుపథఫౌండేషన్ బుక్‌కౌంటర్‌ను తాత్వికులు వెంకటరమణ-వసంతలక్ష్మి గురుదంపతులు ప్రారంభించారు. సద్గురు శ్రీశివానందమూర్తి కలం నుండి జాలువారిన భారతీయత, మార్గదర్శకులు మహర్షులు, త్రైలింగస్వామి, బ్రహ్మాండం, కాలచక్రం, శ్రీకృష్ణ, సుపథ వ్యాసాల సంపుటి వంటి తెలుగు, హిందీ, ఆంగ్ల భాషల్లోని 30కిపైగా శివానందుని గ్రంథాలతోపాటు వెంకటరమణ రచనలు ఒక(ఊ)రి కథ, శ్రీరమణీయం, అష్టావక్రగీత, సత్యం దర్శనం, సత్యము అవగాహన, శ్రీశివానంద రాజయోగం తదితర గ్రంథాలను సుపథపౌండేష్‌వారు ఏర్పాటుచేశారు. వ్యక్తిత్వంలోపాటు భారతీయ జీవన విధానాన్ని, ధర్మాచరణ, సత్యాన్వేషణలపై శివానందులు, వెంకటరమణ సులభశైలిలో ప్రకటితంచేసిన గ్రంథాలు, సద్గురు ప్రవచనాల నుండి రాధమ్మ సేకరించి సమకూర్చిన ఉపనిషత్ప్రసంగాల గ్రంథాలు, సద్గురు స్తుతిమాల, సందర్శకులను ఆకర్షిస్తున్నాయి. ఈసందర్భంగా వెంకటరమణ ప్రసంగిస్తూ మన సంస్కృతి సంప్రదాయాలకు సంబంధించిన అనేక రచనలు, సమాజానికి అవసరమైన అమూల్య గ్రంథాలు ఏర్పాటుచేయటం అభినందనీయమన్నారు. శ్రీగురుధామ్ శ్రీశివానందగురు ఎడ్యుకేషనల్-కల్చరల్ ట్రస్టు సహకారంతో ఏర్పాటుచేసిన ఈస్టాల్ ప్రారంభోత్సవంలో నిర్వాహక ప్రతినిధులు-సుపథ ప్రతినిధులు, శ్రీగురుధామ్ భక్తులు పాల్గొన్నారు.

# కాపులకు వైఎస్సార్సీ పాలనలో తీరని అన్యాయం

## - రాష్ట్ర టిడిపి నేత గోపీనాథ్

**కుప్పంరూరల్, డిసెంబర్ 22 ప్రభాతవార్త** వైకాపా ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలోని కాపు, బలిజలకు తీరని అన్యాయం జరిగిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నేత గోపీనాథ్ పేర్కొన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని కాపులకు గతంలో ఐదు శాతం రిజర్వేషన్లను చంద్రబాబునాయుడు కల్పించారని అలాగే కాపులను బిసిలుగా గుర్తించి సర్టిఫికెట్లతో పాటు రుణాలు కూడా అందించారన్నారు. వైకాపా ప్రభుత్వం వచ్చాక ఐదు శాతం రిజర్వేషన్లను సైతం తొలగించడం దారుణమన్నారు. సిఎం జగన్‌రెడ్డి ఎన్నికల ముందు కాపులకు పదిశాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి ఉన్న ఐదు శాతాన్ని సైతం రద్దు చేయడం తగదన్నారు. రాష్ట్రంలో



ఉన్న కాపులను వైకాపా ప్రభుత్వం ముంచేసిందన్నారు. రాష్ట్రంలో 35శాతం కాపు కులస్తులు ఉన్నారన్నారు. కాపులకు అండగా నిలిచింది తెలుగుదేశం పార్టీయేనన్నారు. కుప్పంలో కాపు భవనంకు రెండు ఎకరాల భూమి గతంలో కేటాయిస్తే ఇంతవరకు కనీసం ప్రహరీగోడ సైతం కట్టలేదన్నారు. సమావేశంలో నేతలు సత్యేంద్రశేఖర్, త్రిలోక్, మంజునాథ్, సోమశేఖర్, డికెపల్లి మణి ఆర్‌ఆర్ రవి, బగ్గిడివెంకటేష్, నాను, మణి, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రమహాభారత సహస్రాబ్దికి స్వరనీరాజనం

**జగ్గయ్యపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతంలో కంచి పరమాచార్యులు శ్రీచంద్రశేఖర మహాస్వామి వారి ఆరాధనను పురస్కరించుకుని ఆంధ్ర మహాభారతంలోని 108 అతి ముఖ్యమైన పద్యాలతో స్వర నీరాజనం కార్యక్రమాన్ని చేపట్టారు. జగ్గయ్యపేట ప్రాంతంలోని పలు విద్యాలయాల్లో గురువారం తెలుగు వైభవాన్ని చాటుతూ విద్యార్థులు ఆంధ్రమహాభారత సహస్రాబ్దికి స్వరనీరాజనం పలికారు. ముఖ్యపద్యాలతో కూర్చిన కరదీపిక ఆధారంగా నెల రోజులుగా ఆయా విద్యాలయాలు, కళాశాలల్లో ఔత్సాహిక విద్యార్థులకు శిక్షణిస్తున్న ఉపాధ్యాయులు, అధ్యాపకులు గురువారం లయబద్ధమైన సామూహిక పఠనంతో స్వరనీరాజనం చేయించారు. ఆంధ్ర మహాభారత రజన జరిగిన వెయ్యేండ్లు పూర్తయిన సందర్భంగా కంచికామకోటి జగద్గురు పీఠాదీశులు శంకర విజయేంద్ర సరస్వతి మహాస్వామి వారి సూచనలతో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో చేపట్టిన స్వరనీరాజనం జగ్గయ్యపేటలో విజయవంతంగా ముగిసింది. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర, బాలికల హైస్కూళ్ళు, చేగు విద్యాలయం, విజ్ఞాన్, లిటిలేంజిల్స్, నాగార్జున, చైతన్య, వెంకటేశ్వర, శ్రీగౌతమి, కృష్ణవేణి, సిటీ సెంట్రల్, నారాయణ పాఠశాలలు, జెఆర్‌సి, విశ్వభారతి, అమ్మాణి, వాగ్దేవి కాలేజీలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు వెయ్యిమంది ఆయా కేంద్రాల్లో ఒకే సమయంలో ఈ స్వరనీరాజనంలో పాల్గొన్నారు.



జగ్గయ్యపేటలోని లిటిల్ ఏంజిల్స్ హైస్కూలులో స్వర నీరాజనం కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు

తెలుగు భాషకు తిరిగి పూర్వపు వెలుగు తెచ్చేందుకు, మన వాఙ్మయ విశిష్టితను చాటేందుకు కంచిపీఠం తలబెట్టిన ఈ కార్యక్రమాన్ని జగ్గయ్యపేట ప్రాంతంలో ప్రణాళికాబద్ధంగా నిర్వహించటంలో శ్రీశివానందగురు ఎడ్యుకేషనల్, కల్చరల్ ట్రస్టు ప్రతినిధులు ప్రధాన భూమిక వహించారు. పాల్గొన్న విద్యాసంస్థలకు విద్యార్థులకు కంచిపీఠం నుండి ధృవీకరణలు, జ్ఞాపికలు అందుతాయని నిర్వాహకులు తెలిపారు.

# అంతర్‌రాష్ట్ర దొంగ అరెస్టు - రూ.11.50 లక్షలు విలువ చేసే బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం: ఎస్పీ రిశాంత్‌రెడ్డి

**చిత్తూరు, డిసెంబర్ 22 ప్రభాతవార్త:** మోస్ట్ వాంటెడ్ అంతర్‌రాష్ట్ర దొంగ పోలీసులకు పట్టుబడకుండా తిరుగుతున్న తమిళనాడు రాష్ట్రం కళ్ళకురిచి జిల్లా, తిమ్మలై గ్రామంకు చెందిన కె.మురుగన్ అలియాస్ కరుప్పు మురుగన్(37)ను గురువారం పలమనేరు డిఎస్పీ ఎన్.సుధాకర్‌రెడ్డి పర్యవేక్షణలో పలమనేరు రూరల్ సర్కిల్ ఇన్స్ పెక్టర్ బి.అశోక్‌కుమార్ నేతృత్వంలో పోలీసులు పట్టుకొని అరెస్టు చేశారు. ఇతని నుండి పోలీసులు వివిధ ప్రాంతాల్లో దొంగతనం చేసిన 11.50 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకొన్నారు. ఎస్పీ రిశాంత్‌రెడ్డి చిత్తూరు పోలీస్ గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అంతర్‌రాష్ట్ర దొంగ కె.మురుగన్ వివరాలను వెల్లడించారు. ఇటీవల పెద్దపంజాణి పోలీస్ స్టేషన్ పరిధిలో పొలాలకు సమీపంలో వున్న ఓ ఇంటిలో జరిగిన భారీ దొంగతనం కేసును చేధించడానికి పలమనేరు డిఎస్పీ ఎన్.సుధాకర్‌రెడ్డి పర్యవేక్షణలో పలమనేరు రూరల్ ఇన్స్ పెక్టర్ బి.అశోక్‌కుమార్ నేతృత్వంలో పివి సుధాకర్‌రెడ్డి, ఐడి పార్టీ సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ బృందాలు గత రెండు నెలలుగా దేశంలోని పలు రాష్ట్రాలు తిరిగి నేరస్తుల సమాచారం సేకరించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో బుధవారం పోలీసులకు కచ్చితమైన సమాచారం అందడంతో పలమనేరు రూరల్ ఇన్స్ పెక్టర్ బి.అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో ఐడి పార్టీ సిబ్బంది పెద్దపంజాణి మండలం పలమనేరు-మదనపల్లి రోడ్డులోని కుళ్ళంపల్లి క్రాస్ వద్ద మురుగన్‌ను అరెస్టు చేసి అతని నుండి 200 గ్రాముల బంగారు ఆభరణాలు, 2.50 కేజీల వెండిని స్వాధీనం చేసుకొన్నారన్నారు. పోలీసులకు పట్టుబడిన ఆభరణాల విలువ 11.50 లక్షల రూపాయలు వుంటుందన్నారు. మురుగన్ గత రెండు సంవత్సరాలుగా ఆంధ్ర, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల్లో పొలాల వద్ద ఒంటరిగా వున్న ఇళ్ళను లక్ష్యంగా చేసుకొని దొంగతనాలకు పాల్పడి భారీ మొత్తాలను దోచుకొని జల్సాలకు పాల్పడుతూ పోలీసుల కళ్ళుగప్పి తప్పించుకొని తిరుగుతున్నాడన్నారు. మురుగన్ నేరాలకు పాల్పడే సమయంలో తన స్థావరంను ఎక్కడో మారుమూల ప్రదేశంలో ఏర్పాటు చేసుకొని నేరాలకు పాల్పడేవాడన్నారు. ఇతనిపై నాలుగు రాష్ట్రాల్లో సుమారు 40 కేసులు నమోదై వున్నాయన్నారు.



అంతర్‌రాష్ట్ర దొంగను అరెస్టు చేసి విలేకరులకు వివరాలను వెల్లడిస్తున్న ఎస్పీ రిశాంత్‌రెడ్డి

చిత్తూరు జిల్లాలో మురుగన్ రాళ్ళబూదుగురు, బంగారుపాళ్యం, జిడినెల్లూరు, పలమనేరు, కుప్పం పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు దొంగతనాలకు పాల్పడటం జరిగిందన్నారు. ఈ కేసులో ఎలాంటి ఆధారాలు లభ్యం కాకపోవడంతో కేసు పరిష్కరించడం క్లిష్టంగా మారిందన్నారు. ఈ పరిస్థితుల్లో గత రెండు నెలలుగా దేశంలోని వివిధ రాష్ట్రాలను తిరిగి నేరస్తుడి సమాచారంను సేకరించి క్లిష్టమైన కేసును చేధించిన పలమనేరు రూరల్ ఇన్స్ పెక్టర్ బి.అశోక్‌కుమార్, పివి సుధాకర్‌రెడ్డిలతో పాటు ఐడి పార్టీ సిబ్బందిని ఎస్పీ రిశాంత్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించి వారికి క్యాష్ రివార్డులను బహుకరించారు.

# ఎస్‌ఆర్‌ఎం యూనివర్శిటీకి బెస్ట్ బ్రాండ్ అవార్డు

## ముంబై ఎకనామిక్స్ టైమ్స్ సమ్మేళనంలో ప్రదానం

**మంగళగిరి, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** ఏపి ఎస్ఆర్‌ఎం యూనివర్సిటీకి "బెస్ట్ బ్రాండ్ అవార్డు" లభించింది. ప్రముఖ ఆంగ్ల దినపత్రిక "ది ఎకనామిక్స్ టైమ్స్"2021-22 సంవత్సరానికి గాను ఉత్తమ బ్రాండ్ విద్యాసంస్థగా ఏపి ఎస్ఆర్‌ఎం వర్సిటీని గుర్తించి అవార్డును ప్రకటించింది. ముంబై నగరంలో బుధవారం సాయంత్రం జరిగిన ది ఎకనామిక్స్ టైమ్స్ ఐదో వార్షికోత్సవ వేడుకల్లో ఈ అవార్డును అందజేశారు. ప్రముఖ పారిశ్రామికవేత్త, మారికో గ్రూప్ ఛైర్మన్ హరిష్ సి మారినాలా చేతుల మీదుగా అవార్డును యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమ్‌కుమార్ అందుకున్నారు. ది ఎకనామిక్స్ టైమ్స్ ఏటా వివిధ రంగాల్లో అత్యున్న ప్రమాణాలను పాటించే సంస్థలను గుర్తించి జాతీయ స్థాయిలో అవార్డులను ప్రధానం చేస్తుంది. ఇందులో భాగంగా 2021-22సంవత్సరానికి గాను ఉత్తమ బ్రాండ్ విద్యాసంస్థగా ఏపి ఎస్ఆర్‌ఎం ఎంపికచేసింది.



సంస్థ స్థాపన, అనుభవం, బ్రాండ్ వాల్యూ, వార్షిక టర్నోవర్, వృద్ధిరేటు వంటి అంశాలను పరిగణనలోనికి తీసుకొని ఏపి ఎస్ఆర్‌ఎంను అవార్డుకు ఎంపికచేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ ఆరోరా యూనివర్సిటీ ప్రగతికి దోహదపడ్డ ప్రొఫెసర్లు, ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో వర్సిటిని మరింత అభివృద్ధి పరిచేందుకు కృషిచేస్తామన్నారు. ముంబైలో జరిగిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమానికి యూనివర్సిటీ తరుపున రిజిస్ట్రార్‌తోపాటు యూనివర్సిటీ డీన్ డాక్టర్ భరద్వాజ్, కమ్యూనికేషన్స్ డైరెక్టర్ పంకజ్ బల్వేరియా హాజరయ్యారు.

## చిన్న నేరాలను క్రిమినల్ పరిధి నుంచి తప్పించేందుకు లోక్‌సభలో బిల్లు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 22:** చిన్నచిన్న నేరాలను క్రిమినల్ పరిధి నుంచి తప్పించేందుకు వీలుగా కేంద్రం ఓ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టింది. 42 చట్టాల్లోని 183 నిబంధనలను సవరించేందుకు జనవిశ్వాస్ బిల్లు పేరుతో కేంద్ర వాణిజ్యశాఖమంత్రి పీయూష్‌గోయల్ గురువారం దీనిని లోక్‌సభలో ప్రవేశపెట్టారు. సులభతర వాణిజ్యాన్ని పోత్సహించేందుకు దీనిని తీసుకొచ్చినట్లు ఆయన తెలిపారు. కాగా, ఈ బిల్లును 31మంది సభ్యులతో కూడిన జాయింట్ పార్లమెంట్ కమిటీకి పరిశీలన నిమిత్తం పంపించారు. దేశంలో అనేక చట్టాలు ఉన్నాయని, అందులో చిన్నచిన్న నేరాలకు కూడా శిక్షలు పడుతున్నాయని గోయల్ అన్నారు. చిన్న నేరాలకు కూడా ప్రజలు కోర్టులను ఆశ్రయించాల్సి వస్తున్నదన్నారు. ప్రజలను మనం విశ్వసించాలి. చిన్న తప్పులను కూడా నేరాలుగా పరిగణించకూడదన్నారు. చిన్న తప్పులకు జరిమానా చెల్లిస్తే సరిపోతుందన్నారు. క్రిమినల్ పరిధి నుంచి చిన్న నేరాలను తప్పించడం వల్ల న్యాయవ్యవస్థపై కూడా భారం తగ్గుతుందని గోయల్ తెలిపారు. చైనాతో సరిహద్దు వివాదంపై చర్చ జరపాలంటూ ప్రతిపక్షాలు లోక్‌సభలో ఆందోళనకు దిగిన సమయంలో ఈ బిల్లును ప్రవేశపెట్టారు.

# తెలుగుజాతి ఉన్నంత కాలం మాతృభాష ఉంటుంది

## రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షుడు విజయబాబు

**విజయవాడ,డిసెంబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు భాష విస్తృతికి అనువాదాలు ఎంతో అవసరమని ఏపీ రాష్ట్ర అధికారభాషా సంఘం అధ్యక్షులు పి.విజయబాబు స్పష్టం చసారు. తెలుగు జాతి ఉన్నంత కాలం భాషకు నాశనం లేదన్నారు. విజయవాడ ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో గురువారం తొలి దివ్వె(తెలుగు మూలాల అధ్యయన సంఘం) ఆధ్వర్యంలో సాహితీ సదస్సు జరిగింది, జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమాన్ని విజయబాబు ప్రారంభించారు. అనంతరం పిఎల్ఎన్‌రాజు, పిల్లి లక్ష్మీసుజాత దంపతులు సంచాలకత్వంలో ముద్రించిను తెలుగు భాషకు ఆద్యులు- తెనుగోళ్ళు" రచనల సంకలనంను విజయబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుతో పాటు ఇతర భాషలలో కుడా పట్టు సాధించగలిగితే మరిన్ని తెలుగు అనువాదాలు అందుబాటులోకి రాగలవన్నారు. గతంలో పెద్దలు అనేక మంది సంస్కృతం, తెలుగుభాషలలో ప్రావీణ్యం సంపాదించబట్టే రామాయణ, మహాభారతం, భగవద్గీత వంటి అనేక పురాణ గాధలు సంస్కృతం నుంచి అనువాదం చేయగలిగారన్నారు. ప్రస్తుత అవసరాలకు తగ్గట్టు ఆంగ్ల భాషకు కుడా తెలుగుతో పాటు ప్రాధాన్యతను ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

పస్తుతం ప్రభుత్వం 8వ తరగతి నుంచి ఇంగ్లీషులో సిలబస్ ప్రవేశపెడుతుంటే ఆ విధానాన్ని విమర్శిస్తుండడం బాధాకరమన్నారు. అసలు కార్పోరేట్ విద్యాసంస్థలు రాకతో తెలుగుభాషకు విఘాతం కలిగిందన్నారు. భూమిపై తెలుగుజాతి ఉన్నంత కాలం తెలుగుభాషకు నాశనం లేదన్నారు. ప్రతి తెలుగోడి జవసత్వాల్లో మాతృభాష నాటుకు పోయిందన్నారు. రాష్ట్ర గ్రంథాలయ షరిషత్ ఛైర్మన మందపాటి శేషగిరిరావు ప్రస్తుత ప్రపంచీకరణ నేపథ్యంలో ఒక్క మాతృభాషకే పరిమితమై ఉండకూడదన్నారు. తెలుగుపై పట్టు కొల్పోకుండా ఆంగ్లం నేర్చుకోవాలన్నారు. దీని వలన ఉపాధి అవకాశాలు మెరుగుపడుతున్నాయన్నారు, ప్రస్తుతం రూ.కోట్లాగి వెచ్చించి తెలుగు



తెలుగు భాషకు ఆద్యులు- తెనుగోళ్లు సంకలనంను ఆవిష్కరిస్తున్న అధికార భాషా సంఘం అధ్యక్షుడు విజయబాబు

పుస్తకాలు భారీ ఎత్తున కొనుగోలు చేస్తూ కవులు, రచయితలు. పబ్లిషర్లును ప్రోత్సహిస్తున్నామన్నారు. తెలుగు భాషకు ఆద్యులు- తెనుగోళ్ళు పుస్తక సంకలనకర్తలను ఆయన అభినందించారు. తెలుగుభాషకు తొట్టతొలుత సంపూర్ణ అక్షరం కల్పించి, వాక్య నిర్మాణం చేసి ఘనత రేనాటిచోళ ఎరికల్ ముత్తురాజు ధనంజయుడన్నారు.

ఆయన అధికారికంగా తెలుగులో తొలిశాసనం వేయించారన్నారు. కడప నగరంలో రేనాటి చోళరాజు కాంస్య విగ్రహం ప్రతిష్టించాలన్నారు.

## కొవిడ్ నిబంధనలు పాటించాలి

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నియంత్రణ చర్యలు చేపట్టాలి

**న్యూఢిల్లీ, డిసెంబర్ 22:** ప్రపంచాన్ని మరోసారి కరోనా కలవరపరుస్తోంది. చైనాలో కరోనా వేగంగా వ్యాప్తి చెందడానికి కారణమైన ఒమిక్రాన్ బిఫ్ 7 వేరియంట్ కేసులు భారత్‌లోనూ నమోదు కావడంతో ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఎ) దేశ ప్రజల్ని అప్రమత్తం చేసింది. కొవిడ్ నియంత్రణ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించింది. బహిరంగ ప్రదేశాల్లో మాస్క్‌ను తప్పనిసరిగా ఉపయోగించాలని, భౌతిక దూరం పాటించాలని, ఎప్పటికపుడు సబ్బుతో చేతులు కడుక్కోవాలని కోరుతూ ప్రకటన విడుదల చేసింది. శానిటైజర్ ఉపయోగించాలని తెలిపింది. కేంద్ర ఆరోగ్యశాఖమంత్రి మన్‌సుఖ్ మాండవీయ లోక్‌సభలో మాట్లాడ్తూ.. భారత్‌లో కొవిడ్ కేసుల పెరుగుదలపై కేంద్రం ఓ కన్నేసి ఉంచిందని చెప్పిన గంటల వ్యవధిలోనే ఐఎంఎ నుంచి ఈ ప్రకటన రావడం గమనార్హం. వీలైనంతమేర ప్రజలు జనసమూహాలకు దూరంగా ఉండాలని, వివాహాలు, రాజకీయ, సామాజిక సమావేశాలను వాయిదా వేసుకోవాలని ఐఎంఎ సూచించింది. అత్యవసరమైతే తప్ప అంతర్జాతీయ ప్రయాణాలు చేయొద్దని కోరింది. జ్వరం, గొంతునొప్పి, జలుబు, విరేచనాలులాంటి సమస్యలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించింది.

# తెలంగాణ యాత్రలో చంద్రబాబు వ్యవహరించిన ధోరణిలో స్పష్టత లేదు

## ప్రభుత్వ సలహాదారు సజ్జల

**విజయవాడ,డిసెంబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పన, విభజన హామీలు అమలు వంటి అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం కచ్చితమైన అజెండాతో పని చేస్తుందని ఏపీ ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేసారు. చంద్రబాబు నాయుడు రెండు నాల్కల ధోరణితో వ్యవహరిస్తున్నారని విమర్శించారు. గురువారం సజ్జల మీడియాతో మాట్లాడుతూ తెలంగాణా యాత్రల వెనుక చంద్రబాబు ఉద్దేశం ఒక్కటేనన్నారు. ఎలాగో ఒక విధంగా భారతీయ జనతాపార్టీతో పొత్తు కుదుర్చుకోవాలనే ఆలోచనతో ఆయన వ్యవహరిస్తున్నారన్నారు. రాష్ట్ర విభజనకు సంబంధించి చం ద్రబాబు ఎందుకిలా మాట్లాడుతున్నారో తెలియదన్నారు. ఆయన ఏ దురుద్దేశంతో, కుట్రతో ఏ ప్రయోగం చేయబోతున్నారో తెలియదన్నారు. చంద్రబాబు మాటలను గమనిస్తే ఆయన తెలంగాణాలో స్లీపర సెల్‌లను పెట్టారని అనిపిస్తోందన్నారు. చంద్రబాబు మాటల్లోనే కాదు, ఆయనపై ఆయనకే క్లారిటీ లేని పరిస్థితులున్నాయన్నారు. బాబు రెండు కళ్ళ సిద్ధాంతాన్ని ప్రజలు నమ్మలేదన్నారు. చంద్రబాబు, ఆయన అనుకూల మీడియా కావాలనే ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. సంబంధంలేని అంశాలను ముడిపెట్టి అవాస్తవాలను చెబుతున్నారన్నారు. పల్నాడులో తమ పార్టీ బలీయంగా ఉందన్నారు. తమ పార్టీకి ఎవ్వరికి భయపడాల్సిన పనిలేదన్నారు. ప్రజల్లో తమ పార్టీ బలాన్ని చూసి తట్టుకోలేక దాడులు చేస్తున్నారన్నారు. డీఎల్ రవీంద్రరెడ్డి వైకాంగ్రెస్ పార్టీలో ఉన్నట్లు తాము భావించడంలేదన్నారు.



ఆయన ఎప్పుడు క్రియాశీలకంగా వ్యవహరించారని ప్రశ్నించారు. ఆయన మాట్లాడినట మాటలను గమనిస్తే వెనుక ఎవరో ఉండి మాట్లాడించినట్లు తెలుస్తోందన్నారు. తమ పార్టీ ప్రభుత్వం ప్రజల పార్టీ అన్నారు. విద్యారంగంలో తమ ప్రభుత్వం డిజిటల్ విప్లవానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఎవ్వరు ఎన్ని కుట్ర రాజకీయాలు చేసినా రాష్ట్రంలో తిరిగి, తిరిగి తమ ప్రభుత్వమే అధికారంలోకి వస్తోందన్నారు. ప్రజలు తమ పార్టీని నమ్ముతున్నారు. మేము ప్రజలకు మంచి చేస్తున్నామన్నారు. వారు తమకు ప్రభుత్వానికి అండగా ఉంటారనే ఆత్మవిశ్వాసంతో ఉన్నామన్నారు.

# కృష్ణా జలాల వాటా తేల్చండి!

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలి

కేంద్రం 157 మెడికల్ కళాశాలలు ఇచ్చినా రాష్ట్రానికి ఒక్కటీ లేదు

రాష్ట్ర పథకాలను కాపీ కొడుతున్న బిజెపి

మెడికల్ హబ్‌గా పాలమూరు: మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, డిసెంబరు 22, ప్రభాతవార్త :** కేంద్రంలోనీ బీజేపీ ప్రభుత్వం రాష్ట్రానికి చేసింది ఏమీ లేదని ఇక్కడి నేతలకు చిత్తశుద్ధి ఉంటే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇచ్చేలా కృషి చేయాలని మంత్రులు హారీశ్‌రావు, శ్రీనివాస్‌గౌడ్ సూచించారు. పాలమూరుకు వచ్చిన మోడీ ఎన్నికల సందర్భంగా మాట్లా డుతూ గత యూపీఏ ప్రభుత్వం పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు కట్టలేదు అన్నారని, మరి మీరు ఎందుకు కట్టలేదో చెప్పాలని ప్రశ్నించారు. నికర జలాలు కేటాయిస్తే కేసులు ఉండవు, ట్రిబ్యునల్ ఉండదు ఎందుకు ఆలస్యం చేస్తున్నారో చెప్పాలన్నారు. కేసీఆర్ ఎన్నిసార్లు దరఖాస్తు చేసినా పట్టించుకోవడం లేదో చెప్పాలన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ స్థలంలో రూ300 కోట్లతో 1000 పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణానికి మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి మంత్రి హారీశ్‌రావు శంకుస్థాపన చేశారు. తెలంగాణ ప్రాంతానికి సమైక్య పాలనలో 70 ఏళ్లలో 3 మెడికల్ కళాశాలు మాత్రమే ఉంటే స్వరాష్ట్రంలో 8 ఏళ్లలోనే 12 మెడికల్ కళాశాలలు ప్రారంభించు కున్నామని అతి సీఎం కేసీఆర్ చిత్తశుద్ధి అని తెలిపారు.

**పాలమూరు పచ్చబడ్డది**

పల్లెపల్లెలో పల్లేర్లు మొలిచే పాలమూరులోనే అంటూ పాటలు పాడుకునే పరిస్థితి నుంచి పాలమూరు పచ్చని పైట కప్పుకొన్న పరిస్థితికి మనం చేరుకున్నామని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. కరువు ప్రాంతంగా పేరొందిన పాలమూరు నేడు జల వనరులతో కళకళలాడుతున్నదని పేర్కొన్నారు. ఉపాధి లేక వలసలు పోయిన ఈ ప్రాంతం ఉపాధికి కేరాఫ్‌గా మారిందన్నారు. తెలంగాణపై అందులోనే పాలమూరుపై కేసీఆర్‌కు అమితమైన ప్రేమ ఉందని అందుకే రాష్ట్రంలో తొలి మెడికల్ కళాశాలను మహబూబ్‌నగర్‌లోనే ప్రారంభించారని మంత్రి హారీశ్‌రావు గుర్తుచేశారు. ఒకే జిల్లాలో మూడు మెడికల్ కళాశాలు ఉన్న జిల్లా దేశంలోనే ఏది లేదని, ఆ ఘనత మహబూబ్‌నగర్‌కు దక్కిందన్నారు.

**యుపి మంత్రి మనకు చెబుతున్నాడు..**

ఇటీవల గద్వాల జిల్లాలో పర్యటించిన కేంద్రమంత్రి మహేంద్రనాథ్ దవాఖానలో వసతులు బాగా లేవని అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దవాఖానల తీరు, రోగులకు వసతుల కల్పన విషయంలో కేంద్రంలోని నీతి అయోగ్ సంస్థలో ఇచ్చిన ర్యాంకింగ్‌లో తెలంగాణకు 3వ స్థానం ఉంటే యూపీ 25వ స్థానంలో ఉందన్నారు. 25వస్థానంలో ఉన్న ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన కేంద్రమంత్రి మనకు నీతులు చెబితే వింటామా అంటూ ఎద్దేవా చేశారు.

157 మెడికల్ కాలేజీల్లో తెలంగాణకు ఒక్కటటి కూడా ఇవ్వకున్నా సొంత నిధులతో 12 కళాశాలలు ఏర్పాటు చేసుకున్నామన్నారు.పాలమూరుకు మంత్రి హారీశ్‌రావు వరాల జల్లు కురిపించారు. నర్సింగ్ కళాశాలకు రూ.50కోట్లు కేటాయించారు. జనవరి నెలలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. దీంతోపాటు పారామెడికల్ కోర్సులను ప్రారంభించాలని ఆదేశించారు. కేంద్రంలోని బీజేపీ తెలంగాణ పథకాలను కాపీ కొడుతున్నదన్నారు. రైతుబంధు, రైతుబీమా, మిషన్ కాకతీయలాంటి పథకాలను పేర్లు మార్చి కాపీ కొడుతుందన్నారు.



సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి శంకుస్థాపన చేస్తున్న మంత్రులు హారీశ్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, చిత్రంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీలు కూచకుళ్ల దామోదర్‌రెడ్డి, కశిరెడ్డి నారాయణరెడ్డి

ఇటీవలే 969 వైద్య పోస్టులను భర్తీ చేసినట్లు మంత్రి హారీశ్‌రావు పేర్కొన్నారు. డబుల్ ఇంజిన్ బీజేపీ పాలనను వైద్య విద్యార్థులు అర్థం చేసుకోవాలంటూ ఉదాహరణతో వివరించారు.

**మెడికల్ హబ్‌గా పాలమూరు: మంత్రి శ్రీనివాస్‌గౌడ్**

ఒకప్పుడు వైద్యం కోసం హైదరాబాద్‌లాంటి ప్రాంతాలకు తరలివెళ్లాల్సి వచ్చేదని కొన్ని సార్లు దారిలోనే ప్రాణాలు పోయే సంఘటనలు ఎన్నో చేశామని అలాంటి దుస్థితి రావొద్దని సకల వసతులతో 1000 పడకల ఆస్పత్రి నిర్మిస్తున్నట్లు పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. విదేశాలు, ఇతర ప్రాంతాల నుంచి మహబూబ్‌నగర్‌కు వైద్యం కోసం తరలివచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం మెడికల్, ఐటీ హబ్‌గా పాలమూరు రూపుదిద్దుకుంటుందని పేర్కొన్నారు. దేశంలోనే అతిపెద్ద బ్యాటరీ కంపెనీ అమర్ రాజాకు చెందిన రూ.9500కోట్లతో అతి పెద్ద రానున్నదన్నారు.

## మార్చిలో సెట్ పరీక్ష

### 30వ తేదీ నుంచి దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్(సెట్)-2022ను మార్చి, 2023లో నిర్వహించనున్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్, లెక్చరర్ పోస్టులకు అర్హత గల ఈ సెట్ పరీక్షను వచ్చే యేడాది మార్చిలో నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన దరఖాస్తులను ఈ నెల 30 నుంచి స్వీకరించనున్నట్టు టీఎస్ సెట్-2022 మెంబర్ సెక్రటరీ ప్రొఫెసర్ సి మురళీకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సెట్-2022కి సంబంధించిన షెడ్యూల్‌ను ప్రకటించారు. పరీక్షను కంప్యూటర్ బేస్డ్‌గా నిర్వహించనున్నారు. పరీక్షలను 2 పేపర్లతో నిర్వహించనున్నట్టు మెంబర్ సెక్రటరీ ప్రకటనలో పేర్కొన్నారు. పేపర్-1లో 50 ప్రశ్నలు.. 100 మార్కులు ఉండగా.. పేపర్-2లో 100 ప్రశ్నలు.. 200 మార్కులు ఉంటాయని తెలిపారు. 3 గంటలపాటు పరీక్షను నిర్వహిస్తారు. ఇందుకు సంబంధించిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ఈ నెల 30 నుంచి స్వీకరించనున్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను తెలంగాణ సెట్ అధికారిక వెబ్‌సైట్‌లో చూడవచ్చని.. అలాగే ఉస్మానియా యూనివర్సిటీ అధికారి వెబ్‌సైట్‌లోనూ పొందుపర్చినట్టు తెలిపారు.




## జనవరి నుండి మారుతి కార్ల ధరల పెంపు

**హైదరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** ద్రవ్యోల్బణం నేపథ్యంలో కొత్త ఏడాది నుండి కార్ల ధరలను పెంచాలని మారుతీ సుజుకి యోచిస్తోంది. ఎలక్ట్రానిక్ విడి భాగాల కొరత ప్రధానంగా దేశీయ మోడళ్లలో వాహనాల ఉత్పత్తిపై స్వల్ప ప్రాభావం చూపింది. ద్రవ్యోల్బణం, నియంత్రణ వంటి కారణాలతో వ్యయం ఒత్తిడిని పేర్కొంటూ జనవరి నుండి మోడళ్ల వారీగా ధరలను పెంచాలని ఆలోచన చేస్తున్నట్లు వాహన తయారీ సంస్థ మారుతీ సుజుకి ఇండియా గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. కంపెనీ ఖర్చును తగ్గించడానికి, పెరుగుదలను పాక్షింగా భర్తీ చేయడానికి గరిష్ట ప్రయత్నం చేస్తున్న సందర్భంలో ధరల పెరుగుదల ద్వారా కొంత ప్రభావాన్ని చూపడం తప్పనిసరి అవుతోందని వెల్లడించింది. ఆటోమేకర్ నంబరులో దాని మొత్తం అమ్మకాలలో 14 శాతం పెరుగుదలను నివేదించిందని పేర్కొంది. మారుతీ సుజుకి గత నెలలో 1,59,044 యూనిట్లను విక్రయించిందని వివరించింది. గత ఏడాది ఇదే సమయానికి 1,39,184 యూనిట్లను విక్రయించినట్లు తెలియచేసింది. అమ్మకాలు పెరుగుతున్నప్పటికీ ఎలక్ట్రిక్ కాంపొనెంట్స్ కొరత ప్రధానంగా దేశీయ మోడళ్లలో వాహనాల ఉత్పత్తిపై స్వల్ప ప్రభావం చూపింది. దీన్ని తగ్గించడానికి కంపెనీ అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది. కంపెనీ దేశీయ విక్రయాలు గత ఏడాది నవబరు నెలలో 1,17,791 యూనిట్ల నుండి 18 శాతం పెరిగి 1,39,306 యూనిట్లకు చేరుకున్నట్లు చెప్పింది. ఆల్టో, ఎస్ ప్రెస్సో వంటి మినీ కార్ల విక్రయాలు గత ఏడాది ఇదే నెలలో 17,473 యూనిట్ల నుండి 18,251 యూనిట్లకు పెరుగుదల నమోదైనట్లు పేర్కొంది. ఇక స్విఫ్ట్, సెలెరియో, ఇగ్నిస్, బాలెనో, డిజైనర్ అమ్మకాలు గత ఏడాది నవంబరు నెలలో 57,019 యూనిట్ల నుండి 72,844 యూనిట్లకు పెరుగుదల చోటు చేసుకున్నట్లు వివరించింది. మిడ్ సైజ్ సెడాన్ సియాజ్ అమ్మకాలు 1,554 యూనిట్లగా ఉండగా, వితారా బ్రెజ్జా, ఎస్ క్రాస్, ఎర్టిగా అమ్మకాలు ఈ ఏడాది నవంబరులో 32,563 యూనిట్లకు పెరిగినట్లు వెల్లడించింది. మరోవైపు ఎగుమతులు గత ఏడాది ఇదే నెలలో 21,393 యూనిట్ల నుండి 19,738 యూనిట్లకు పడిపోయాయని పేర్కొంది. కాగా మారుతీ సుజుకి ఇండియా షేర్లు బిఎస్ఇలో 1.58 శాతం తగ్గి 8,815 వద్ద ట్రేడవుతున్నట్లు ఆ సంస్థ వెల్లడించింది.

### ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చితే..

## తల నరుక్కోవడానికైనా సిద్ధం

● బిఆర్ఎస్ అంటే బందిపోట్ల రాష్ట్ర సమితి : బండి సంజయ్

**సిరిసిల్ల బ్యూరో, డిసెంబరు 22, ప్రభాతవార్త:** ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చితే చెప్పుతో కొట్టించు కోవడంతోపాటు తల నరుక్కోవ డానికి తాను సిద్ధంగా ఉన్నానని బిజె పి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ సవాల్ విసిరారు. సెస్ ఎన్నికల్లో భాగంగా గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో కార్యకర్తల సమావేశంలో బండి సంజయ్ మాట్లాడుతూ ఇటీవల మంత్రి కెటిఆర్ వ్యాఖ్యలకు ఘాటైన సమాధానం ఇచ్చారు. 'మంత్రి కెటిఆర్ నన్ను చెప్పుతో కొడుతాడట.. సిఎం కెసిఆర్ తల ఆరు ముక్కలుగా నరుకుతా అంటాడు.. కెసిఆర్ బిడ్డ.. ఎంపి ధర్మపురి అరవింద్‌ను చెప్పుతో కొడుతానని అంటది' అంటూ కెసిఆర్ కుటుంబానికి అహంకారం ఎక్కువైందని ఆయన మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు రైతుల రుణమాఫీ, అర్హులైన నిరుపేదలందరికి రెండు పడకగదుల ఇళ్లు, ఉద్యోగ నోటిఫికేషన్‌లు ఇస్తే చెప్పుతో కొట్టించుకుంటానని, తల నరుక్కుంటానని మంత్రి కెటిఆర్‌కు సంజయ్ సవాల్ చేశారు. దివాలా తీసిన కంపెనీలు పేరు మార్చినట్లు టిఆర్ఎస్ పార్టీని బిఆర్ఎస్ పార్టీగా మార్చాడని, ఢిల్లీలో కార్యాలయం ప్రారంభించినా ఎవరు పట్టించుకోలేదని తెలిపారు. బిఆర్ఎస్ అంటే బందిపోట్ల రాష్ట్ర సమితి అని ఆరోపించారు. బిఆర్ఎస్ మరోసారి అధికారంలోకి వస్తే నెత్తిన చెప్పులు పెట్టుకునిపోయే పరిస్థితి వస్తుందన్నారు. సెస్ ఎన్నికల్లో గతంలో అవినీతికి పాల్పడిన వారిని కెటిఆర్ సంకన పెట్టుకుని తిరుగుతున్నారని ఆరోపించారు. సెస్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపిం చాలని ఆయన కోరారు. ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేస్తూ ప్రజలకు సెస్‌పై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకురాలు రాణి రుద్రమ, బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆవునూరి రమాకాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి, పట్టణ అధ్యక్షుడు అన్నల్‌దాస్ వేణు, నాయకులు గాజుల వేణు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడెపు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న బండి సంజయ్

## ఫిలింనగర్‌లో కోటి విలువైన బంగారం, డైమండ్స్ చోరీ

**హైదరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫిలింగనర్ సైట్2లో భారీ చోరీ జరిగింది. 4 ఆభరణాల తయారీ సంస్థలో విలువైన వజ్రాలు, బంగారం చోరీకి గురైంది. ఫిలింనగర్‌లోని పవన్ కుమార్ అనే వ్యక్తి శమంకత డైమండ్స్ షాపు నిర్వహిస్తున్నారు. గుజరాత్‌లోని సూరత్ నుంచి బంగారం ముడిసరుకు తీసుకువచ్చి ఆర్డర్స్‌పై ఆభరణాలు తయారుచేయించి ఇస్తుంటారు. యజమాని పవన్ మంగళవారం ముడి సరుకును లాకర్‌లో పెట్టి వెళ్లారు. బుధవారం షాప్‌నకు వచ్చిన లాకర్‌ను తెరిచి చూసేసరికి బంగారం కనిపించలేదు. దీంతో కంగారుపడిన పవన్.. షాపులో అన్నిచోట్లా వెతికాడు. చివరకు బంగారం చోరీ అయ్యిందని గుర్తించి వెంటనే బంజారాహిల్స్ పోలీసులకు సమాచారం అందించారు. ఈ ఘటనలో కోటి రూపాయల విలువ చేసే డైమండ్స్, ముడిసరుకు చోరీకి గురైనట్లు పవర్‌కుమార్ పోలీసులకు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

## నేటి నుంచి గ్రూప్-4 దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

**హైదరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 9,168 గ్రూప్-4 ఉద్యోగాల భర్తీకి నేటి(శుక్రవారం) నుంచి తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్సీ) దరఖాస్తులను స్వీకరించనుంది. దరఖాస్తులను జనవరి 12 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరించనుంది. రాష్ట్రంలోని 9,168 గ్రూప్-4 పోస్టుల భర్తీకి తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్సీ) ఈ నెల 1న నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలోని 25 ప్రభుత్వ శాఖల్లో ఉన్న 9,168 గ్రూప్-4 పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ నంబర్ 19/2022ను టీఎస్‌పీఎస్సీ జారీ చేసింది. ఇందుకు సంబంధించిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నేటి నుంచి జనవరి, 12, 2023 వరకు స్వీకరించనున్నారు. పరీక్షను ఏప్రిల్ లేదా మే నెలలో నిర్వహించనున్నట్టు కమిషన్ ప్రకటన విషయం తెలిసిందే. గ్రూప్-4 ఉద్యోగాల్లో 6,859 జూనియర్ అసిస్టెంట్ పోస్టులు, 1,862 వార్డ్ ఆఫీసర్ పోస్టులు, 429 జూనియర్ అకౌంటెంట్ పోస్టులు, మరో 18 జూనియర్ ఆడిటర్ పోస్టులు ఉన్నాయి.

## చరిత్రలో నిలిచిపోయే కార్యక్రమం

### గ్రీన్ ఇండియా ఛాలెంజ్ : సిఎస్ సోమేశ్‌కుమార్

**హైదరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** జీవకోటికి ప్రాణవాయువును అందించే చెట్లను నాటడం మనందరి బాధ్యత అని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్‌కుమార్ అన్నారు. గురువారం సిఎస్ తన పుట్టిన రోజు సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా నెక్లెస్ రోడ్డులోని సంజీవయ్య పార్కులో మొక్కలు నాటారు. అనంతరం సోమేష్‌కుమార్ మాట్లాడుతూ సమాజం పట్ల బాధ్యత, భవిష్యత్తు తరాల బాగుకోసం, ప్రకృతి పట్ల అవగాహనతో ఎంపి జోగినిపల్లి సంతోష్‌కుమార్ ప్రారంభించిన ఈ మొక్కల యజ్ఞం గ్రీన్ ఇండియా చాలెంజ్ అద్భుతమైన కార్యక్రమం అన్నారు. ప్రతి ఒక్కరు హరితహారం, అదేవిధంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో పాల్గొని మొక్కలు నాటాలన్నారు.

## 32 జిల్లాల్లో 32 పెట్రోలు బంకుల ఏర్పాటు

● పౌర సరఫరాల సంస్థ చైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్

**హైదరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** పౌరసరఫజాల సంస్థ ఆదాయం పెంచుకునే మార్గాలను అన్వేశించాలని సంస్థ చైర్మన్ సర్ధార్‌రవీందర్‌సింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం పౌరసరఫరాల సంస్థ కార్యాలయంలో ఎండి వి.అనిల్‌కుమార్‌తో కలిసి చైర్మన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్రకార్యాలయంలోని హెచ్ఐడిలో పాటు జిల్లా మేనేజర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ మాట్లాడుతూ హైదరాబాద్ మినహా 32 జిల్లాలో 32 పెట్రోల్ బంకులను ఏర్పాటుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. 30 రోజులలో లక్ష్యాన్ని చేరుకునేలా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ఆ తరువాత ప్రతి జిల్లాలో ఎల్‌పిజి సెంటర్‌లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. దీని ద్వారా ప్రజలకు ప్రభుత్వం తరుపున మంచి సేవలు అందించడమే కాకుండా ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయన్నారు.

ప్రస్తుతం మూడు బంకులు, 11 ఎల్‌పిజి సెంటర్లతో సంస్థకు రూ.5కోట్ల రూపాయల ఆదాయం వస్తుందన్నారు. రానున్న రోజుల్లో రూ.20కోట్లకు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సంస్థ గోదాములలో, రైసు మిల్లులో విధిగా 10 నుంచి 50 మొక్కలు నాటించి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు.

ముఖ్యమంత్రి కెసిఆర్ వేలకోట్ల రూపాయల సబ్సిడీ భారాన్ని భరించి పేదలకు ప్రజాపంపిణీ ద్వారా రూ.1కే కిలోబియ్యాన్ని అందిస్తున్నారు. ఈ బియ్యం అర్హులకే అందేలా చర్యలు తీసుకోవాలని, పక్కదారి పట్టకుండా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. బియ్యం అక్రమరవాణా, రీ సైక్లింగ్‌లకు చెక్ పెట్టేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు జిల్లాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలో మధ్యాహ్న బోజనానికి అందించే బియ్యం నాణ్యతను పరిశీలించి అక్కడి విద్యార్థులతో భోజనం చేయాలని జిల్లా మేనేజర్లకు సూచించారు.

## అసెంబ్లీలో టిఆర్ఎస్ పేరు బిఆర్ఎస్‌గా మార్పు

**బులెటిన్ విడుదల**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 22:** భారత రాష్ట్ర సమితిగా టిఆర్ఎస్ పరివర్తనం నేపథ్యంలో శాసనసభ,మండలిలోనూ పార్టీ పక్షం పేర్లు అధికారికంగా మారాయి. ఇక నుంచి భారత రాష్ట్ర సమితి శాసనసభా పక్షంగా వ్యవహరించనున్నాయి. పార్టీ పేరు మారిన తరుణంలో శాసనసభ,మండలి రికార్డుల్లోనూ పేరు మార్చాలని టిఆర్ఎస్ శాసనసభా పక్ష నేత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు కౌన్సిల్ చైర్మన్, అసెంబ్లీ స్పీకర్‌లకు లేఖ రాశారు. పార్టీ పేరు మారుస్తూ కేంద్ర ఎన్నికల సంఘం రాసిన లేఖను పరిగణలోకి తీసుకోవాలని కోరారు. ఆ విజ్ఞప్తికి అనుగుణంగా టిఆర్ఎస్ శాసనసభా పక్షం పేరును బిఆర్ఎస్ శాసనసభా పక్షంగా మారుస్తూ మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి,శాసనసభా స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. అందుకు అనుగుణంగా రికార్డుల్లో మార్పులు చేయాలని అధికారులను ఆదేశించారు. పేరు మార్పునకు సంబంధించి శాసనసభ కార్యదర్శి డాక్టర్ వేదాంతం నరసింహాచార్యులు గురువారం సాయంత్రం బులెటిన్ జారీ చేశారు. దాదాపు 9 ఏళ్లుగా తెలంగాణను ఏలుతోన్న తెలంగాణ రాష్ట్ర సమితి(టిఆర్ఎస్) ఇటీవల జాతీయ రాజకీయాలపై దృష్టి సారించింది. ఇందులో భాగంగానే దసరా పండుగ రోజు సిఎం కెసిఆర్ భారత్ రాష్ట్ర సమితి(బిఆర్ఎస్) పార్టీని ప్రకటించారు.




సమావేశంలో మాట్లాడుతున్న దయాకర్‌రెడ్డి, వెంకటేష్, మంజులారెడ్డి తదితరులు

## పిఎసిఎస్ చైర్మన్లకు గౌరవ వేతనం పెంచడం హర్షణీయం

### వ్యవసాయ సహకార సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు దయాకర్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** రాష్ట్ర వాప్తంగా ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పిఎసిఎస్) చైర్మన్లకు గౌరవ వేతనం పెంచుతూ జీవో విడుదల చేయడం హర్షనీయమని పిఎసిఎస్ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు ఏసురెడ్డి దయాక్‌రెడ్డి ప్రధాన కార్యదర్శి సందెల వెంకటేష్ అన్నారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముందుగా కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ చైర్మన్లకు గౌరవేతనం కొరకు గత రెండు సంవత్సరాలుగా రాష్ట్ర,జిల్లా స్థాయిల్లో కార్యవర్గాలను ఏర్పరచుకుని తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామన్నారు. గతంలో చైర్మన్ల వేతనం రూ.1250గా ఉండేదని ప్రస్తుతం స్థాయిని బట్టి 5వేలనుంచి 15వేలవరకు పెంచుతూ ప్రభుత్వం జీవో ఇచ్చిందిదన్నారు. ఇందుకు సహకరించిన మంత్రులు కెటిఆర్, నిరంజన్‌రెడ్డి, ప్లానింగ్ కమిషన్ అధ్యక్షులు వినోద్‌కుమార్, టిఎస్‌సిఏబి చైర్మన్ కోడూరి రవీందర్, వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, కమిషనర్ రఘునందన్‌రావు, ఎండీ మరళీధర్‌రావుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పిఎసిఎస్ అధ్యక్షులు రైతుల వెంట ఉంటూ అన్ని రకాల రైతు సేవలు అందేలా నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కంకంటి మంజులారెడ్డి, అధికార ప్రతినిధి ఆవుల రామారావు, వైస్ ప్రెసిడెంట్ నల్లచంద్రశేఖర్‌రెడ్డి, అలీబీన్ అహ్మద్, బుచ్చిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, అంగన్న, సుదర్శన్‌గౌడ్, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం!

● పోలీసులు, విద్యా శాఖ సమన్వయంతో పని

● వర్సిటీల్లో డ్రగ్స్, సైబర్ క్రైమ్స్ జరగకుంగా చర్యలు

● మార్గదర్శకాల అనంతరం చట్టం

● వాటి రూపకల్పన కోసం విసిలు, పోలీసు అధికారులతో విద్యా మంత్రి సబిత సమావేశం




**హైదరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని విద్యా సంస్థల్లో చదువుతున్న పాఠశాల నుంచి యూనివర్సిటీ స్థాయి వరకు ఉన్న విద్యార్థుల రక్షణ కోసం తీసుకోవల్సిన చర్యలపై రాష్ట్ర సర్కార్ దృష్టి పెట్టింది. విద్యార్థుల రక్షణ కోసం చట్టం తీసుకురావాలనే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్టు తెలుస్తోంది. ప్రధానంగా విద్యార్థినులకు విద్యా సంస్థల్లో ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడటానికి చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా ఈ నెల 19 నుంచి 21 వరకు పాఠశాల స్థాయి అధికారులు, ప్రైవేటు స్కూల్ యాజమాన్యాలతో విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ సమావేశం నిర్వహించారు.

గురువారం యూనివర్సిటీల్లోని విద్యార్థుల రక్షణ కోసం తీసుకోవల్సిన చర్యలపై విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డినే పోలీసు ఉన్నతాధికారులు, తెలంగాణ ఉన్నత విద్యా మండలి, యూనివర్సిటీల వీసీలతో సమావేశం నిర్వహించింది. సమావేశంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, కళాశాల విద్య కమిషనర్ నవీన్ మిత్తల్, డీజీపీ మహేందర్‌రెడ్డి, అడిషనల్ డీజీపీ స్వాతిలక్రా, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనందర్, షీ టీమ్ డీఐజీ సుమతి తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యాసంస్థల్లోని విద్యార్థుల రక్షణ చర్యల కోసం సమావేశం నిర్వహించిన ఉన్నత విద్యా మండలికి, హాజరైన పోలీసు ఉన్నతాధికారులను అభినందించారు. పోలీసులు, విద్యా శాఖ అధికారులు కలిసి సమన్వయంతో పనిచేసి విద్యార్థుల రక్షణ కోసం మంచి చర్యలు తీసుకురావాలని సూచించారు.

యాంటి ర్యాగింగ్ చట్టం తీసుకురావడానికి పోలీసు శాఖ వారితో చర్చించి అవసరమైన మార్గదర్శకాలను రూపొందించాలన్నారు. యూనివర్సిటీల్లో స్టూడెంట్ కౌన్సిలర్స్‌ను ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. యూనివర్సిటీల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. ఉన్నత విద్యా శాఖ రాష్ట్రంలోని ప్రైవేటు హాస్టల్స్, ప్రైవేటు కోచింగ్ సెంటర్లపై పర్యవేక్షణ చేయాలని సూచించారు.

విద్యార్థులకు కేవలం విద్యనే కాకుండా సమాజంలో మంచి పౌరుడిగా ఎదగడానికి సరైన మార్గనిర్దేశనం చేయాలని డీజీపీ మహేందర్‌రెడ్డి సూచించారు. ర్యాగింగ్ నివారణతోపాటు సీసీ కెమెరాల ఏర్పాటు వంటి అంశాల్లో విద్యా శాఖతో కలిసి పోలీస్ శాఖ కూడా పనిచేయనున్నట్టు తెలిపారు. యూనివర్సిటీల్లో సేఫ్టీ క్లబ్‌లను ఏర్పాటు చేయాలని డీజీపీ మహేందర్‌రెడ్డి సూచించారు.

ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి మాట్లాడుతూ ప్రస్తుతం యూనివర్సిటీల్లో కొనసాగుతున్న లింగవివక్ష, లైగింకవేధింపులు వంటి సమస్యలే కాకుండా కొత్తగా డ్రగ్స్ వాడకం, సైబర్ క్రైమ్స్ చేసే ఆలోచనలు విద్యార్థుల్లో రావడం జరుగుతోందన్నారు. అటువంటి వాటిని ముందుగానే పసిగట్టి వాటిని లేకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. అందుకోసం యూనివర్సిటీలు, పోలీసులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచంలోని వివిధ యూనివరిసటీల్లో ఉపయోగిస్తున్న అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించి విద్యార్థులకు ఎలా రక్షణ ఇవ్వాలనే అంశాలను కూడా పరిశీలిస్తున్నట్టు తెలిపారు. గురువారం జరిగిన సమావేశం లాంటి సమావేశాలు మరో రెండు, మూడు జరిగితే అప్పుడు విద్యార్థుల రక్షణ కోసం తీసుకోవల్సిన మార్గదర్శకాలను రూపొందించడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు.

**మాస్ మహారాజా రవితేజ,కమర్షియల్ మేకర్ త్రినాధరావునక్కిన మాస్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ధమాకా'.. రవితేజ సరసన టాలీవుడ్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రాన్ని టీజీ విశ్వప్రసాద్ భారీగా నిర్మిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అండ్ అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకాలపై రూపొందిన ఈచిత్రానికి వివేక్ కూచిభొట సహనిర్మాత.. భారీ అంచనాల మధ్య ఈచిత్రం డిసెంబర్ 23న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఈసందర్భంగా హీరో రవితేజతో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం..**

# ప్రతి క్షణాన్ని ఎంజాయ్ చేస్తా



**ధమాకా ప్రమోషన్స్‌లో కొత్తగా కన్పిస్తున్నారు. ఫ్యాన్ మీట్ జరిగింది కదా?**
ఫ్యాన్స్‌తో కలవటం జరుగుతూనే ఉంటుంది.. ఫ్యాన్ మీట్‌ని చాలా ఎంజాయ్ చేశాను. అన్నిచోట్లా పాజిటివ్‌గా ఉంది.. ఆ పాజిటివిటీనే మనల్ని ముందుకు తీసుకెళ్తుంది.

**ఏసినిమా ప్రమోషన్లలోనూ సినిమా గురించి పెద్దగా మాట్లాడరు. హైప్ ఇవ్వరు కదా?**
ఇపుడే కాదండీ.. మొదటి నుంచి నేనింతే.. మనం మాట్లాడకూడదు.. సినిమానే మాట్లాడుతుంది.. సినిమా విడుదలైన తర్వాత ఆటోమేటిక్‌గా సినిమానే మాట్లాడుతుంది కదా..

**ధమాకా ఎలాంటి సినిమా?**
ధమాకా మంచి ఎంటర్‌టైనరన..రాజాది గ్రేట్ తర్వాత అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ చేయలేదు.. ధమాకా ఫుల్ ఎంటర్‌టైనర్.. జనాలు బాగా ఎంజాయ్ చేస్తారు.

**ఈ మధ్య మీనుంచి సీరియస్ సినిమాలు వచ్చాయి కదా. అటువైపు వెళ్లటానికి కారణం?**
అన్నీ ప్రయత్నించాలి కదా.. ఫలితం మాకు పక్కన పెడితే ప్రయత్నం జరుగుతూనే ఉండాలి

**ధమాకా..సినిమాను రౌడీ అల్లుడుతో పోలుస్తున్నారు?**
మా రచయిత ఈ మాట చెప్పే ఉంటారు. తెలుగులో ఎంటర్‌టైన్‌మెంట్ సినిమాలు మొదలుపెట్టింది చిరంజీవిగారు తర్వాత మేమంతా ఫాలో అయ్యాం.. ధమాకా, రౌడీ అల్లుడు లాంటి ఎంటర్‌టైనర్‌మెంట్ సినిమాలే.అందులో ఎలాంటి సందేహం లేదు.



నాకు ఊహ తెలిసినప్పటి నుండీ ఇలానే ఉన్నాను. నెగిటివిటీ పక్కన పెట్టేసి ఆనందంగా పాజిటివ్‌గా ఉండటమే తెలుసు.. నా స్ట్రగుల్‌ను కూడ ఎంజాయ్ చేశాను.. నా లైఫ్‌లో ఎలాంటి రిగ్రేట్ లేదు.. నేను ఎలాంటి ఒత్తిడి తీసుకోను

**ఈ మధ్య కొత్త రచయితలతో ఎక్కువ పనిచేస్తున్నారు కదా?**
ఈ మధ్య కాదు. ఎప్పటి నుంచో ఉంది.. నాకు కొత్త దర్శకులతో పనిచేయటం ఇష్టం. వాళ్లలో ఒక ఆకలి, తపన ఉంటుంది.. నేను అలా వచ్చినవాడినే కదా..

**మీ ఎనర్జీ భీమ్స్‌కి ఇచ్చినట్టు ఉన్నారు?**
రెచ్చిపోతున్నాడు (నవ్వుతూ).. ధమాకా ఆల్బమ్ ఇరగదీశాడు.. తను చాలా మంచి ట్యూన్ మేకర్.. ధమాకా సౌండ్ అదిరిపోయింది.. అన్నిపాటలూ అద్భుతంగా చేశాడు..

**దర్శకుడు త్రినాధరావు నక్కిన గురించి?**
త్రినాధరావునక్కినతో చాలా సరదా సరదాగా ఉంటుంది. తనతోపనిచేయటం అందరికీ కంఫర్ట్‌బుల్‌గా ఉంటుంది.

**రచయిత ప్రసన్న గురించి?**
ప్రసన్న అద్భుతంగా రాశాడు.. ఈసినిమాలో డైలాగులు చాలా ఎంజాయ్ చేస్తారు. ప్రసన్న, త్రినాధరావు కాంబో చక్కగా కుదిరింది.. వాళ్ల కాంబినేషన్‌లో అన్నీ వర్కవుట్ అయ్యాయి. ఇదీ అలాగే ఉంటుంది.

**శ్రీలీల పెద్దస్టార్ అవుతుందని చెప్పారు కదా?**
కచ్చితంగా పెద్ద స్టార్ అవుతుంది. అందం, ప్రతిభ రెండూ ఉన్నాయి.. మంచి డ్యాన్సర్,వాయిస్, ఎనర్జీ అన్నీ ఉన్నాయి. పైగా తెలుగమ్మాయి. తప్పకుండా పెద్దస్టార్ అవుతుంది..

**కథల ఎంపికలో మీ జడ్జిమెంట్ ఎలా ఉంటుంది?**
కత నచ్చితే ఒకే చేస్తాను. ఇంకాస్త పక్కాగా చేసుకుని రమ్మంటాను.. ముందు కథ నచ్చాలి. కథ నచ్చకుండా కాంబినేషన్ గురించి చేసే ప్రసక్తే లేదు. నేనేకాదు ఎవరూ కథ నచ్చకుండా చేయరు.

**పీపుల్ మీడియా ఫ్యాక్టరీలో మళ్లీ మళ్లీ పనిచేస్తానని చెప్పార?**
పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాతలు అద్భుతం.. నాకు చాలా నచ్చారు. వ్యక్తిగతంగా కూడ చాలా ఇష్టం.. చాలా పాజిటివ్‌గా ఉంటారు. అలాంటి వారికి విజయాలు వస్తే చాలా మందికి ఉపాధి కలుగుతుంది.. అలాంటి వారికి హిట్లు రావాలి.. వారితో ఎన్నిసార్లయినా పనిచేస్తాను.

**ఓటిటి మీ ఆలోచనా ధోరణిని మార్చిందా?**
లేదు. ఓటిటి వేరు, థియేటర్‌వేరు. ఓటిటికి నేను ప్రభావితం కాను.

**మీ బ్యానర్‌లో సినిమాలు చేస్తున్నారు కదా.. కథలు వింటారా?**
తప్పకుండా వింటాను. నిర్మాతకు కథ తెలియాలి.. పెట్టుబడి పెడుతున్నాం. గుడ్ బ్యాడ్ అగ్లీ అన్నీ తెలుసుకుంటాం.. మా బ్యానర్‌లో వచ్చేసినిమాలు గురించి త్వరలో చెబుతాం..

**మీ అబ్బాయినిహీరోగా ఎపుడు లాంచ్ చేస్తున్నారు?**
దానికి చాలా టైమ్ ఉంది.. ప్రస్తుతానికి ఆలోచనే లేదు.. చదువుకుంటున్నాడు.

**'వాల్తేరు వీరయ్య' గురించి ?**
పవర్‌ఫుల్ క్యారెక్టర్ చేస్తున్నా. పండక్కి చూసి మీరు చెప్పండి.. చిరంజీవిగారంటే నాకు చాలా ఇష్టం. అన్నయ్యతో సినిమా చేయటం గొప్ప అనుభవం.. కథ, క్యారెక్టర్ అద్భుతంగా కుదిరాయి.. పైగా బాబీ దర్శకుడు.

**పాన్ ఇండియా సినిమాల గురించి?**
కథలో పాన్‌ఇండియా కంటెంట్ ఉండాలి. ప్రస్తుతం పాన్‌ఇండియా ప్రాజెక్టు టైగర్ నాగేశ్వరరావు చేస్తున్నాను. అది చాలా బాగుంటుంది. అన్నివర్గాల ప్రేక్షకులకు నచ్చుతుంది.

**వరుగా సినిమాలు చేస్తున్నారు కదా.. ఈ పేజ్‌ని ఎంజాయ్ చేస్తున్నారా?**
నేను జీవితంలో ప్రతి క్షణాన్నిఎంజాయ్ చేస్తాను. షూటింగ్ అంటే పండగ నాకు. నాకు ఏ రోజు బోర్ కొట్టదు.. బోర్ అనే పదం నా డిక్షనరీలో లేదు.

**మీ ప్లానింగ్స్ ఏంటి?**
నేను పెద్దగా ప్లాన్‌చేసుకోను.. ఫ్యూచర్ గురించి పెద్దగా ఆలోచించను, ప్రజంట్‌ను ఎంజాయ్ చేస్తాను.

# సంక్రాంతి బరిలోకి అజిత్ 'తెగింపు'



కోలీవుడ్, టాలీవుడ్‌లో స్టార్ హీరోగా అజిత్‌కుమార్‌కు ప్రత్యేక గుర్తింపు ఉన్న సంగతి తెలిసిందే.. అజిత్ నటించే సినిమాలు తెలుగులో డబ్ అవుతూ ఉన్నాయనే సంగతి తెలిసిందే.. డబ్బింగ్ సినిమాల ద్వారా తెలుగు వారికి దగ్గరైన అజిత్ తన కొత్త సినిమాతో సందడి చేసేందుకు రెడీ అయ్యారు. సంక్రాంతి బరిలోకి అజిత్‌కుమార్ 'తెగింపు' అంటూ రాబోతున్నారు. తునివు అంటూ తమిళంలో సందడి చేయనున్న అజిత్, రెండు తెలుగు రాష్ట్రాల్లో తెగింపు అనే టైటిల్‌తో రాబోతున్నారు. తలా అంటూ ముద్దుగా పిలుచుకునే అజిత్‌కుమార్ సినిమాలకు కోలీవుడ్‌లో మంచి డిమాండ్ ఉంటుంది.. తెలుగులోనూ అజిత్ సినిమాకు ఫుల్‌క్రేజ్ ఉంటుంది.. ఇపుడు సంక్రాంతి బరిలోకి తెగింపు అంటూ అజిత్ రాబోతున్నాడని తెలియటంతో అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈసినిమాను బోనీ కపూర్ , జీస్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. హెచ్ వినోద్ తెరకెక్కిం చారు.. ఈ సినిమాకు జిబ్రాన్ సంగీతం అందిస్తున్నారు. రాధాకృష్ణ ఎంటర్‌టైన్ మెంట్స్, ఐవీఐ ప్రొడక్షన్ సంయుక్తంగా తెగింపు చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో రిలీజ్ చేస్తోంది.. సంక్రాతి బరిలోకి రాబోతున్నట్టు మేకర్స్ పోస్టర్ ద్వారా వెల్లడించారు. ఈచిత్రంలో మంజు వారియర్, జాన్ కొక్కెన్, సముద్రఖని ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు.

# అందరూ ఫ్రెష్ ఫీల్ అవుతారు

**కార్తికేయ2 వంటి బ్లాక్‌బస్టర్ చిత్రం తర్వాత యంగ్‌హీరో నిఖిల్ సిద్ధార్థ నటించిన చిత్రం '18 పేజెస్'.. జీఎ2 పిక్చర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాకు బన్నీ వాసు నిర్మాత. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈసినిమాను మెగా నిర్మాత అల్లు అరవింద్ సమర్పిస్తున్నారు. పల్నాటి సూర్యప్రతాప్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం ఈనెల 23న విడుదల కానుంది. ఈసందర్భంగా హీరో నిఖిల్ మీడియాతో సినిమా విశేషాలు పంచుకున్నారు. ఆయన మాటల్లోనే..**



కార్తికేయ వంటి అడ్వెంచర్ సినిమా తర్వాత చేస్తున్న 18 పేజెస్ సినిమా చాలా ఇంటెన్సివ్ క్రేజీ లవ్‌స్టోరీ చేయటం చాలా హ్యాపీగా ఉంది.. నాకు క్రైమ్ థ్రిల్లర్ సినిమాలు అంటే చాలా ఇష్టం. అయితే నేను మొదటిసారి ఎమోషనల్ ఫిలిం చేశాను. సుకుమార్ గారి రైటింగ్స్ కాబట్టి బాగా ఇన్వాల్వ్ అయ్యి నా క్యారెక్టర్‌నుచాలా బాగా డిజైన్ చేశారు. అలాగే సినిమా కూడచాలా బాగా వచ్చింది.. ఈ సినిమాలో ఉన్న నా క్యారెక్టర్‌లో ఫ్యామిలీ ఎమోషన్స్ బాగా ఉన్నందున పేరెం ట్స్ కూడ కనెక్ట్ అవుతారని అనుకుం టు న్నాను.. ఈ సినిమా చేసేటపుడు మొదట తెలుగు మాత్రమే చేద్దామనుకున్నాం. కానీ పాన్‌ఇండియా సిని మా చేద్దాం అనుకోలేదు.. ఇపుడు ఈ రషెస్ చూసిన తర్వాత హిందీకి వెళ్లాలా? లేదా? అనేది ప్రొడ్యూసర్స్ డిసైడ్ చేస్తారు.. ఈ సినిమా చూసిన తర్వాత ప్రేక్షకులు చాలా హ్యాపీగా ఫీలవుతారు. 18పేజెస్ చిత్రం ప్యూర్ లవ్‌స్టోరీ.. స్టూడెంట్స్‌కు యూత్‌కు బాగా కనెక్ట్ అవుతుంది. బ్రేకప్ అయినా సరే, మళ్లీ కలుసుకునే అవకాశం ఉంటుంది. అలాగే ఎందుకు బ్రేకప్ ఎందుకు అయ్యారు ఎలా అయ్యారు. వారు రీ కనెక్ట్ఎలా అయ్యారు అనే విధంగా చాలా ఎమోషనల్‌గా ఉంటుంది.. ఇది సోషల్ మెసేజ్ కాదు కానీ ఇపుడున్న స్టూడెంట్స్ అందరూ బాగా ఎంజాయ్ చేస్తారు. ఒక్క యూత్ మాత్రమే కాకుండా ఫ్యామిలీ అందరూ కూడ కనెక్ట్ అవుతారు.. సుకుమార్‌గారు మార్క్ లవ్‌స్టోరీ కాబట్టి ఆయన మార్క్‌కు తగ్గట్టే రాసిన లవ్‌స్టోరీ ఉంటుంది. అనుపమతో కార్తికేయ సినిమా చేసే టైమ్‌లో ఆ సినిమాకు చాలా రోడ్ జర్నీ చేశాం.. అపుడే తనతోమంచి బాండింగ్ ఏర్పడింది.. మళ్లీ తనతో రెండో సినిమా చేయటం చాలా హ్యాపీగా ఉంది.ఈసినిమాలో ఎమోషన్స్ బాగా ఉంటాయి.. తనునందిని క్యారెక్టర్ కోసం చాలా కష్టపడింది.. నెక్స్ వచ్చే సినిమాల్లో కూడ కార్తికేయ2 తర్వాత నాకు ఐడియా వచ్చింది.. దాని ప్రకారంగా ఇక ముందు సెలక్షన్ చేసే ప్రతి కథలో నేషనల్ వైడ్‌కు టచ్ ఉండేలా చూసుకుంటూ అన్ని భాషలకు ఉపయోగాపడేలా జాగ్రత్త లు తీసుకుంటాం.. నెక్స్ చేసే సినిమాలు కూలా అలాగే చేస్తాను. ఈసినిమా తర్వాత వచ్చే స్పై తర్వాత వచ్చే రెండు సినిమాలు కూడ అన్ని భాషలకు ఉపయోగపడేలా ఉంటాయి.

# 'టాప్ గేర్' 30న రిలీజ్




విలక్షణ నటనతో తెలుగు ప్రేక్షకుల మనసు దోచుకున్న హీరో ఆది సాయికుమార్. 2011లో ఇండస్ట్రీలో అడుగుపెట్టి వైవిధ్యమైన కథలతో అలరిస్తున్నారాయన.. రోల్ ఎలాంటిదైనా సరే అందులో లీనమవుతూ ప్రేక్షకుల అభిమానాన్ని సంపాదించారాయన.. అంచెలంచెలుగా ఎదుగుతూ, క్లాస్, మాస్ ఆడియెన్స్ మెప్పు పొందుతున్నారు.ఇదిలా ఉండగా 2022 మొత్తం కూడ బాక్సాఫీసు వద్ద ఆది సాయికుమార్‌ట్రెండ్ కన్పించింది. వరుస ఆఫర్లు అందుకుంటూ ప్రేక్షకులను అలరిస్తుననఆనరు. టాలీవుడ్‌లో రాణిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం తెలుగులో టాప్‌గేర్ చేస్తున్నారాయన.. కె.శశికాంత్ దర్శకత్వంలో కెవి శ్రీధర్‌రెడ్డి నిర్మాణ సారధ్యంలో రూపొందుతున్న ఈసినిమాకు నంబంధించి ఇప్పటి వరకు వదిలిన అన్ని అప్‌డేట్స్ విశేష స్పందన తెచ్చుకోవటంతో సినిమాపై అంచనాలు పెరిగాయి.. డిసెంబర్ 30న ఈసినిమాను గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారు. తాజాగా ఈసినిమా సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని యు బైఎ సర్టిఫికెట్ అందుకుంది. గ్లిప్పింగ్ థ్రిల్లర్ మూవీగా ఈ సినిమాను అద్భుతంగా తెరకెక్కించారని సెన్సార్ బోర్డు సభ్యుల అభినందనలు వచ్చాయని మేకర్స్ తెలిపారు. కాగా డిసెంబర్23 ఆది సాయి కుమార్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు మేకర్స్..




## ఘనంగా సంతోషం ఓటిటి అవార్డులు

ప్రముఖ నిర్మాత, సంతోషం అధినేత సురేష్ కొండేటి.. 21 ఏళ్లుగా సంతోషం సౌత్ ఇండియన్‌ఫిల్మ్‌య అవార్డులను అందిస్తూ వస్తున్నారు. తొలిసారిగా సంతోషం ఓటిటి అవార్డుల ఒకటో ఎడిషన్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. అలాగే సంతోషం 21వ సౌత్ ఇండియా ఫిల్మ్‌అవార్డుల కర్టెర్ రైజన్‌ను కూడ ఘనంగా నిర్వహించారు. ప్రముఖుల సమక్షంలో సినిమాలు, వెబ్‌సిరీస్‌ల ద్వారా 2021-22 ఏడాదులకు ప్రేక్షకులను అలరించిన నటీనటులు, టెక్నీషియన్లను సంతోషం అవార్డులతో సత్కరించారు.. ఈసందర్భంగా ఈనెల 26న జరగనున్న సంతోషం గ్రాండ్ ఈవెంట్‌కు సంబంధించిన కర్టెన్ రైజర్‌ను ప్రొడ్యూసర్ అల్లు అరవింద్, శ్రీలీల విడుదల చేశారు. ప్రముఖ దర్శకుడు కె.రాఘవేంద్రరావు, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్, శ్రీలీల, విజయేంద్రప్రసాద్, ప్రముఖ నటుడు సాయికుమార్, అచ్చిరెడ్డి, తుమ్మల రామసత్య నారాయణ, బెక్కెంవేణుగోపాల్, మురళీమోహన్, రాజేంద్రప్రసాద్, ఎస్వీ కృష్ణారెడ్డి తదితరులు మాట్లాడారు.



## 'ఎస్ 5 నో ఎగ్జిట్' ట్రైలర్

తారకరత్న, ప్రిన్స్, సునీల్, ఆలీ, సాయికుమార్ ప్రధానపాత్రల్లో నటిస్తున్న సినిమా ఎస్5 నో ఎగ్జిట్... భరత్ కోమలపాటి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.. శౌరీ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై అదూరి ప్రతాప్‌రెడ్డి, దేవు శామ్యూల్, షైక్ రెహీమ్, మొల్కిరెడ్డి గాదె, గౌతమ్ కొండెపూడి నిర్మిస్తున్నారు. హారర్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈచిత్రం ఈనెల 30న థియేటర్లలో విడుదల కాబోతోంది ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు..



## హర్షవర్ధన్‌చే 'కవితా చిత్రమ్' ఆవిష్కరణ

నటుడు, రచయిత బాసంగి సురేష్ రచించిన 'కవితా చిత్రమ్' పుస్కకావిష్కరణ, బాసంగి సురేష్ ప్రధానపాత్రలో నటించిన మట్టి మనిషి చిత్రం ప్రివ్యూను రామానాయుడు స్టూడియోస్‌లో ఘనంగా నిర్వహిం చారు.ముఖ్యఅతిథిగా నటుడు, రచయిత,దర్శకుడు హర్షవర్ధన్, గౌరవ అతిథిగా పద్మశ్రీ పురస్కార గ్రహీత చింతల వెంకటరెడ్డి హాజరయ్యారు.. ఈ కవితా చిత్రమ్ పుస్తకావిష్కరణ , మట్టి మనిషి చిత్రం ప్రివ్యూ లో నటుడు, రచయిత హర్షవర్ధన్ చేతులమీదుగా జరిగింది.. సినీ గీత రచయిత తుంబలి శివాజీ, సినీ దర్శకుడు ఎస్‌ఎస్ పట్నాయక్, క్రరి బాలాజీ, కాళీచరణ్, మధుసూదనరావు, సంగీత దర్శకుడు సాహిణి శ్రీనివాస్, మట్టి మనిషి చిత్రం దర్శకుడు విరాజ్ పద్మ, నటులు నవీన్, హరి నాయక్ తదితరులు పాల్గొన్నారు.





# గుండె లయకు అండగా..



లబ్ డబ్ లబ్ డబ్.. ఇది మన జీవన లయ. అందులో ఉన్నంతవరకు సరే.. కానీ వివిధ ఆరోగ్య సమస్యలు, ఇతరత్రా కారణాల వల్ల ఒక్కోసారి ఇది దెబ్బతింటుంది. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు.. పరిస్థితి చేయి దాటాక పరిష్కారం కోసం చూస్తే ఏం ప్రయోజనం? అందుకు క్షణక్షణం గుండె కొట్టుకునే వేగాన్ని పర్యవేక్షించే పరికరాన్ని తమ స్టార్టప్ ద్వారా అభివృద్ధి చేశారు హైదరాబాద్‌కు చెందిన అపర్ణ భోగు దంపతులు.

మాది హైదరాబాద్. ముంబయిలో ఇంజినీరింగ్ పూర్తిచేశాక.. యూఎస్‌లోని కార్నగీ మెలన్ యూనివర్సిటీలో ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ మేనేజ్‌మెంట్ విభాగంలో మాస్టర్స్ చదివాను. ఏడేళ్ల పాటు అక్కడే వివిధ కంపెనీల్లో సాఫ్ట్‌వేర్ డెవలపర్‌గా పని చేశాను. అయితే నాకు చిన్న వయసు నుంచే వ్యాపారం ప్రారంభించాలన్న తపన ఉండేది. ఉద్యోగం బిజీలో పడిపోయి నా లక్ష్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నానేమో అనిపించింది. అందుకే ఉద్యోగానికి రాజీనామా చేసి కుటుంబంతో కలిసి భారత్‌కు తిరిగొచ్చేశా.

**ఆలోచన పుట్టిందలా..** అవసరమే ఆలోచనకు బీజం వేస్తుందంటారు. మా విషయంలోనూ అదే జరిగింది. ఓ రోజు మావారి తాతగారు వాకింగ్ చేస్తూ కళ్లు తిరిగి పడిపోయారు. గుండె లయ దెబ్బతినడమే ఇందుకు కారణమని పరీక్షల్లో తెలిసింది. కొంతమంది విషయంలో సకాలంలో చికిత్స అందకపోతే ఇది ప్రాణాంతకం కూడా కావచ్చు. పైగా ఈ రోజుల్లో చాలామందికి వయసుతో సంబంధం లేకుండా ఇలాంటి హృద్రోగ సమస్యలొస్తున్నాయి. కాబట్టి గుండె లయను నిరంతరం పర్యవేక్షించే పరికరం అందుబాటులో ఉన్నట్లయితే ఇలాంటి సమస్యలను గుర్తించి సకాలంలో చికిత్స అందించచ్చన్న ఆలోచన మా మదిలో మొదలైంది. ఈ క్రమంలోనే– 'మోనిత్రా హెల్త్‌కేర్' సంస్థ నెలకొల్పి, గుండెలయను పర్యవేక్షించే 'అప్ బీట్' అనే పరికరాన్ని అభివృద్ధి చేశాం. మా సంస్థకు సంబంధించి ప్రత్యేకంగా ఆపరేషన్స్, క్లినికల్ రీసెర్చ్.. వంటి విభాగాల్లో నేను కీలక పాత్ర పోషిస్తున్నాను. గత రెండేళ్లుగా హైదరాబాద్‌లోని పలు ప్రముఖ ఆస్పత్రుల్లో మా అప్ బీట్ పరికరాన్ని వాడుతున్నారు.

**ఎలా పనిచేస్తుందంటే..?** ఇది బ్యాటరీ సహాయంతో నడిచే బ్యాండ్ ఎయిడ్‌ను పోలిన ప్యాచ్ లాంటి పరికరం. దీనిపై ఎలక్ట్రానిక్ కాంపొనెంట్ ఉంటుంది. ఈ ప్యాచ్‌ను సర్జికల్ టేప్ సహాయంతో ఛాతీ మీద అమర్చుతారు. అప్పట్నుంచి గుండె కొట్టుకునే వేగాన్ని ఇది నిరంతరం పర్యవేక్షిస్తుంది. గుండె లయలో వచ్చే మార్పులను పసిగడుతుంది. ఈ సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవడానికి పేషెంట్ తన ఫోన్లో అప్ బీట్ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇది బ్లూటూత్ ద్వారా ప్యాచ్‌తో సంధానమై గుండె లయకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు సంగ్రహిస్తుంది. దాన్ని విశ్లేషించి భద్రపరచడానికి మా వద్ద ప్రత్యేకమైన నిపుణుల బృందం ఉంది. గుండె సమస్యల్ని బట్టి ఈ పరికరాన్ని ఎన్ని రోజులు (కనిష్ఠంగా 24 గంటలు, గరిష్ఠంగా 72 రోజులు) అమర్చుకోవాలో డాక్టర్లు సూచిస్తారు. ఈ క్రమంలో గుండె లయను ఒక క్రమపద్ధతిలో పర్యవేక్షించడం ద్వారా నిర్దిష్ట చికిత్స చేయడం సులభతరం అవుతుంది.

**ప్రతి అడుగూ ఓ సవాలే...** వ్యాపారం ప్రారంభించాలనుకోవడం సులభమే కావచ్చు.. కానీ దాన్ని ఆచరణలో పెట్టడం, అభివృద్ధి చేయడంలో అడుగడుగునా సవాళ్లే ఎదురవుతుంటాయి. ప్రత్యేకించి వైద్య పరికరాల రూప కల్పనకు సంబంధించి తయారీ, క్లినికల్ రిపోర్టింగ్, ఆపరేషన్స్. ఇలా ఎన్నెన్నో విభాగాలుంటాయి. ఇలా ప్రతి విభాగంలో అత్యుత్తమ నైపుణ్యాలున్న మానవ వనరులను గుర్తించి.. ఎంపిక చేసుకోవడం కాస్త కష్టమైన ప్రక్రియే! దీనికి తోడు పరికరం తయారీ కోసం ఎంచుకునే ముడి సరుకులు, ఆయా మెటీరియల్ నాణ్యతను గుర్తించడమూ సవాలనే చెప్పాలి. అందులోనూ మా పరికరం కోసం మన దేశంలో తయారైన మెటీరియల్‌నే వాడలనుకున్నాం. అయితే ఇలా పరికరం తయారీ పూర్తి చేయడం ఒకెత్తయితే.. దాని పనితీరును పర్యవేక్షించడం మరో ఎత్తని చెప్పాలి. ఎందుకంటే ప్యాచ్ చర్మానికి ఎంత బాగా అతికి ఉంటే అంత కచ్చితమైన ఫలితం వస్తుంది. అలాగే ఈ క్రమంలో ప్యాచ్ కోసం వాడిన మెటీరియల్ వల్ల చర్మ అలర్జీలు రాకుండా నాణ్యత విషయంలో అనేక జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే గుండె లయను రికార్డ్ చేయడంలో ఇది సక్సెసైందా? లేదంటే ఏవైనా సమస్యలు తలెత్తుతు న్నాయా? అన్న విషయాలు సునిశితంగా పరిశీలించాలి. సంస్థ ప్రారంభం లో ఎదురైన ఇలాంటి సవాళ్లను సమర్థంగా ఎదుర్కోగలిగా మంటే.. అందులో మా నిపుణుల సహకారం ఎంతో అని చెప్పాలి.

**వాళ్ల నమ్మకమే నడిపిస్తోంది ..** మనం తయారుచేసే ఏ ఉత్పత్తైనా క్లిక్కవ్వాలంటే.. వినియోగదారులకు దానిపై పూర్తి నమ్మకం కలగాలి. ఆ విషయంలో మేము అనుకున్న లక్ష్యాలను చేరు కోగలిగామని చెప్తా. ఎందుకంటే ప్రస్తుతం మా పరికరానికి డాక్టర్లు, పేషెంట్ల నుంచి సంతృప్తికరమైన స్పందన వస్తోంది. అలాగే మా ఉత్పత్తిని మార్కెటింగ్ చేసే క్రమంలో నగరంలోని పలు ఆస్పత్రులకు వెళ్లాం. అక్కడికొచ్చిన పేషెంట్స్‌కి దీని గురించి వివరించాం. కార్డియాలజిస్ట్‌లనుకలిసి ఈ పరికరం పనితీరు గురించి వివరించాం. గుండెకు సంబంధించిన సమస్యలపై అవగాహన కల్పించే ఐహెచ్ఆర్ఎస్ వంటి పలు సదస్సుల్లోనూ పాల్గొని పరికరం గురించి వివరించాం. ఇవన్నీ మా పరికరం వినియోగదారులకు చేరువ కావడానికి ఎంతగానో దోహదం చేశాయి. ఏడాదిలో సగటున 5000 పేషెంట్స్‌కు సంబంధించిన హార్ట్‌బీట్స్ కలెక్ట్ చేశాం.

**పోటీ ఉన్నా....** మా ఉత్పత్తిని వినియోగదారులకు అందించడం తోనే మా బాధ్యత తీరిపోదు. ప్యాచ్ పెట్టినప్పట్నుంచి దాని పనితీరును నిరంతరం పరిశీలిస్తుంటాం. దీనికి సంబంధించి ఏవైనా సమస్యలుంటే పరిష్కరించడానికి మా దగ్గర ప్రత్యేకమైన మానిటరింగ్ నిపుణుల బృందం ఉంది. ప్యాచ్ వాడకం విషయంలో వినియోగదారులకు ప్రత్యేకంగా కౌన్సెలింగ్ కూడా ఇస్తాం. ఈ ప్రత్యేకతలే మేము మార్కెట్లో పోటీని తట్టుకొని నిలదొక్కుకునేలా చేస్తున్నాయి. ❑

# 8వ పాశురం



కీళ్‌వానమ్ వెళ్లెన్రు ఎరుమై శిరువీడు
మేయ్‌వాన్ పరన్దనకాణ్ మిక్కుళ్ల
పిళ్లైకళుమ్
పోవాన్ పోకిన్రారై ప్పోగామల్ కాత్తు, ఉన్నై
క్కూవువాన్ వందు నిన్రోమ్, కోదుకలముడైయ
పావాయ్! ఎళున్దిరాయ్ పాడిప్పఱై కొండు
మావాయ్ పిళన్దానై మల్లరై మాట్టియ
దేవాదిదవేనై చ్చెన్రు నాం శేవిత్తాల్
ఆవావెన్రారాయ్‌న్దు అరుళేలో రెమ్బావాయ్॥

## తిరుప్పావై

ఎనిమిదవ పాట

వెండి వెలుగుల తూర్పు వెడలుచుండ
నాల్గుదిక్కుల పశులుగ్రాసాలు
మేయుచుండ
గోవర్ధనుని గొల్ల గోపికలు వెడల
నిను పిల్వ వచ్చితివి, కృష్ణప్రియురాలా!
కేశినే చంపిన కేశవుని కొల్చి
మల్లులను చంపిన మాధవుని కొల్చి
దేవాది దేవతల దేవుడై వెలుగు
కృష్ణావతారుని కీర్తించుదాము
దయచూపు మనపైన దామోదరుడు
కరమెత్తి దీవించి కనికరించు.

**భావం:** ఆకాశము తూర్పు దిక్కున తెల్ల బడుచున్నది. గోపాలురు మేత మేయుట కొరకు గేదెలను వదిలినారు. పిల్లలు పనులు చేయడానికి పోతున్నారు. వారిని నీ ఇంటి ముందు నిన్ను పిలుచుటకు ఆపినాము. కేశియను రాక్షసుని నోటిని చీల్చిన, చాణూర మల్లుల జంటను చంపిన, సర్వదేవతలకు దేవుడైన వానిని, కృష్ణాకృష్ణా అని పాటలు పాడి వ్రతమునకు కావలసిన 'పర'యను సాధనమును పొంది, మన మంతా కలిసి సేవించుదాం. అప్పుడు కృష్ణుడు అయ్యో, మీరే వచ్చి తిరని మనపై జాలిపడి మన మంచి చెడ్డలు ఆలోచించి మనపై కృప చూపు తాడు. అనుచు వెలుపలిగోపికలు లోపల నిదురించు చున్న మరొక గోపికను మేల్కొలుపుతున్నారు. **ఫలం:** పరజ్ఞానం కలుగుతుంది. ❑

# కొత్తిమీర వడలు..



కొత్తిమీర వడలు

కరివేపాకు, కొత్తిమీరను దాదాపు అన్ని కూరల్లో వేస్తాం. బిర్యానీ అంటే పుదీనా ఉండాల్సిందే. అయితే కాస్త భిన్నంగా ఈసారి కొత్తిమీరతో వడలు వేసుకుని కరివేపాకు చట్నీతో బ్రేక్‌ఫాస్ట్ చేయండి. సాయంత్రం వేళ పుదీనా పరోటా రుచి చూడండి.

**కావలసినవి :** శనపిండి–రెండు కప్పులు, కొత్తిమీర–రెండు కప్పులు, బియ్యపిండి–ఒక టేబుల్‌స్పూన్, పసుపు–ఒక టీస్పూన్, జీలకర్ర–రెండు టీస్పూన్లు, వెల్లుల్లి రెబ్బలు–ఎనిమిది, అల్లం– అంగుళం ముక్క, పచ్చిమిర్చి–నాలుగైదు నూనె–పరిపడా. ఉప్పు–రుచికి తగినంత.

**తయారీ విధానం :** అల్లం, వెల్లుల్లి రెబ్బలు, పచ్చిమిర్చిని మిక్సీలో వేసి పేస్టులా తయారుచేసుకోవాలి. ఒక బౌల్‌లో శనగపిండి తీసుకుని అందులో బియ్యపిండి, తగినంత ఉప్పు, కొద్దిగా నీళ్లుపోసికలుపుకోవాలి. స్టవ్‌పై పాన్ పెట్టి నూనె వేసి కాస్త వేడి అయ్యాక జీలకర్ర, పసుపు, అల్లం, వెల్లుల్లి, పచ్చిమర్చి పేస్టు వేసి వేగించాలి. కాసేపు వేగిన తరువాత కొత్తిమీర వేయాలి. ఒకనిమిషం పాటు వేగిన తరువాత శనగపిండి మిశ్రమం వేసి కలుపుకోవాలి. మిశ్రమం చిక్కగా అయ్యేంత వరకు ఉంచి దింపుకోవాలి. ఒక ప్లేట్‌లో సిల్వర్ ఫాయిల్ పేపర్ తీసుకుని దానిపై ఈ మిశ్రమం ఒయాలి. అంతటా సమంగా పరుచుకునేలా చేతితో ఒత్తాలి. చల్లారిక తరువాత ముక్కలుగా కట్ చేసుకోవాలి. ❑

# చాక్‌పీస్‌ని ఇలా కూడా..

చిన్న చిన్న వస్తువులే ఒక్కోసారి పెద్ద సమస్యలు తీరుస్తాయి. అలాంటిదే చాక్‌పీస్కూడా.. ! కేవలం బోర్డు మీద రాయడానికో, ముగ్గులు వేయడానికో కాకుండా దీన్ని చాలా రకాలుగా వాడొచ్చు. అదెలాగో తెలుసుకుదాం.



- దుస్తుల మీద, లెదర్ వస్తువుల మీద నూనె మరకలు పడ్డప్పుడు చాక్‌పీస్‌తో రుద్ది, ఒక పది నిమిషాల తర్వాత దులిపేయాలి. చాక్‌పీస్ నూనెను పూర్తిగా పీల్చుకుని మరకని మాయం చేస్తుంది.
- వెండి, రాగి, ఇత్తడి వస్తువులు నల్లబడుతున్నాయా? అయితే వాటిని తిరిగి మెరిపించాలంటే చాక్‌పీస్ పొడితో శుభ్రపరిస్తు సరి.
- చాక్‌పీస్ పొడిని గుడ్డలో కట్టి తడిగా ఉన్న లేదా చెమట వాసన ఉన్న షూలలో రెండు గంటపాటు (రాత్రంతా ఉంచితే మరీ మంచిది) ఉంచాలి. ఇలా చేస్తే తడి, వాసన పోయి షూలు శుభ్రంగా ఉంటాయి.
- పెన్నుతో రాసేటప్పుడు తప్పు దొర్లిందా.. అందుబాటులో వైట్‌నర్ లేకపోతే కంగారు పడకండి. చాక్‌పీస్ వైట్‌నర్‌గా ఉపయోగించి చూడండి. సమస్య ఇట్టే పరిష్కారమౌతుంది.
- అతి ముఖ్యమైన పేపరు మీద నీళ్లు ఒలికిపోయాయా..? ఫర్వాలేదు. ఆ తడి మీద చాక్‌పీసును దొర్లించండి. నీరంతా మాయమౌతుంది.



- తాళపు చెవి తరచూ తాళంలో ఇరుక్కుపోతుంటే ఆ తాళానికీ తాళపు చెవికీ చాక్‌పీస్ను రుద్దండి సమస్య పరిష్కారమౌతుంది.
- చీమలు పోవాంటే ఇలా చేయండి. చాక్‌పీసుని కాస్త గ్యాసోలిన్ నూనెలో తడపాలి. లేదంటే దానిపై నాలుగు లెమన్ గ్రాస్ ఎసెన్షియల్ ఆయిల్ చుక్కలు వేయాలి. ఆ చాక్‌పీస్ను గోడ వెంబడి గీస్తే ఇక చీమలు ఆ ప్రదేశానికి



- తెల్లని గోడలపై పగుళ్లను మేకులు కొట్టిన మరకలను, ఆక్‌పీస్తో రుద్ది కవర్ చేయొచ్చు.
- పాత దస్తులు, దుప్పట్లు పెట్టే ప్రదేశంలో చాక్‌పీస్లని ఒక పల్చని గుడ్డలో కట్టి ఉంచితే ముతక వాసన రాదు. ❑

# గొంతునొప్పికి చిట్కాలు



**గొంతు వాపు**, నొప్పికి కొన్ని ఇంటి చిట్కాలు చాలా ప్రభావవంతంగా ఉంటాయి. చలి కాలం కారణంగా గొంతులో జలుబు, ఫ్లూ, నొప్పి, వాపు సాధారణం. వీటి నుండి బయట పడటం కోసం హోం రెమెడీ. తేనె, అల్లం మిశ్రమం క్రిమి, అంటు వైరస్‌తో పోరాడటం, గొంతువాపును తగ్గించడంలో అల్లం మంచి ఫలితాన్నిస్తుంది. రోగనిరోధక లక్షణాలు ఉన్న తేనె, కుంకుమ పువ్వు కఫం, గొంతులోని చికాకును కలిగించే అంశాలను తొలగిస్తుంది. తేనె పసుపుని కలిపి, దానికి తురిమిన అల్లాన్ని జోడించి, అందులో రెండు మూడు చుక్కల ఆలివ్ నూనె వేయాలి. దీనిలో ఒక పలుచని వస్త్రాని తడిపి ఛాతీపై పట్టిలా వేసుకోవాలి. రాత్రి పడుకునే ముందు ఇలా వేసుకుంటే చర్మాన్ని రక్షిస్తుంది. గొంతువాపుకు వేడి నీటితో పుక్కిలించడం చేస్తే కూడా మంచిది. వేడి నీటిలో ఉప్పు వేసుకుని పుక్కిలించాలంటారు. ఇలా చేయడం వల్ల గొంతువాపును, గొంతులోని చికాకును తగ్గిస్తుంది. ఇది హై డ్రేటెడ్‌గా ఉండటానికి మంచి మార్గం. అందువల్ల జలుబు, దగ్గు, ఇతర ఇన్ఫెక్షన్ల సమస్యను నివారిస్తుంది. ఉప్పు కలిపిన నీటితో గార్గిలింగ్ చేస్తే గొంతునొప్పి తగ్గుతుంది. అయితే ఆ నీటిని మింగకూడదు. ములాటిని చాలా ఆయుర్వేద చికిత్సల్లో ఉపయోగిస్తారు. ఇన్ఫెక్షన్లు తగ్గించడానికి దీన్ని టీతో పాటు తీసుకోవచ్చు. ఇది వ్యాధి కలిగించే వ్యాధికారక క్రిములను నశించచేయడమే కాకుండా వాపును కూడా తగ్గిస్తుంది. యాంటీఆక్సిడెంట్ రోగనిరోధక శక్తిని దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్‌ను తొలగిస్తుంది. ఆపిల్ సెడార్ వెనిగర్ ఆల్కలీన్ లక్షణాలతో రోగనిరోధక లక్షణాలను కలిగి ఉంటుంది. జలుబు, దగ్గు నుండి ఉపశమనానికి ఉపయోగించే సాంప్రదాయ ఆక్సిమెల్స్‌లో దీనిని ఉపయోగిస్తారు. దానిలోని బ్యాక్టీరియా, తాపజనక బ్యాక్టీరియా, ఆమ్ల లక్షణాలను తొలగించడం ద్వారా గొంతు వాపును తొలగిస్తుంది. ❑

# మనకు మనమే పోటీ !

మహిళలు గాజు తెరలను బద్దలుకొట్టుకుని పైపైకి దూసుకుపోవాలంటే ప్రయాణంలో అలసి పోకూడదు. అందుకే ముందు మనతో మనం పోటీ పడాలి అంటారు కెరియర్ నిపుణులు. అందుకోసమే ఈ సూచనలు.



- జీవితంలో ఉన్నతంగా ఎదగాలంటే.. కాలంతోపాటు మనమూ మారాలి. మార్పుని అంగీకరించాలి. నిర్వహణా సామర్థాలు పెంచుకోవలి. నిజానికి మహిళలకు ఈ విషయం తెలిసినా.. సరైన ప్రణాళిక లేక సమన్వయ లోపం వారిని ఇబ్బంది పెడుతుంది. పెద్ద పెద్ద లక్ష్యాలను చేరుకునేందుకే ప్రణాళికలు అనే అపోహ వీడి.. ప్రాధాన్యతా క్రమంలో వాటిని తయారు చేసుకోండి. మూస ధోరణులకు చెల్లు చీటీ చెప్పి.. ఆలోచనలో, ఆహార్యంలో, పనితీరులో.. మార్పు చేసుకోగలిగితే.. మీకు మీరే సాటి.
- కెరియర్‌లో ఓటమి ఎదురైతే ఇక ఏమీ చేయలేం అనుకోవద్దు. అలాగని ప్రతిసారీ జరిగిన తప్పుని పొరబాట్లని కప్పి పుచ్చుకోవద్దు. ప్రతి పనికీ ప్లాన్ బి ఉంచుకోగలిగితే.. వైఫల్లాలు తగ్గుతాయి.
- ఇతరులతో పోటీ పడటం వల్ల కొన్ని సార్లు అనారోగ్యకరమైన పోటీ, ప్రతికూల ఆలోనలు, మానసిక ఆందోళన తలెత్తుతాయి. వీటిని అధిగమించాలంటే ఏ ఉద్యోగంలో అయినా తోటివారి నుంచి పోటీ తప్పదనే విషయాన్ని అంగీకరించాలి. అలాగని దాన్ని అసూయగానో, విద్వేషంగానో మార్చుకోవద్దు. ఎదుటివారి బలాల్ని అంగీకరించగలగాలి. అవి మనలో ఎందుకులోపించాయో సమీక్ష చేసుకోవాలి. అప్పుడే ముందుకు సాగిపోగలరు. ❑

## చెలి చిట్కా

కూరగాయలు వడిలినట్లయితే.. వాటిని నిమ్మరసం కలిపిన నీటిలో కాసేపు ఉంచండి. తాజాగా మారతాయి.



# ఆ సమస్యకు చెక్ పెట్టాలంటే !

అసలే పెళ్లిళ్ల సీజన్.. సాధారణంగానే అందంగా మెరిసిపోవాలనుకునే అమ్మాయిలు ఈ సీజన్‌లో ప్రత్యేకంగా ఈ విషయంలో మరింత శ్రద్ధ వహిస్తుంటారు. కానీ చాలా మందికి నిద్రలేమి, సరైన ఆహార నియమాలు పాటించకపోవడం వల్ల ముఖం ఉబ్బిపోవడం ఓ పెద్ద సవాలుగా మారుతుంది. మరి, ఈ సమస్యకు కొన్ని సహజ సిద్ధమైన చిట్కాలతో చెక్ పెట్టచ్చంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం..

- సీజన్‌ని బట్టి మార్చే సౌందర్య ఉత్పత్తులు శరీరానికి ఇసరిపడకపోవడం వల్ల వీటి దుష్ప్రభావాలు ముఖంలో కొట్టొచ్చినట్లు కనిపిస్తాయి. కాబట్టి అలాంటి వాటికి దూరం పెట్టడం మంచిది. అలాగే కాలాన్ని బట్టి ఆహారంలో మార్పులు చేసుకోవాలి. ఈ విషయాల్లో నిపుణుల సలహాలు తీసుకుంటే మరీ మంచిది. అలాగే వాడే ప్రతి సౌందర్య ఉత్పత్తినీ ముందుగా ప్యాచ్ టెస్ట్ చేసుకొని ఆపై ఉపయోగించాలి.
- . ఆహారంలో ఉప్పు ఎక్కువైనా.. శరీరం నీటిని నిలుపుకొంటుంది. ఫలితంగా ముఖంతో పాటు శరీర భాగాలు కాస్త ఉబ్బినట్లుగా కనిపిస్తాయి. కాబట్టి రోజువారీ ఆహారంలో టీస్పూన్ ఉప్పును మించకుండా చూసుకోవాలి.
- ముఖాన్ని రోజూ మర్దన చేసుకోవడం వల్ల ఉబ్బు సమస్యను తగ్గించుకోవచ్చు. ఈ క్రమంలో జెడ్ రోలర్స్ చక్కగా ఉపయోగపడతాయి. అలాగే అత్యవసర నూనెలతోనూ ముఖాన్ని మర్దన చేసుకున్నా సమాన ఫలితం ఉంటుంది. అయితే ఈ క్రమలో కింది నుంచి పైకి, బయటి నుంచి లోపలి వైపుకి మర్దన చేయాల్సి ఉంటుంది.
- కార్డియో, బరువులెత్తె వ్యాయామాలు/కొన్ని రకాల ఫేషియల్ ఎక్సర్‌సైజులు కూడా ఉబ్బిన ముఖాన్ని సాధారణ స్థితికి తీసుకొస్తాయి. ఈ క్రమంలో శరీరంలో రక్తప్రసరణ మెరుగై చర్మ రంధ్రాలు తెరచు కుంటాయి. తద్వారా చర్మంలోని మలినాలు, ఇతర వ్యర్థాలు తొలగి పోతాయి.
- ఉబ్బిన ముఖాన్ని సాధారణ స్థితికి తీసుకు రావడంలో సహజ సిద్ధమైన ఫేస్‌ప్యాక్స్‌దీ ప్రధాన పాత్రే అంటు న్నారు నిపుణులు. ఈ క్రమంలో ముల్తానీ మట్టి, రోజ్ వాటర్‌తో తయారు చేసిన ఫేస్‌ప్యాక్‌ను తరచూ అప్లై చేసుకోవడం వల్ల సమస్య నుంచి విముక్తి పొందచ్చు.
- ఐస్ ముక్కలు/చల్లటి నీటిలో ముఖంపై మర్దన



చేసుకున్నా చక్కటి ఫలితం ఉంటుంది.
- కీరా దోస ముక్కల్ని ముఖంపై పరచుకొని కాసేపు సేదదీరడం వల్ల కూడా ముఖంపై వచ్చిన ఉబ్బును తక్షణమే తగ్గించుకోవచ్చు. వీటికి బదులు వాడేసిన గ్రీన్ టీ బ్యాగుల్ని సైతం వాడుకోవచ్చు.
- నీరు ఎక్కువ తాగినా, డీహైడ్రేషన్‌కి గురైనా శరీరం నీటిని నిలుపుకొంటుంది. కాబట్టి బరువును బట్టి నీటి మోతాదును నిర్ణయించుకోవాలి. ❑

13 చుక్కలు
7వరకు
మధ్య





ఎ.శ్రీక్రాంతిక
బెంగళూర్

# ముగ్గులకు ఆహ్వానం

ముగ్గుల సీజన్ వచ్చేసింది. సంక్రాంతి, న్యూఇయర్ పండుగలకు ముగ్గులతో స్వాగతం పలికేందుకు మహిళలు సిద్ధపడుతున్నారు. ఈ సందర్భంగా చెలి కూడా మీ ముగ్గులను ఆహ్వానిస్తోంది...

- మీరు పంపే ముగ్గులను ఎ4 పేజీలోనే పంపాలి.
- పేపర్‌కు ఒకసైడు మాత్రమే మీ ముగ్గులు ఉండాలి.
- ముగ్గులు ఎన్ని చుక్కలో స్పష్టంగా రాయాలి. ముగ్గుల కలర్ క్వాలిటీ కూడా బాగా వుండాలి.
- ముగ్గులతో పాటు మీ పాస్‌ఫొటోలను పంపాలి.
- మీ అడ్రసును స్పష్టంగా రాయాలి.
- ఈమెయిల్‌లో ముగ్గులను పంపేవారు దయచేసి ఇంటర్నెట్ ముగ్గులనుకాపీచేసి పంపితే వాటిని ప్రచురించం. కొత్త ముగ్గులకు ప్రాధాన్యత ఇవ్వబడును.
- గత సంవత్సరం పంపిన ముగ్గులను మళ్లీ పంపవద్దు.

మా చిరునామా: ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.మెయిల్: cheli@vaartha.com

# నేడే ఐపిఎల్ 2023 మినీ వేలం

## కొచీకి చేరుకున్న ఐపిఎల్ ఫ్రాంచైజీలు

## పార్క్‌హయత్‌లో రెండు ఫ్లోర్లు బుక్‌చేసిన బిసిసిఐ

**కోచి:** ఐపిఎల్ మినీ వేలం కోసం అంతా సిద్ధం అయింది. కేరళలోని కోచి వేదికగా జరిగే ఈ వేలం కోసం బిసిసిఐ భారీ వ్యయంచేస్తోంది. ఇక్కడి బోల్‌గటీ ఐలాండ్‌లోని గ్రాండ్ హయత్ హోటల్‌లో ఐపిఎల్ వేలం జరుగుతుంది. ఇందుకోసం ఈహోటల్‌లోమొత్తం రెండుఫ్లోర్లను పూర్తిగా బిసిసిఐ బుక్‌చేసింది. వేలం ఏడు గంటలపాటు జరుగుతుంది. వేలానికిముందు ఫ్రాంచైజీ యజమానులు అందరూ కూడా ఐపిఎల్‌పాలకమండలిని కలిసి పలు అంశాలపై చర్చించారు. ఎవరెవరు



దూరం అయ్యారు. ఎవరు అందుబాటులోకి వచ్చారన్న అంశంపై ఫ్రాంచైజీలు పూర్తిసమాచారం సేకరించాయి. గురువారంబ్రాడ్‌కాస్ట్ భాగస్వాములు కూడా మాక్ ఆక్షన్ నిర్వహించారు. ఇప్పటికే ఐపిఎల్‌లోని పదిఫ్రాంచైజీలు 163 మంది ఆటగాళ్లను రిటైన్‌చేసుకున్నాయి. మిగిలి ఉన్న 87 స్థానాలకోసం వేలంజరుగుతోంది. వీటిలో 30స్థానాలు విదేశీ ప్లేయర్లకోసం ఉన్నాయి. ప్రస్తుతంఫ్రాంచైజీలవద్ద 206.5 కోట్ల నిధులు ఉండటంతో వేలంలో భారీగానే వ్యయంచేస్తాయని భావిస్తున్నారు. రిటైన్‌చేసుకున్న ఆటగాళ్లకోసం ఫ్రాంచైజీలు ఇప్పటివరకూ రూ.743.5 కోట్లు ఖర్చుచేసాయి. మినీవేలంలో 991 మంది ఆటగాళ్ల రిజిస్ట్రేషన్‌చేసుకోగా వారిలో 405 మందివరకూ క్రోడీకరించినజాబితాలో చేరారు. ఈ సారి ఐపిఎల్ మినీ వేలాన్ని రెండు వేరువేరు సంస్థలు బ్రాడ్ కాస్ట్‌చేస్తున్నాయి. ఐపిఎల్‌వేలం మొత్తం స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో ప్రసారం జరుగుతుంది. అదేసమయంలో లైవ్‌స్ట్రీమింగ్ హక్కులను జియోసినిమా కొనుగోలుచేసింది. దీనితో వేలం నిర్వహణలో మార్పులు ఉంటాయని అంచనా. ఫ్రాంచైజీ యజమానులు, సిబ్బంది అందరూ ఇప్పటికే కోచి చేరుకున్నారు.

ఆట



## రెండో టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో

# బంగ్లా ఆల్‌ఔట్

### ఎనిమిది వికెట్ల నష్టానికి 227 పరుగులు

### జోష్‌మీదున్న భారత్ బౌలర్లు

**ఢాకా:** బంగ్లాజట్టుతో జరుగుతున్న రెండో టెస్టులో తొలిరోజు భారత్ ఆటగాళ్లు చెలరేగిపోయారు. ఉమేష్‌యాదవ్, రవిచంద్రన్ అశ్విన్ తలో నాలుగు వికెట్లు తీసారు. బంగ్లాదేశ్‌ను మొదటి ఇన్నింగ్స్‌లోనే 227 పరుగులకు ఆలౌట్‌చేసారు. తర్వాతబ్యాటింగ్‌ప్రారంభించిన భారత్‌మొదటిరోజు ఆటముగిసేసమయానికి వికెట్‌నష్టం లేకుండా 19 పరుగులుచేసింది. మొదటిరోజు ఆట చివరి ఓవర్‌లో కెఎల్‌రాహుల్ ఎల్బీగా ఔటైనట్లు అంపైర్‌ప్రకటించినప్పటికీ రివ్యూలో నాటౌట్‌గా తేలింది. టీమిండియా ఇప్పటికీ 208 పరుగులు చేయాల్సి ఉంది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న బంగ్లాదేశ్ తొలి గంటపాటు వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడింది. ఓపెనర్లు షంటో 57 బంతుల్లో 24పరుగులుచేసారు. జాకీర్ హసన్ 34 బంతుల్లో 15 తొలివికెట్‌కు 14.5 ఓవర్లలో 39 పరుగులుజోడించారు. ఈ జోడీ సెట్ అవుతున్న దశలో జాకీర్‌ను ఔట్‌చేసిన జయదేవ్ ఉనద్కట్ భారత్‌కు బ్రేక్ ఇచ్చాడు. కాసేపటికే షంటో కూడా అశ్విన్‌బౌలింగ్‌లో ఔట్ కావడంతో బంగ్లాదేశ్ 39 పరుగులకు రెండు వికెట్లు నష్టపోయింది. తర్వాత మోమినుల్ 157 బంతుల్లో 84 పరుగులుచేసాడు. షకీబ్ అల్‌హసన్ 39 బంతుల్లో 16 పరుగులుచేసాడు. భారత బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. దీనితో లంచ్ విరామసమయానికి బంగ్లాదేశ్ 82/2తో నిలిచింది. లంచ్‌బ్రేక్ తర్వాత ఆటమొదలైన కాసేపటికే షకీబ్‌ను ఉమేష్‌యాదవ్ ఔట్‌చేసాడు. దీనితో 43 పరుగుల మూడో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. తర్వాత ముష్ఫికర్ రహీమ్26, లిట్టన్‌దాస్ 25తోకలిసిమోమినుల్‌స్కోరును ముందుకు జరిపాడు. ఒక ఎండ్‌లో వికెట్లు పడుతున్నా మోమినుల్ నిలకడగా ఆడటంతో బంగ్లాదేశ్ 200 పరుగులుదాటింది. 84 పరుగులుచేసిన మోమినుల్ సెంచరీచేస్తాడని భావించినా అశ్విన్ క్యారమ్‌బాల్‌తో బోల్తాకొట్టించాడు. అదే ఓవర్‌లో ఖలీద్ అహ్మద్‌కూడా ఔట్‌కావడంతో బంగ్లాదేశ్ 73.5 ఓవర్లలో 227 పరుగులకు ఆలౌట్ అయింది. ఓదశలో ఐదు వికెట్లునష్టానికి 213 పరుగులుచేసిన బంగ్లాదేశ్ ఉమేష్‌యాదవ్, అశ్విన్ దెబ్బకు 14 పరుగులకే చివరి ఐదు వికెట్లు కోల్పోయింది. తొమ్మిది ఓవర్ల వ్యవధిలో ఐదు వికెట్లునష్టపోయి 227 పరుగులకే ఆలౌట్ అయింది. చివరిసెషన్‌లో 8 ఓవర్లు బ్యాటింగ్‌చేసిన భారత్ 19/0తో తొలిరోజు ఆటను ముగించింది. రాహుల్ 30 బంతుల్లో మూడు, గిల్ 20 బంతుల్లో 14 క్రీజ్‌లోనిలిచారు. భారత బౌలర్లలో ఉమేష్‌యాదవ్,చవిచంద్రన్ అశ్విన్ చెరినాలుగు వికెట్లుతీసారు. 12 ఏళ్ల విరామం తర్వాత టెస్ట్‌మ్యాచ్‌లోకి వచ్చి, ఉనద్కత్‌కు రెండు వికెట్లు దక్కాయి. తొలిరోజే బంగ్లాను ఆలౌట్‌చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లోభారీ స్కోరుసాధిస్తే ఢాకా టెస్టుపై పట్టుసాధించే అవకాశం ఉంది. తొలిటెస్టులో టీమిండియా 188 పరుగుల తేడాతో గెలిచిన సంగతి తెలిసిందే.

# వైట్‌బాల్‌కెప్టెన్సీకి హార్ధిక్ పాండ్యా

### బిసిసిఐ పరిశీలనలో టైటాన్స్ కెప్టెన్

**న్యూఢిల్లీ:** టి20 ప్రపంచకప్‌లో టీమిండియా సెమీస్‌లోనే ఇంటి దారిపట్టడంతో పొట్టిఫార్మాట్‌లో జట్టునుప్రక్షాళన చేయాలని బిసిసిఐ నిర్ణయించింది.యువ ఆటగాళ్లకు అవకాశాలు ఇవ్వడంతోపాటు రోహిత్‌శర్మ స్థానంలో హార్ధిక్ పాండ్యకు టి20 కెప్టెన్సీ పగ్గాలు ఇవ్వాలనే యోచనలో బోర్డు ఉందన్న ప్రచారంజరుగుతోంది. రోహిత్‌శర్మ సైతం ఇందుకు సుముఖంగా ఉన్నాడని వచ్చే ఏడాది ఆరంభంలో శ్రీలంకతో సిరీస్‌కుముందు అధికారికప్రకటన వెలువడుతుందన్న వార్తలొచ్చాయి. రోహిత్‌స్థానంలో వైట్‌బాల్‌కెప్టెన్సీ పగ్గాలను హార్ధిక్‌పాండ్యకే అప్పగించాలని బిసిసిఐభావిస్తోంది. ఇప్పటికే బిసిసిఐ అధికారులు పాండ్యకు ఈసమాచారం కూడా ఇచ్చారట ఆతడు ఒకే అంటే రోహిత్‌స్థానంలో వన్డే, టి20ల్లో టీమిండియా కెప్టెన్‌గా పాండ్య నియామకంజరుగుతుంది. త్వరలోనే కొత్తసెలక్షన్ కమిటీ వస్తుంది. ఆ తర్వాతే బిసిసిఐ ఈ అంశం చర్చిస్తుంది. అయితే హార్ధిక్‌కు కొద్ది రోజులు మాత్రమే గడువు ఇచ్చారు. బిసిసిఐ పెద్దలు మాత్రం వైట్ బాల్‌కెప్టెన్సీ పాండ్యాకే ఇచ్చేందుకు ఆసక్తితో ఉందని కథనం వచ్చింది. రోహిత్‌శర్మకు వయసుమీద పడుతుండటం, భావి కెప్టెన్లుగా రిషబ్ పంత్, జస్‌ప్రీత్‌బుమ్రా, కెఎల్‌రాహుల్‌లను తీర్చిదిద్దాలని బిసిసిఐ గతంలోనే నిర్ణయించింది. 2022 ఐపిఎల్‌సీజన్‌లో కొత్తఫ్రాంచైజీ గుజరాత్ టైటాన్స్‌కు కెప్టెన్‌గా పాండ్య వ్యవహరించి జట్టుకు ట్రోఫీని కూడా తెచ్చాడు. దీనితో టీమిండియా కెప్టెన్సీ రేసులోకి వచ్చాడు.



హార్ధిక్‌కు టి20 పగ్గాలు ఇచ్చి 2023లో జరిగే ప్రపంచకప్‌వరకూ వన్డేల్లో రోహిత్‌కెప్టెన్సీని కొనసాగించాలని, టెస్ట్‌ఛాంపియన్‌షిప్‌ముగిసే వరకూ టెస్టుల్లోనూ ఆతడే జట్టుకు నాయకత్వం వహిస్తాడని ప్రచారంజరిగింది.

కానీ హార్ధిక్‌కు వైట్‌బాల్‌కెప్టెన్సీ ఇస్తే రోహిత్‌ను పొమ్మనలేక పొగబెడుతున్నట్లే భావించాలి. విదేశాల్లోని ఒక్క టెస్టులోనూ రోహిత్ ఆడలేదు. చగాయంతో బంగ్లా టెస్ట్‌సిరీస్‌కు దూరం అయ్యాడు. వీటన్నింటిని చూస్తే 2023లో రోమిత్ అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్‌ప్రకటించినా ఆశ్చర్యపడాల్సిందిలేదు. అదేజరిగితే టెస్టుల్లో రాహుల్, వైట్‌బాల్‌క్రికెట్‌లో పాండ్యాలకు కెప్టెన్సీ లభించవచ్చు.




## అర్జెంటీనా కరెన్సీపై మెస్సీ ఫొటో!

**బ్యూనస్ ఏరీస్:** అర్జెంటీనా సెంట్రల్‌బ్యాంకు చరిత్రలో ఎన్నడూలేని అనూహ్యనిర్ణయం తీసుకుంది. 36 ఏళ్ల తర్వాత తమ దేశానికి ఫుట్‌బాల్‌ప్రపంచకప్ అందించిన స్టార్ ఆటగాడు అర్జెంటీనా కెప్టెన్ లియోనల్‌మెస్సీ ఫొటోను తమ దేశ 1000వ పెసో కరెన్సీ నోట్లపై ముద్రించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించింది. ఆదేశ ప్రముఖ దినపత్రిక ఎల్‌ఫినాన్సియరో ఒక ప్రత్యేకకథనం వెలువరించింది. ఫిఫా వరల్డ్‌కప్ 2022 విజయానికి గుర్తుగా అర్జెంటీనా సెంట్రల్ బ్యాంకు ఈనిర్ణయం తీసుకుంది. ఫ్రాన్స్‌తో ఫైనల్‌మ్యాచ్‌కు ముందే బ్యాంక్ అధికారులు ఇందుకు సంబంధించిన ప్రక్రియను మొదలుపెట్టినట్లు వివరించింది. అర్జెంటీనా 1978లో తొలిసారి ప్రపంచకప్ గెలిచినపుడు ఆదేశప్రభుత్వం నాటి ఫుట్‌బాల్ ఆటగాళ్లతోకూడిన కొన్ని స్మారక నాణేలను విడుదలచేసింది. తాజాగా సెంట్రల్‌బ్యాంక్ ఆఫ్ అర్జెంటీనా ప్రతిపాదనతో మెస్సీ ఫోటోను కూడా ఆదేశ కరెన్సీపై ముద్రించాలని ప్రపంచవ్యాప్తంగామెస్సీ ఫాన్స్ డిమాండ్‌చేస్తున్నారు. ఒకఅర్జెంటీనా పెసో భారత్ రూపాయి తోపోలిస్తే 47 పైసలతో సమానంగా ఉంటుంది.

## ఉనద్కత్ ఎంపిక వెనుక జైషా హస్తం?

### జట్టు కూర్పుపై ఫైర్ అవుతున్న నెటిజన్లు


**న్యూఢిల్లీ:** టీమిండియా తుదిజట్టు ఎంపికలో బిసిసిఐ కార్యదర్శి జైషా జోక్యం ఎక్కువైందన్న విమర్శలు ఎదురవుతున్నాయి. గుజరాత్ క్రికెటర్లకు ఎక్కువప్రాధాన్యం ఇస్తున్నారని ఆయనపై విమర్శలు గుప్పుమంటున్నాయి. బంగ్లాదేశ్‌తో రెండో టెస్టుకు గత మ్యాచ్ విన్నర్ అయిన కుల్దీప్‌యాదవ్‌ను పక్కనపెట్టడమే ఈ వాదనకు బలంచేకూరుస్తోంది. బంగ్లాతో తొలిటెస్ట్‌లో ఎనిమిది వికెట్లతో భారత విజయంలోకీలకపాత్రగా ఉన్న కుల్దీప్‌యాదవ్‌ను కాదని 12 ఏళ్ల తర్వాత టెస్ట్ టీమ్‌లోకి ఎంపికైన జయదేవ్ ఉనద్కత్‌ను టీమ్‌లోకి తీసుకోవడంతో ఈఅనుమానాలు మరింతపెరిగాయి. ఉనద్కత్‌కోసం కుల్దీప్‌యాదవ్‌తోపాటు పేస్ ఆల్‌రౌండర్ శార్దూల్‌ఠాకూర్‌ను పక్కనపెట్టినట్లు తెలుస్తోంది. పిచ్ కండిషన్లపరంగానే ఎక్స్‌ట్రా పేసర్‌కోసం కుల్దీప్‌యాదవ్‌పై వేటువేసినట్లు కెప్టెన్ కెఎల్‌రాహుల్ చెప్పాడు. అయినా ఉనద్కత్‌కు ఛాన్స్ ఇవ్వడం వెనుక బిసిసిఐ కార్యదర్శి జైషా హస్తం ఉందన్న గుసగుసలు వచ్చాయి



బిసిసిఐలోకి జైషా ఎంట్రీ ఇచ్చినప్పటినుంచి గుజరాతీ ఆటగాళ్లకు అధిక ప్రాధాన్యం లభిస్తోందన్నది కాదనలేని సత్యం. రోహిత్‌శర్మకు బ్యాకప్‌గా అభిమన్యు ఈశ్వరన్ ఎంపికచేయడం, అక్షర్‌పటేల్‌నుప్రతిమ్యాచ్ ఆడించడానికి వారు గుజరాతీలు కావడమే ప్రధానమని చెవులు కొరుక్కుంటున్నారు. ఉనద్కత్‌కోసం మ్యాచ్ విన్నర్ అయిన కుల్దీప్ యాదవ్‌ను పక్కనపెట్టడంపై మాజీక్రికెటర్లు అభ్యంతరం వ్యక్తంచేస్తున్నారు. ఉనద్కత్‌ను ఆడించాలనిభావిస్తే అక్షర్‌పటేల్‌పై వేటువేయాలని, తొలిటెస్ట్‌లో అక్షర్‌రాణించలేదని కానీ అక్షర్‌పటేల్ గుజరాతీకావడంతో ఆతడిని కొనసాగించారని విమర్శలు వచ్చాయి. కుల్దీప్‌యాదవ్‌ను బెంచ్‌కేపరిమితంచేసిందని నెటిజన్లు ఫైర్ అవుతున్నారు. తెలుగు వ్యాఖ్యాత సి వెంకటేశ్ సైతం తన ట్వీట్‌లో ఇదే సందేహం వ్యక్తంచేసారు.

# రిలయన్స్ చేతికి మెట్రో ఇండియా

**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** దేశీయ రిటైల్ రంగ వ్యాపారంలో మరింత బలోపేతం అయ్యే దిశగా ముఖేష్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ మరో ముందడుగు వేసింది. జర్మనీ సంస్థ మెట్రో ఏజీ భారత్‌లో మెట్రో క్యాష్ అండ్ క్యారీ ఇండియా నిర్వహిస్తున్నట్లు టోకు వ్యాపారాన్ని ఆర్‌ఐఎల్ చేజిక్కించుకుంది. ఈ కొనుగోలు విలువ రూ.2,850 కోట్లు. పూర్తిగా నగదు రూపంలో చెల్లించాల్సి ఉంటుంది. ఈ మేరకు ఆరు సంస్థల మధ్య నిశ్చయాత్మక ఒప్పందం కుదిరింది. మెట్రో ఇండియా 2003లో భారత మార్కెట్లోకి ప్రవేశించింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 21 నగరాల్లో 31 హోల్‌సేల్ పంపిణీ కేంద్రాలున్నాయి. 3,500 మంది ఉద్యోగులు ఉన్నారు. హోటళ్లు, రెస్టారెంట్లు, చిన్న రిటైలర్లు వంటి బిజినెస్ కస్టమర్లతో ఈ సంస్థ వ్యాపారం నిర్వహిస్తోంది. క్యాష్-అండ్-క్యారీ వ్యాపార నమూనాతో భారత్‌లో కార్యకలాపాలు ప్రారంభించిన తొలి కంపెనీ ఇదే. దాదాపు 3 మిలియన్ల కస్టమర్లకు సేవలందించింది. దీంట్లో ఒక మిలియన్ కస్టమర్లు తరచూ మెట్రోతో కొనుగోళ్లు చేస్తున్నారు. 2022 సెప్టెంబరుతో ముగిసిన యేడాది వ్యవధిలో ఈ కంపెనీ రూ.7,700 కోట్లు విలువ చేసే విక్రయాలు జరిపింది. భారత్‌లోకి ప్రవేశించిన తర్వాత మెట్రోకు ఇదే మెరుగైన రికార్డు. చిరు వ్యాపారులు, సంస్థల సహకారంతో వినియోగదారులకు చేరువవ్వాలనే తమ వ్యాపార నమూనాలో భాగంగానే మెట్రో ఇండియాను కొనుగోలు చేసినట్లు రిలయన్స్ రిటైల్ వెంచర్స్ డైరెక్టర్ ఇశా అంబానీ తెలిపారు.




# ద్రవ్యోల్బణాన్ని గమనిస్తున్నాం: నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** అధిక స్థాయిలో ఉన్న ద్రవ్యోల్బణాన్ని ప్రభుత్వం గమనిస్తూనే ఉందని, ధరల భారత పెరగకుండా చూస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ భరోసా ఇచ్చారు. కరోనా మహమ్మారి రాకతో ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి జారిపోకుండా, పైకి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం అనుసరించిన లక్షిత విధానాలు తోడ్పడినట్లు చెప్పారు. రాజ్యసభలో మధ్యంతర నిధుల బిల్లుపై చర్చ సందర్భంగా మంత్రి



మాట్లాడుతూ, టోకు ద్రవ్యోల్బణం 21 నెలల కనిష్ట స్థాయికి తగ్గినట్లు చెప్పారు. ఈ బిల్లు ఆమోదంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం అదనంగా రూ.3.25 లక్షల కోట్లను వ్యయం చేసేందుకు అవకాశం ఉంటుంది. బిల్లును లోక్‌సభ కూడా ఆమోదించడంవిశేషం. పన్నుల వసూళ్లు బలంగా ఉన్నాయని వివరిస్తూ, ప్రభుత్వం ఖర్చు చేసే రూ.3.25 లక్షల కోట్ల అదనపు వ్యయాలకు తగిన వనరులున్నాయని, ద్రవ్యలోటు లక్ష్యాన్ని మించదని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. 2022-23 సంవత్సరానికి జిడిపిలో ద్రవ్యలోటు లక్ష్యాన్ని కేంద్రం 6.4శాతంగా పేర్కొనడం విశేషం. ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకలు, ఇతర అనుకూల విధానాలతో ప్రైవేట్ మూలధన నిధుల వ్యయాలు పుంజుకుంటున్నాయని మంత్రి సీతారామన్ చెప్పారు. బ్యాంకుల స్థూల ఎన్‌పిఎలు 2022 మార్చి నాటికి, ఆరేళ్ల కనిష్టస్థాయి అయిన 5.9శాతానికి తగ్గినట్లు సభకు తెలిపారు. మధ్యంతర నిధుల డిమాండ్లు అన్నవి ఆహార భద్రత, ఎరువుల సబ్సిడీల కోసం, దేశ ఆర్థికవ్యవస్థకు మద్దతు నిచ్చేందుకేనని వివరించారు.

# నష్టాలను వీడని స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 22:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడోరోజూ నష్టాల్లోనే ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాల మధ్య గురువారం ఉదయం సానుకూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు కాసేపటికే నష్టాల్లోకి జారుకుని ఇంట్రాడే కనిష్టాల్ని నమోదు చేశాయి. దిగువ స్థాయిల్లో కొనుగోళ్ల మద్దతో సూచీలు కొంత పైకి ఎగిసినప్పటికీ, నష్టాల నుంచి మాత్రం కోలుకోలేకపోయాయి. చైనాలో కొవిడ్ భయాలు మార్కెట్లను వెంటాడుతున్నాయి. చివరికి సెన్సెక్స్ 241.02 పాయింట్లు క్షీణించి 60,826.22 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 71.75 పాయింట్లు నష్టపోయి 18,127.35 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.75 వద్ద నిలిచింది. సన్‌ఫార్మా, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఏసియన్ పెయింట్స్, ఇన్ఫోసిస్, కోటక్‌మహీంద్రాబ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, ఇండస్‌ఇండ్‌బ్యాంకు, టాటా మోటార్స్, టాటా స్టీల్, ఎల్‌అండ్‌టి, యాక్సిస్ బ్యాంకు, ఎన్‌టిపిసి, టెక్ మహీంద్రా, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.



# 5 వారాలు పిచ్చోడిలా పనిచేశా: మస్క్

**శాన్‌ఫ్రాన్సిస్కో, డిసెంబరు 22:** ట్విట్టర్ ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చేందుకు తాను తీసుకుంటున్న చర్యలు ఫలితాలిస్తున్నాయని ఎలాన్ మస్క్ అన్నారు. వచ్చే యేడాది నాటికి కంపెనీ ఆర్థికంగా గాడినపడుతుందని ధీమా వ్యక్తంచేశారు. వ్యయ నియంత్రణ కోసం తాను చేపట్టిన చర్యల వల్లే ఇది సాధ్యమైందన్నారు. బుధవారం ట్విటర్ యూజర్లతో జరిపిన చిట్‌చాట్‌లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఉద్యోగుల తొలగింపు సహా ఇతర కఠిన నిర్ణయాలను మస్క్ ఈ సందర్భంగా సమర్థించుకున్నారు. ఈ చర్యలే తీసుకోకపోయి ఉంటే యేటా ట్విట్టర్ మూడు బిలియన్ డాలర్ల నష్టాన్ని చవిచూడాల్సి వచ్చేదన్నారు. అందుకే గత ఐదు వారాలుగా ఖర్చులు తగ్గించడంపైనే పిచ్చోడిలా గడిపానని పేర్కొన్నారు. ట్విటర్ పరిస్థితి గత తప్పి నేలకూలుతున్న విమానం వలె ఉండేదని వ్యాఖ్యానించారు. వ్యయాలను నియంత్రించడం, సబ్‌స్రైబర్ల ఆదాయాన్ని పెంచుకోవాలనే వ్యూహంతోనే ముందు కెళ్లినట్లు వివరించారు. ప్రకటనదారులు ట్విట్టర్‌పై ఖర్చుచేయడానికి వెనకాడుతున్న విషయం తనకు స్పష్టంగా అర్థమైందని మస్క్ అన్నారు. అయితే వారి ఆందోళనలకు కంటెంట్ పరమైన మార్పులు చేయడం కాదని తెలిపారు. కేవలం కంపెనీ ఆర్థిక పరిస్థితి ఏమైపోతోందననే వారు ఆందోళన చెందినట్లు పేర్కొన్నారు. నెలకు ఎనిమిది డాలర్లతో తీసుకొచ్చిన ట్విట్టర్ బ్లూ సబ్‌స్క్రిప్షన్ కచ్చితంగా ఫలితాన్నిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. లేదంటే బిల్లుల్ని చెల్లించడం కష్టమైపోయేదన్నారు. హార్డ్‌వేర్ కోసమే ట్విటర్ యేటా 1.5 బిలియన్ డాలర్లు ఖర్చు చేస్తోందన్నారు. అక్టోబరులో ట్విట్టర్‌ను తన చేతుల్లోకి తీసుకున్న ఎలాన్ మస్క్, అనేక మార్పులకు శ్రీకారం చుట్టారు. ముందుగా వ్యయ నియంత్రణలో భాగంగా భారీ ఎత్తున ఉద్యోగుల్ని తొలగించారు. ట్విట్టర్ బ్లూ సేవలకు ఛార్జీ వసూలు చేయడం ప్రారంభించారు.



# నెట్‌ఫ్లిక్స్‌పై మైక్రోసాఫ్ట్ నజర్!

**ముంబై, డిసెంబరు 22:** మైక్రోసాఫ్ట్ 2023లో తన దూకుడును కొనసాగించనున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ప్రపంచ టెక్ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్‌ను కొనుగోలు చేయవచ్చని తెలిసింది. గతంలోనూ మైక్రోసాఫ్ట్ అనేక కంపెనీలను కొనుగోలు చేసిన విషయం విదితమే. నెట్‌ఫ్లిక్స్ కొనుగోలు చేయడం వ్యూహాత్మకంగా మైక్రోసాఫ్ట్‌కు కలిసి రానుంది. పైగా దీని వల్ల నియంత్రణ అడ్డంకులు రావని తెలుస్తోంది. యాక్టివిజన్ బ్లిజార్డ్‌ను 69 బిలియన్ డాలర్ల విక్రయం విషయంలో మాదిరిగా అడ్డంకులు ఉండవు. దీనికి తోడు మైక్రోసాఫ్ట్ ప్రెసిడెంట్ బ్రాడ్ స్మిత్ నెట్‌ఫ్లిక్స్ బోర్డులో సీటు కలిగి ఉండడంతో రెండు కంపెనీలు ఇప్పటికే సన్నిహితంగా ఉన్నాయి. అడ్వర్టైజింగ్ సపోర్ట్ సబ్‌స్క్రిప్షన్ సర్వీస్ కోసం టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్‌తో నెట్‌ఫ్లిక్స్ ఒక కొత్త ఒప్పందాన్ని కుదుర్చుకుంది. మైక్రోసాఫ్ట్ బహుళ పరికరాల్లో వీడియో-గేమ్ స్ట్రీమింగ్ సేవను అందించాలరకుంటోంది. అయితే నెట్‌ఫ్లిక్స్ ఇప్పటికే తన గేమింగ్ సర్వీస్ ద్వారా దీన్ని నిర్వహిస్తోంది. మైక్రోసాఫ్ట్ గేమ్ పాస్ నెట్‌ఫ్లిక్స్ ఆఫ్ గేమింగ్‌ని పోలీ ఉంటుంది. అయితే నెట్‌ఫ్లిక్స్ ఇప్పటికే 20 మొబైల్ గేమ్‌లను విడుదల చేసింది. ఒకవేళ నెట్‌ఫ్లిక్స్ కొనుగోలు డీల్ పూర్తయితే నెట్‌ఫ్లిక్స్ ఎడబ్ల్యూఎస్‌తో క్లౌడ్ అనుబంధాన్ని కలిగి ఉంటుం ది. నెట్‌ఫ్లిక్స్ కంటే 13 రెట్లు మార్కెట్ విలువను కలిగి ఉన్న మైక్రోసాఫ్ట్ దానిని సులువుగా కొనుగోలు చేయగలదు. 2024లో నెట్‌ఫ్లిక్స్ కోసం అంచనా వేసిన 8 బిలియన్‌ల నిర్వహణ లాభంపై పన్ను తర్వాత, పెట్టుబడిపై మైక్రోసాఫ్ట్ 8శాతం రాబడిని పొందనుందని తెలుస్తోంది. ఈ డీల్ కంపెనీకి నిజంగా చాలా కీలకంగా మారనుంది.




## వాణిజ్యం

### ఐపిఒకు బిగ్‌బాస్కెట్!

**ముంబై, డిసెంబరు 22:** కొన్నేళ్ల కిందట స్టార్టప్ కంపెనీలు తమ ప్రస్థానాన్ని ప్రారంభించిన అనేక కంపెనీలు ఇప్పుడు పబ్లిక్ ఇష్యూ ద్వారా ఈక్విటీ మార్కెట్లలోకి వస్తున్నాయి. ఈ క్రమంలోనే టాటా గ్రూప్ ఆధీనంలోని బిగ్ బాస్కెట్ కూడా ఐపిఒ మార్గంలో స్టాక్ మార్కెట్లోకి వస్తున్నట్లు తెలిసింది. తాజా నివేదికల ప్రకారం టాటా గ్రూప్ ఈ ఐపిఒను 2025లో మార్కెట్లోకి తీసుకొస్తుందని తెలుస్తోంది. టాటా గ్రూప్ ఆన్‌లైన్ కిరాణా వ్యాపారం అయిన బిగ్ బాస్కెట్ స్టార్టప్ రానున్న మూడేళ్లలో దేశీయ మార్కెట్లో లిస్ట్ కానుందని తెలుస్తోంది. దీనికి ముందే కంపెనీ ప్రైవేట్ ఇన్వెస్టర్ల నుంచి ఫండింగ్ పొందుతోంది. ఐపిఒ వచ్చే వరకు ఇదే ప్రక్రియ కొనసాగుతుందని తెలుస్తోంది. ఆన్‌లైన్ రిటైలర్




ఇటీవల ఫండింగ్ రౌండ్లో నిధులను సేకరించింది. దీంతో కంపెనీ మార్కెట్ విలువ 3.2 బిలియన్ డాలర్లకు చేరుకుంది. బెంగళూరు కేంద్రంగా వ్యాపారాన్ని నిర్వహిస్తున్న బిగ్ బాస్కెట్ రానున్న 24-36 నెలల్లో ఐపిఒను తీసుకొచ్చే అవకాశం ఉన్నట్లు చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ విబుల్ పరేఖ్ వెల్లడించారు. అలాగే పబ్లిక్ షేర్ ఇష్యూకు ముందు ప్రత్యేకంగా నిధులు సేకరిస్తామని అన్నారు. దేశవ్యాప్తంగా తన సేవలను విస్తంచాలని ప్లాన్ చేస్తున్న బిగ్ బాస్కెట్ 200 మిలియన్ డాలర్ల విలువైన కంపెనీగా ఉంది. సేకరించిన నిధులను సమానంగా విభజించి పెట్టుబడి పెట్టడం జరుగుతుందని తెలుస్తోంది కంపెనీ బిబి నౌ పేరిట ఫాస్ట్ డెలివరీ సేవను అందించడానికి ప్లాన్ చేస్తోంది. ఇందులో భాగంగా వస్తువులను కేవలం 30 నిమిషాల్లో కస్టమర్లకు డెలివరీ చేయాలని ప్లాన్ చేస్తోంది. దీని కోసం మార్చి 2023 నాటికి 200-300 స్టోర్లలో అవుట్‌లెట్‌లను కలిగి ఉండాలని యోచిస్తోంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 55 నగరాల్లో ఉన్న సేవలను 75 నగరాలకు విస్తరించాలని కంపెనీ యోచిస్తోంది. కంపెనీ దాదాపు 450 పట్టణాల్లో ఉంది. గతవారం టాటా ప్లే తన ఐపిఒ గురించి సమాచారాన్ని విడుదల చేసింది. త్వరలోనే సెబీకి పత్రాలను సమర్పించే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే టాటా ప్లే ఐపిఒపై కంపెనీ పూర్తి వివరాలు వెల్లడించాల్సి ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.